సమావేశము - VI
వాల్యూం - I
నెం. 7

వెల : రూ. 45-00
15 సెప్టెంబర్, 2020
మంగళవారం,
(శక సం. 1942,
భాద్రపద బ. -13)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1. ప్రశ్నోత్తరాలు	...	01
2. జీరో అవర్	...	14
3. లఘు చర్చ :	...	20

a) తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు విజయాలు, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యుత్తు సవరణ బిల్లు మరియు శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో సంభవించిన అగ్ని ప్రమాదంపై లఘు చర్చ.

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఆరవ సమావేశము - ఏడవ రోజు)

సోమవారం, సెప్టెంబర్ 15, 2020

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నోత్తరాలు

MR. SPEAKER :- Please resume your seats.

అందరికీ హృదయపూర్వక నమస్కారములు. ప్రతి రోజూ మాదిరిగానే కోవిడ్ -19 నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి.

There is one Announcement.

ANNOUNCEMENT

MR. SPEAKER :- I am to announce to the House that I have received the following Message from the Hon'ble Chairman, Telangana Legislative Council.

"In accordance with the Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Telangana Legislative Assembly at its sitting held on 11th September, 2020 and transmitted to the Legislative Council for its consideration and state that the Telangana Legislative Council has passed the following Bills on 14th September, 2020 without any Amendments.

The Telangana Rights in Land and Pattadar Pass Books Bill, 2020 (L.A. Bill No. 7 of 2020)

The Telangana Abolition of the posts of Village Revenue Officers Bill, 2020 (L.A. Bill No. 8 of 2020)

The Telangana Municipal Laws (Amendment) Bill, 2020 (L.A. Bill No. 9 of 2020)

The Telangana Panchayat Raj (Amendment) Bill, 2020 (L.A. Bill No. 10 of 2020)

Now, Question Hour. Let us finish by 11'O Clock. Thereafter, Half-an-Hour Zero Hour. Then Short Discussion after Tea Break.

ప్రశ్న నెం. 457(25)

సర్వశ్రీ బాల్క సుమన్, కె.పి. వివేకానంద్, బేతి సుభాష్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు. గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన - పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో అర్బన్ లంగ్ స్పేసెస్‌ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో ఇప్పటివరకు నిర్ణయించిన అర్బన్ పార్కుల సంఖ్య ఎంత;

ఇ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు) :-

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో ప్రస్తుతం 1893 అభివృద్ధి చెందిన అర్బన్ పార్కులు ఉన్నాయి. వీటికి అదనంగా ఈ సంవత్సరం 1799 అర్బన్ పార్కులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించగా, ఇప్పటి వరకు 797 అర్బన్ పార్కులను అభివృద్ధి చేయడమయింది.

ఇ) జీహెచ్ఎంసి ప్రాంతంలో 587, ఇతర మున్సిపాలిటీలలో 1109, హెచ్ఎండిఏ ప్రాంతంలో 103 అర్బన్ పార్కులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది. కొన్నింటిని ట్రీ పార్కులుగా, కొన్నింటిని ల్యాండ్ స్కేప్ పార్కులుగా, కొన్నింటిని అర్బన్ ఫారెస్టు పార్కులుగా, కొన్నింటిని పంచతత్వ పార్కులుగా వివిధ పద్ధతులలో ఈఓ పార్కులను అభివృద్ధి చేయడమవుతుంది.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున అర్బన్ పార్కులను అభివృద్ధి చేస్తూ, ముందుకు పోతున్నది. స్వయంగా నేను కూడా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు అభివృద్ధి చేసిన మయూరి పార్కుని సందర్శించడం జరిగింది. ఆ విధంగా మా చెన్నూరు నియోజకవర్గంలో రెండు అర్బన్ పార్కులను అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. మా చెన్నూరు మున్సిపాలిటీ నుండి బీమారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి పేరు మీద అంబేద్కర్ అర్బన్ ఎకో ఫారెస్టు అభివృద్ధి చేస్తున్నాము. ఇప్పటికే ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధించి రూ.1.50 కోట్ల నిధులు మాకు వచ్చాయి. 450 ఎకరాల్లో ఒక వైపు కొంత అభివృద్ధి చేస్తున్నాము. దీనికి సంబంధించి అక్కడ చుట్టూ పెద్ద అటవీ ప్రాంతం కూడా ఉంది. గొల్లవాగు ప్రాజెక్టుతో పాటు, మధ్యలో జోడువాగు కూడా ఉంది. అక్కడ ఒక డీర్ పార్కు, పక్షుల పార్కు మరియు పిల్లల పార్కులను ఏర్పాటు చేస్తూ, 450 ఎకరాల నుండి 5000 ఎకరాలకు విస్తరించాలనే ఆలోచన చేస్తున్నాము. దాని పక్కనే ప్రాణహిత వైల్డ్ లైఫ్ శాంక్చురీ ఉంది. ఈ మధ్య మహారాష్ట్ర తడోబా అటవీ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పులులు కూడా వస్తున్నాయి. టైగర్ సఫారికి సంబంధించి చాలామంది ఔత్సాహికులు ఆ ప్రాంతానికి వచ్చి, విజిట్ చేసి, పోతున్నారు.

ఈ సందర్భంగా నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే కంపా నిధులనుండి మాకు మేనేజ్‌మెంట్ ఫర్ వైల్డ్ లైఫ్ క్రింద, అదే విధంగా రెజువనేషన్ ఆఫ్ ఫారెస్టు క్రింద మాకు పెద్ద ఎత్తున అభివృద్ధికి నిధులు కేటాయించినట్లయితే, మేము బాగా అభివృద్ధి చేసుకోవడానికి వీలుంటుంది. చుట్టుపక్కల ఉన్న రామగుండం మున్సిపాలిటీగాని, మంచిర్యాల జిల్లా కేంద్రం గాని, క్యాతన్‌పల్లి నర్సాపూర్, మందమర్రి, బెల్లంపల్లి, చెన్నూరు మున్సిపాలిటీ ప్రజలకు దాదాపు 8-9 లక్షల మంది ప్రజలకు అద్భుతమైన లంగ్ స్పేస్‌గా, పర్యాటక కేంద్రంగా ఉపయోగపడే అవకాశం ఉంది. కాబట్టి అందుకు కంపా నిధులు, అదే విధంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ నుండి కూడా కొన్ని నిధులు కేటాయించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో కూడా, నేను గతంలో పార్లమెంటు సభ్యునిగా ఉన్నప్పుడు, జోగు రామన్నగారు అటవీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని నిధులు ఇచ్చి, అభివృద్ధి చేశారు. దానిని ఇంకా కొంత అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ పార్కు కూడా దాదాపు 374 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. మంచిర్యాల నుండి మందమర్రి మధ్యలో ఉంది. చాలా అద్భుతంగా ఉంటుంది. శని, ఆదివారాల్లో చాలా పెద్ద సంఖ్యలో పర్యాటకులతో ఆ ప్రాంతం క్రిక్కిరిసి పోతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు వచ్చి, సేదదీరుతుంటారు. కాబట్టి దాని అభివృద్ధికి కంపా నిధులు గాని, అదే విధంగా మున్సిపల్ డిపార్టుమెంటు నుండి కూడా కొన్ని నిధులు ఇచ్చినట్లయితే ఈ రెండు పార్కులను బాగా అభివృద్ధి చేసుకుంటాం కాబట్టి, దానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం మరియు మంత్రిగారి సహకారాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కె.పి. వివేకానంద :- అధ్యక్షా, నాలుగు ప్రశ్నలున్నాయి. అయితే ఇప్పటికే 1893 అర్బన్ పార్కులకు అదనంగా 1800 పార్కులను జోడించి, అందులో ఇప్పటికే 800 పార్కులకు సంబంధించిన పనులను పూర్తిచేయడం సంతోషం. సుమారు 1800 పార్కులను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చినందుకు గౌరవ మంత్రివర్యులకు తమరి ద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. జీహెచ్ఎంసి ప్రాంతంలో 587 అర్బన్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు మంత్రిగారు చెప్పారు. అదే విధంగా హెచ్ఎండిఏ పరిధిలో 103 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

ఇప్పటికే నిర్వహింపబడుతున్న పార్కులకు వాటి నిర్వహణకు స్థానికంగా ఉన్న సంక్షేమ సంఘాలకు ఆ బాధ్యతను అప్పగించి, అందు కొరకు వారికి నెలవారీగా కొంత డబ్బును ఇస్తున్నారు. ఆ డబ్బు వాటి నిర్వహణకు సరిపోతున్నది. అక్కడ బోర్లు వేసి, చెట్లకు నీళ్లు పోస్తుంటారు. వేసవి కాలంలో బోర్లు ఎండిపోయినప్పుడు సమస్య వస్తున్నది. కాబట్టి తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఎక్కడైతే సమస్యలున్నాయో, వాటిని గుర్తించి, హెచ్ఎండబ్ల్యుఎస్ ద్వారా నీటి కనక్షను ఇచ్చి, సంప్ కట్టినట్లయితే, వేసవిలో ఆ ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఎందుకంటే మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎం.ఎస్.రెడ్డినగర్ కాలనీ ఉంది. చాలా చక్కగా అక్కడ పార్కుని అభివృద్ధి చేశాము. గత వేసవిలో చాలా ఇబ్బంది ఎదురైంది. ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీటిని పోయడం జరిగింది. కాబట్టి ఆ సమస్య రాకుండా చూడాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవ అంశం చాలా బ్రహ్మాండంగా అర్బన్ లంగ్ స్పేస్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. మా నియోజకవర్గంలో దూలపల్లి ఫారెస్టు ఏరియాలో 25 ఎకరాల్లో చాలా చక్కటి ప్రశాంతమైన వాతావరణంలో నిర్మించి, అందులో ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్‌ని కూడా ఏర్పాటు చేశారు. దానికి అదనంగా ఈ సంవత్సరం గాజులరామారంలో లంగ్ స్పేస్‌లో సుమారు 112 ఎకరాల్లో ప్రాణవాయువు పార్కుగా, అదే విధంగా సూరారం మండలంలో లంగ్‌స్పేస్ పార్కుని సుమారు 42 ఎకరాల్లో శ్వాస పార్కుగా అభివృద్ధి చేస్తున్నారు.

10.10 ఉ. దీనిలో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ, వాకింగ్ ట్రాక్, యోగా సెంటర్ అన్ని ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 150 నుండి 160 ఎకరాల్లో ఉంది. గాజుల రామారం సూరారంతోబాటు దూలపల్లి అటవీ ప్రాంతంలో సుమారు 12 ఎకరాల స్థలం ఉంది. ఇప్పటికే 200ఎకరాల్లో పార్కు పనులు పూర్తి చేశారు. వాకింగ్ ట్రాక్, యోగా షెడ్లు ఉన్నాయి. వీటితోబాటు హైదరాబాదు నగరంలో చాలా డిమాండ్ ఉన్న సైక్లింగ్ ట్రాక్‌తోబాటు స్కేటింగ్‌కి సంబంధించిన చిన్న ట్రాక్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కాబట్టి, దీనిని పరిశీలించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

హైదరాబాదు నగరంలో పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, అంటే హెచ్ఎమ్‌డిఏ, ఐడిపిఎల్, హెచ్ఇఎల్, డిఫెన్స్ వంటి వాటి వద్ద చాలా పెద్ద ఎత్తున ఓపెన్ ల్యాండ్ ఉంది. ప్లాంటేషన్ కూడా జిహెచ్ఎమ్‌సి ద్వారా పెద్ద ఎత్తున చేపట్టినట్లైతే, అక్కడ కూడా ఆక్సిజన్ లెవెల్స్ పెంచుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే అభివృద్ధి చెందిన పార్కులు ప్రశాంత వనంలో ఉన్న ల్యాండ్ అంతా ఫారెస్ట్ ల్యాండ్ కిందికి వస్తుంది. అక్కడ ఉన్న హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్, జిహెచ్ఎమ్‌సి మరియు ఫారెస్ట్ వారి కోఆర్డినేషన్ గురించి చాలా ప్రయత్నం చేశాము. ఫారెస్ట్ వారు అనుమతులు ఇవ్వడంలేదు. కాబట్టి, ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సిందిగా మంత్రిగారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులు ఎవరైతే మాస్క్ పెట్టుకోలేదో, దయచేసి పెట్టుకోండి. ముక్కు,నోరు కవర్ అయ్యే విధంగా మాస్క్ ధరించండి. ఒకరి పక్కన ఒకరు కూర్చుని మాట్లాడవద్దని నేను రోజూ తెలియపరుస్తున్నాను. ఇది మన అందరి శ్రేయస్సు గురించి మాట్లాడే విషయం కాబట్టి, పాటించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బేతి సుభాష్‌రెడ్డి :- అధ్యక్షా, సుమారు 725 లక్షల జనాభా ఉన్న హైదరాబాదు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాల ద్వారా వెలువడే కాలుష్యాన్ని తగ్గించే ఆలోచనతో పట్టణ ఉద్యానవనాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తున్నది. దానికి అనుకూలంగా ఐదు సంవత్సరాల్లో చాలా చోట్ల ఏర్పాటు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల మరియు వెలుపల ప్రభుత్వ స్థలాలు మరియు అటవీ శాఖ భూములను గుర్తించి పార్కులను ఏర్పాటు చేశారు. హైదరాబాదు నగరంలోని ఉప్పల్‌లో కెటిఆర్ గారి చొరవతో ఎనిమిది ఎకరాల్లో రెండవ శిల్పారామం ఏర్పాటు చేశారు. అది బ్రహ్మాండంగా, ఆహ్లాదకరంగా ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇట్టి, కార్యక్రమాలన్నీ విజయవంతం కావడానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎంతో చొరవ చూపుతున్నారు. వారికి నాయొక్క ధన్యవాదాలు. హెచ్ఎమ్‌డిఏ ప్రాంతంలో ఉప్పల్ భగాయత్ ప్రాంతం అంతా మూసీ పరీవాహక ప్రాంతంలో పార్కును అభివృద్ధి చేశారు. అందులో ఇంకా రెండు ఎకరాల స్థలం మిగిలిపోయింది. ఆ స్థలం కూడా పార్కు కోసమే కేటాయించారు. కాబట్టి, ఆ స్థలంలో పార్కును ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రి కెటిఆర్ గారిని కోరుతున్నాను.

అదేవిధంగా ఐదు సంవత్సరాల్లో ఎన్ని పార్కులు ఏర్పాటు చేశారు. వాటికి ఎంత నిధులు కేటాయించారు. భగాయత్‌లో ప్రజలకు అనుగుణంగా కెబిఆర్ పార్కు తరహాలో పార్కును ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. ఉప్పల్ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో నాలుగు పార్కులను ప్రారంభించడం జరిగింది. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాలను తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు :- అధ్యక్షా, అచ్చంపేట నియోజకవర్గంలో టౌన్‌లో ఇరవై ఎకరాల భూమి ఉంది. అచ్చంపేట నియోజకవర్గం నల్లమల ప్రాంతంలో ఉన్నప్పటికీ, అక్కడి టౌన్‌కు ఒక మంచి పార్కు లేనటువంటి పరిస్థితి ఉంది. ఇరవై ఎకరాల్లో పార్కును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆ ఇరవై ఎకరాల్లో స్మృతి వనంగా నామకరణం చేసుకుని పార్కను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. మంత్రి గారు చొరవ తీసుకుని అమ్యూజ్‌మెంటు పార్కుగా అభివృద్ధి పరచినట్లైతే పట్టణ ప్రజలకు బాగుంటుంది. అదేవిధంగా టౌన్‌లోని దళిత వాడలో ఒక చిన్న లేక్ లాంటిది ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బతుకమ్మ కుంట అని కొన్ని కుంటలను అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అదే మాదిరిగా ఒక టౌన్‌లో రెండింటికి ఇరిగేషన్ శాఖలో వెసులుబాటు లేకున్నది. కాబట్టి, ఆ లేక్ వలన దుర్వాసన వస్తున్నందువలన అక్కడ నివాసం ఉండే వలపట్ల అనే దళిత వాడలో ఇబ్బందికరంగా ఉంది. పార్కు అభివృద్ధితోబాటు లేక్ ప్యూరిఫికేషన్ కోసం కొంత నిధులు

కేటాయించినట్లైతే అచ్చంపేట ప్రజలకు మేలు జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. యం. సంజయ్ :- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కె.టి. రామారావుగారు గత టర్మ్‌లో నూతన మున్సిపల్ చట్టం ప్రవేశ పెట్టిన సందర్భంలో కొన్ని గ్రామాలను జగిత్యాల పట్టణంలో కలపడం జరిగింది. ఆ సందర్భంలో టిఆర్ నగర్, లింగంపేట అనే గ్రామాలను పూర్తిగా కలిపాము. అందువలన అక్కడ పార్కులను ఏర్పాటు చేసుకోడానికి మంచి లంగ్ స్పేస్ గానీ, గ్రీన్ జోన్ గానీ ఏర్పడింది. అంతకు ముందు జగిత్యాల పట్టణం పదిహేడు చదరపు కిలో మీటర్లు ఉంటే పదిహేను కుంటలలో ఒక చిన్న పార్కు ఉంది తప్ప మొత్తం కాంక్రీట్ జంగిల్ అయ్యింది. మన ప్రభుత్వం డిడిఎఫ్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేసి సర్వే చేస్తే, సర్వే నివేదిక ప్రకారం 95 శాతం జగిత్యాల పట్టణం నిండిపోయి ఉన్నది. అక్కడ ఓపెన్ ప్లేస్ లేదు. ఆ సందర్భాల్లో ఈ రెండు గ్రామాలను పూర్తిగా కలిపాము. మరొక సమస్య ఏమొచ్చిందంటే, గజిట్ ఇచ్చే సందర్భంలో కొంత క్లరికల్ తప్పిదం జరిగి ఉంటుంది. అందు వలన అక్కడ నుండి ప్రియతమ నాయకురాలు శ్రీమతి కవిత గారు పార్లమెంటు మెంబర్‌గా ఉండేవారు. అప్పుడు నేను శాసనసభలో లేను. దరూరు, మోతె, తిమ్మాపూర్, తిప్పన్నపేట, హస్నాబాదు గ్రామాల నుండి పట్టణానికి దగ్గర ఉండే ప్రాంతం యొక్క సర్వే నెంబర్లను పంపడం జరిగింది. గజిట్ వచ్చే సందర్భంలో కొన్ని గ్రామాల్లో బార్డర్లో ఉన్న సర్వే నెంబర్లను మాత్రమే ఇవ్వడం జరిగింది. ఆ బార్డర్లోని చివరి నాలుగైదు సర్వే నెంబర్లు మాత్రమే మెన్షన్ చేయడం జరిగింది. తరువాత ఒక వార్డును క్రమంలో తీసుకున్నప్పుడు జగిత్యాల జిల్లా మొత్తం నిండిపోయింది. కాబట్టి, మరొకసారి బార్డర్ లోపల ఉన్న సర్వే నెంబర్లకు కూడా తప్పకుండా గెజిట్ వచ్చే విధంగా చూడాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. పట్టణం, గ్రామం చేయాలన్నా చాలా వివాదాలు వస్తున్నాయి. కాబట్టి, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میرے ساتھی ایم ایل ایز نے ابھی اپنے اپنے حلقہ جات کے پارکس کے بارے میں بتایا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ شہر حیدرآباد میں ایسے کئی بڑے بڑے پارکس ہیں جن کو پچھلے کئی سالوں سے کوئی ترقی نہیں دی گئی۔ خاص طور سے میرے حلقہ اسمبلی میں ایک پارک ہے جو بڑا پارک، لنگر حوض کے نام سے جانا جاتا ہے۔ اس سے متصل ایک ایف ٹی ایل ٹینک ہے۔ میں نے کئی مرتبہ ہمارے ضلع کلکٹر حیدرآباد اور ہمارے زونل کمشنر سے نمائندگی کی۔ اس پارک سے متصل ایک شکم لینڈ ہے جہاں پر ناجائز قبضے ہوتے جا رہے ہیں۔ وہ اتنا بڑا پارک ہے کہ میں سمجھتا ہوں کہ اس کی اراضی تقریباً 40 ایکڑ ہے۔ اس میں ایک ایس ٹی پی بھی ہے جو کئی سالوں سے بند پڑا ہوا ہے۔ اسی طرح سے ٹولی چوکی میں شاہ حاتم تالاب ایک مشہور تالاب ہے۔ ہم نے ایک تجویز بنا کر حکومت کو بھیجی تھی مگر آج بھی وہ کام زیر التوا ہے۔ ہمارے حیدرآباد میں ایسے کئی پارکس ہیں جن کے بارے میں میں نے کئی مرتبہ نمائندگی کی۔ میں خاص طور سے حکومت سے کہنا چاہتا ہوں کہ میرے حلقہ اسمبلی میں جو چار، پانچ بڑے بڑے پارکس ہیں، ان کو ترقی دینے کی ضرورت ہے۔ شکریہ۔

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, నాకు తెలిసినంత వరకు ముఖ్యమంత్రిగారి వంటి హరిత ప్రేమికులు ప్రపంచంలో ఎవరూ లేరు. పట్టణాలన్నీ కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్నాయి. పట్టణాల్లో నివసించే ప్రజలకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు, ముఖ్యంగా ప్రాణవాయువుకు సంబంధించిన సౌకర్యం అనేది అత్యంత కీలకమని భావించి గౌరవ ముఖ్యమంత్రిగారు దేశంలోని ఏ రాష్ట్రంలోను ఏర్పాటు చేయని విధంగా శాసనసభలో ఆమోదించిన మన మున్సిపల్ చట్టంలో పది శాతం మున్సిపల్ బడ్జెట్‌ను గ్రీన్ బడ్జెట్‌గా పెట్టిన ఏకైక నాయకుడు భారతదేశంలో కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను. పట్టణ హరిత ప్రణాళిక రూపొందించుకుని హరితహారం అనే కాన్సెప్ట్ ఒక కల్చర్‌గా మారి, ప్రతి పౌరుడు అంటే, పల్లెల్లో ఉండే పౌరుడు కావచ్చు, పట్టణంలో ఉండే పౌరుడు కావచ్చు దళిత, బీద అనే తారతమ్యం లేకుండా చదువుకునే వారు చదువుకోని వారు అనే తారతమ్యం లేకుండా వర్షాకాలం వచ్చిందంటే తప్పకుండా హరితహారం కార్యక్రమం ఉంటుంది. కోట్ల మొక్కలను నాటాలనే ఒక కల్చర్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు నాటుకుపోయిందంటే, కచ్చితంగా అందుకు బాధ్యులు, ఆద్యులు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

10.20 ఉ. కేవలం డబ్బులు పెట్టడమే కాదు, దానికి సంబంధించిన చట్టం తీసుకొని రావడం, ఆ చట్టంలో స్పష్టంగా 10శాతం Green action plan బడ్జెట్ పెట్టాలని చెప్పడం 85 శాతం మొక్కలు బ్రతకాలి లేకపోతే కౌన్సిలర్ ఉద్యోగం ఊడిపోతుందని చెప్పడం చూస్తుంటే ముఖ్యమంత్రిగారు ఇంత లోతుగా ఇంత సురక్షితంగా,సూక్ష్మంగా సబ్జెక్‌ను అర్థం చేసుకుని భవిష్యత్తు తరాల కోసం దీనిని రూపొందించడం జరిగింది. ఇందులో రాజకీయ ప్రయోజనాలు ఉండవు. పార్కుల్లో మొక్కలు పెంచితే రాజకీయాలు, రాజకీయ ప్రయోజనాలు అందులో ఉండవు. భవిష్యత్తు తరాల మీద ఒక ఆలోచన ఉన్న నాయకుడుగా ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ కార్యక్రమం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని గ్రీన్ కవర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాడు 24శాతం ఉంటే, ఈరోజు సుమారు

29శాతానికి పెరిగిందనే మాటను చాలా సంతోషంగా, గర్వంగా చెబుతున్నాను. అందులో పట్టణాలు, పల్లెలు కూడా ఉన్నాయి.

ముఖ్యంగా పట్టణాల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారి పట్టుదల వల్ల మాకు ఒక ఆదేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు అసలు మున్సిపాలిటీలో ఒక నర్సరీ కూడా ఉండేది కాదు. అలాంటి పరిస్థితి నుండి వెయ్యి నర్సరీలను మున్సిపాలిటీల్లో మనం ఈ సంవత్సరం ఏర్పాటు చేసుకోబోతున్నాము. సభ్యులు బాల్కసుమన్‌గారు చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి కాంపా నిధులు, మున్సిపాలిటీ నిధులతో కలిసి సంయుక్తంగా ఒక అర్బన్ లంగ్ స్పేస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తప్పకుండా కాంపా వారి నిబంధనలు ప్రకారం వాటిని అనుసరించి ఆ కార్యక్రమం చేస్తాము. మహబూబ్‌నగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న టూరిజం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు భారతదేశంలోనే అతి పెద్ద అర్బన్ ఎకో పార్క్ 2,087ఎకరాల్లో కేసీఆర్‌గారి పేరిట అక్కడ ఏర్పాటు చేసి బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నారు. కాంపా నిధులే కాదు, డిఎమ్ఎఫ్ నిధులు కానీ, సిఎస్ఆర్ నిధులు, పట్టణ ప్రగతిలో మనం ఏర్పాటు చేసుకున్న గ్రీన్ బడ్జెట్ నిధులు కానీ వాటన్నింటిని దీని కోసం వాడుకోవచ్చు.

సభ్యులు వివేకానందగారు మాట్లాడుతూ చాలా మంచి సూచనలు చేశారు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ పార్కులను నిర్వహిస్తున్నాయి అక్కడ కొన్ని సమస్యలున్నాయి. నిధులు సరిపోవడం లేదని చెప్పారు. అక్కడ ఇంకా ఏమి చేయవచ్చని అడిగారు. వారికి నేను రెండు విషయాలను తెలియజేస్తున్నాను. హైదరాబాద్ పట్టణంలోని జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీ పార్కులల్లో మేము ఈ మధ్య కాలంలో ఒక నిర్ణయం తీసుకుని పార్కుల్లో స్థలం ఉంటే ఓపెన్ జిమ్‌లను కూడా అక్కడే ఏర్పాటు చేస్తున్నాము. ఎందుకంటే పిల్లలు, పెద్దవాళ్లు అనే తారతమ్యం లేకుండా అందరికి దేహదారుఢ్యం అవసరం కాబట్టి ఓపెన్ జిమ్‌లను, అక్కడే పబ్లిక్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నాము. సభ్యులు సూచించినట్లుగా వాటర్ కూడా హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ నుంచి చిన్నచిన్న సంపులను ఏర్పాటు చేయడమే కాకుండా రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌లను కూడా పార్కులల్లో ఏర్పాటు చేస్తాము. తద్వారా ఎక్కడిక్కడ నీళ్లు అక్కడ ఇంకి బోర్లల్లో కూడా నీళ్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వం మరో ఆలోచన చేస్తున్నది. Reuse of water by recycling the water మన నగరంలో ఎస్‌టిపిలు దాదాపు 700ఎమ్ఎల్‌టిలపైన ఉన్నాయి. ఇంకా చాలా పెద్దఎత్తున ఎస్‌టిపీలను తీసుకోబోతున్నాము. ఎస్‌టిపిల నుంచి ట్రీట్ అయిన వాటర్‌ను కూడా రీసైకిల్ చేయవచ్చు. ముఖ్యంగా ల్యాండ్ స్కేపింగ్‌కు, గార్డెనింగ్‌కి పార్కులల్లో కూడా వాడుకోవచ్చు. ఆ పాలసీని కూడా తీసుకొస్తున్నాము, తప్పకుండా సభ్యులు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకుంటాము. హైదరాబాదు చుట్టూ ఆక్సిజన్ పార్కు, శ్వాసపార్కు, నందనవనం వంటి చాలా పార్కులు ఉన్నాయి. హైకోర్టు సిజె గారు కూడా ఒక పార్కుకు వెళ్లి చూసి ఆశ్చర్యపోయారు. నల్సార్ వద్దకు వారు ఒక ప్రోగ్రామ్‌కి వెళ్లి అక్కడి నుంచి కండ్లకోయ ఆక్సిజన్ పార్కుకు వెళ్లి ఇంత బ్రహ్మాండమైన లంగ్‌స్పేస్ ఉందని నాకు తెలియదని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదులో కెబిఆర్‌పార్కు మాత్రమే కాకుండా హైదరాబాదు చుట్టూ బ్రహ్మాండంగా పదుల సంఖ్యలో పెద్దపెద్ద పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి నిత్యం మానసిక ఉల్లాసం, ఆహ్లాదం, దేహదారుఢ్యం పెంచుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నాము.

సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని సభ్యులు అడిగారు. ఇదివరకే సైక్లింగ్ కోసం ప్రత్యేకంగా ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌తో కలిపి పాలపిట్ట పార్కుని కొండాపూర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా పార్కులల్లో సైక్లింగ్ ట్రాక్‌లు కానీ, స్కేటింగ్ రింగ్స్ గురించి అడిగారు తప్పకుండా ఏర్పాటు చేస్తామని వివేకానంద గారికి తెలియజేస్తున్నాను. మిత్రులు సుభాష్‌రెడ్డిగారు కొన్ని ప్రత్యేకమైన ప్రశ్నలు అడిగారు. కొన్ని పార్కులు ఎప్పుడు పూర్తి చేస్తారు వాటి గడువు గురించి అడిగారు తప్పకుండా ఆ వివరాలు నేను వారికి పంపిస్తాను. బాలరాజు గారు అచ్చంపేటలో 20ఎకరాల స్థలం ఉన్నది అభివృద్ధి చేయమని అడిగారు. మీ మున్సిపల్ బడ్జెట్‌లోనే 10శాతం బడ్జెట్‌ను గ్రీన్ బడ్జెట్ కిందనే కేటాయించుకున్నాము ఆ నిధులు వాడుకోండి. ఆ నిధులు సరిపోకపోతే తప్పకుండా ప్రభుత్వం మీరు ప్రతిపాదించిన దానిని పరిశీలిస్తుంది. డా.సంజయ్‌గారు జగిత్యాలలో విలీన గ్రామాలు ఆ గ్రామాలకు సంబంధించిన విషయం అడిగారు. ఎందుకంటే ఆ సర్వే నెంబర్‌లో చేర్చితే రాబోయేరోజుల్లో అర్బన్‌లంగ్ స్పేస్‌ను పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సంజయ్‌గారు నిన్ననే మున్సిపల్ చట్టం సవరణలో బడంగ్‌పేట్‌కు సంబంధించి ఇలాంటి సమస్య ఉంటే పరిష్కరించుకున్నాము. మీరు ముందే చెప్పి ఉంటే ఈ సభలోనే పూర్తి చేసుకునేవాళ్లము. చట్ట సవరణలోనే మీ సమస్య కూడా పూర్తయిపోయేది. వచ్చేసారి మళ్లీ మున్సిపల్ చట్టం అమెండ్‌మెంట్ ఎప్పుడు ఉన్నా అందులో తప్పకుండా చేరుస్తామని తెలియజేస్తున్నాను.

کوثر محی الدین صاحب نے کہا کہ ان کے حلقہ اسمبلی میں کئی پارکس ہیں جن کو ترقی دی جانی چاہئے۔ آپ پھر سے ایک فہرست دے دیجئے۔ اگر پہلے کوئی لاپرواہی ہوئی ہوگی تو میں ضرور corrective action لے لوں گا۔ آپ ہمیں ایک فہرست دے دیجئے۔ ہم جلد سے جلد وہ کام کروادیں گے۔ شکریہ بہت بہت اسپیکر صاحب۔

MR. SPEAKER:- LAQ No. 423 is withdrawn by the Hon'ble Member.

ప్రశ్న నెం. 446 (27)

సర్వశ్రీ సుంకె రవిశంకర్, జి.జైపాల్‌యాదవ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో భారీ ఎత్తున పాడి పరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) విజయ డెయిరీని విస్తరింపచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఈ) పాడి రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటి;

ఉ) ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్‌యాదవ్):-

అ) అవునండీ.

ఆ) 2.13 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించడానికి ప్రభుత్వం పాడి పశువుల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలోని రావిర్యాల గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ మెగా డెయిరీని ఏర్పాటు చేస్తున్నది.

ఇ) అవునండీ

ఈ ,ఉ) అవునండీ. నాలుగు సహకార డెయిరీలకు పాలుపోసే పాడి రైతులకు ఒక్కొక్క లీటరుకు రూ.4ల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న 2.54 లక్షల మంది పాడి రైతులకు రూ.248.03 కోట్లను (నగదు ప్రోత్సాహకం) విడుదల చేసింది.

శ్రీ సుంకె రవి శంకర్ :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి సారథ్యంలో తెలంగాణ రైతాంగం వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వారైనందున గతంలో మన రాష్ట్రంలో వర్షాలు లేక నీళ్లు లేక చాలా మంది రైతులు ఇబ్బందులు పడ్డారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోలేదు. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఒక వైపు హరితవిప్లవం, మరోవైపు నీలి విప్లవం, శ్వేతవిప్లవాన్ని ముందుకు తీసుకెళుతున్న దశలో తెలంగాణలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నారు. పాడిపరిశ్రమను ప్రోత్సహించాలని ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టిలకు 75శాతం సబ్సిడీతో, ఇతర వర్గాలకు 50శాతం సబ్సిడీతో గేదెలను ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు చేపట్టారు. ప్రభుత్వ లక్ష్యం పాడి పరిశ్రమల మీద ఆధారపడి జీవిస్తున్న ప్రతి కుటుంబాన్ని ప్రోత్సహించే విధంగా నిర్ణయం తీసుకుంటుంది. హైదరాబాదు, సికింద్రాబాద్ లకు మాత్రమే 23లక్షల లీటర్ల పాలు అవసరమవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- శంకర్‌గారూ, మీరు ప్రశ్నను అడగండి.

శ్రీ సుంకె రవి శంకర్ :- ఇటీవల దళితులకు 75శాతం సబ్సిడీతో పాల ఉత్పత్తి పెంచేందుకు పైలెట్ ప్రాతిపదికన దాదాపు 8జిల్లాలను సెలెక్ట్ చేశారు. పైలెట్ ప్రాజెక్టుల కోసం మంజూరు ఇచ్చారా లేదా? కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో దళితులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారి దయవల్ల వరదకాలువలు జీవనదులుగా మారిపోయాయి. చెరువులు, కుంటలన్నీ నిండి అద్భుతంగా పంటలు పచ్చగా ఉన్నాయి. దళిత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక పైలెట్ ప్రాజెక్టును మంజూరు చేసి మా నియోజకవర్గాన్ని సెలెక్ట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇఎస్ఎస్ (ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్) కింద సెలెక్ట్ అయిన లబ్ధిదారులు రాష్ట్రంలో వచ్చినప్పటికి ఎంత మంది డైయిరీ ప్రాజెక్టులో సెలెక్ట్ అయ్యారు? ఎంత మందికి గ్రౌండ్ చేయడం జరిగింది? బ్యాంకు లోన్లు ఇవ్వక ఎన్ని పెండింగులో ఉన్నాయో తెలియజేయాలి. ఎస్‌సి, ఎస్‌టిలకు పశువుల దాణాను 50 శాతం ఇస్తున్నారు. వంద శాతం దాణా ఇచ్చే సౌకర్యం ఏర్పాటు చేస్తే ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

10.30 ఉ. **శ్రీ జి. జైపాల్ యాదవ్** :- ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు 2014వ సంవత్సరంలో పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమరు వ్యవసాయ శాఖ మరియు డెయిరీ డెవలప్‌మెంట్ మంత్రిగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1 లక్ష 27 వేల లీటర్ల పాల ఉత్పత్తి మాత్రమే విజయ డెయిరీకి వచ్చేది. రైతు సంఘాలు విజ్ఞప్తి మేరకు అన్ని రంగాలతోపాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలి,

ప్రోత్సాహకాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.4/-ల ప్రోత్సాహకాన్ని ప్రకటించడం జరిగింది. తర్వాత పాల రైతులు 5 లక్షల 50 వేల లీటర్ల పాలను విజయ డెయిరీకి అమ్మడం జరుగుతోంది. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈ పాడి పశువులను, పాడి పరిశ్రమను రైతులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం, బిసి మరియు ఇతర కులాలకు 50 శాతం సబ్సిడీతో 57 వేల పశువులను వారికి పంపిణీ చేయడం జరిగింది. ఇంకా కొంతమంది రైతులు డిడిలు కట్టి ఉన్నారు. కాబట్టి వారికి మనం ఇవ్వవలసిన అవసరముందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన తెలంగాణలో మరికొన్ని డెయిరీ కేంద్రాలు పాల సేకరణ చేస్తున్నాయి. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఎంత మేరకు పాల సేకరణ అవసరముంటుంది? దాని గురించి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఈ విజయ డెయిరీని మెగా డెయిరీగా విస్తరింప చేయడానికి ఏమైనా కార్యక్రమాలు రూపొందించారా? రూపొందిస్తే అవి ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు? ఎంత కాలం లోపల పూర్తవుతుంది? దానికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడు మన తెలంగాణలోని కరీంనగర్, నల్గొండ వంటి కొన్ని జిల్లాల్లో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఉన్నాయి. అయితే ఈ సెంటర్స్‌కు మౌలిక సదుపాయాలు సరిగా లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అందులో కొన్ని చోట్ల బల్క్ మిల్క్ కూలర్(బిఎంసిలు)లను ఏర్పాటు చేశారు. ఈ బిఎంసిలు 2 వేల నుంచి 10 వేల వరకు గ్రామ స్థాయిలో ఉన్నాయి. కల్వకుర్తి మరియు కడ్తాల్ ప్రాంతాల్లో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఉన్నాయి. ఈ రెండు మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ నుండి 50 వేల లీటర్లు వస్తున్నాయి. కల్వకుర్తి మిల్క్ చిల్లింగ్ సెంటర్ కింద 6 బిఎంసిలు ఉన్నాయి. కడ్తాల్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ కింద 2 బిఎంసిలు ఉంటే, ఇప్పుడు కొత్తగా మా స్వగ్రామంలో ఒక బిఎంసి ఏర్పాటు చేశారు. తలకొండపల్లి మండలంలో చంద్రాదన గ్రామం ఉంది. అక్కడ దానికి మిషినరీతోపాటు బిల్డింగ్ కూడా ఇవ్వడం జరిగింది. దానికి ఎంఎల్‌ఏ నిధుల నుండి డబ్బులు కూడా ఇచ్చాను. ఏ లోపం వల్లనో కాని దాని ప్రారంభించడం లేదు. కొత్తగా ఇంకా ఏమైనా పాల ఉత్పత్తిదారులకు పాడి పశువులను ఇచ్చి, అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు చర్యలు ఏమైనా చేపట్టిందా? ఈ ఉత్పత్తిదారులకు పాడి పశువులను ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? దానికోసం ఏమైనా బడ్జెట్ కేటాయించారా? ఒకవేళ ఇస్తే, ఎప్పటి వరకు ఇస్తారు? ఎందుకంటే ఇప్పుడు వర్షాలు పడటం వల్ల గడ్డి బాగా పెరిగింది. కాబట్టి ఇప్పుడు వారికి పాడి పశువులను ప్రభుత్వం ఇచ్చినట్లయితే పాల ఉత్పత్తి బాగా జరుగుతుంది. మన తెలంగాణ రాష్ట్రం మొత్తానికి పాలు సరిపోతాయి. కాబట్టి దీనిపైన ప్రత్యేక దృష్టి సారించి, వ్యవసాయంతోపాటు ఈ పాడి పరిశ్రమను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో పాడి పరిశ్రమ గత పాలకుల విధానాల ఫలితంగా చాలా ఘోరంగా దెబ్బతిన్నది. ఈనాడు రైతు అనుకూల విధానాల ఫలితంగా పాడి పరిశ్రమ మళ్లీ నిలద్రొక్కుకుంటుంది. గతంలో పాలకులు తమ సొంత డెయిరీ కోసం ప్రభుత్వ డెయిరీని పూర్తిగా దివాల తీసే ప్రయత్నం చేశారు. ఆ విషయం తమరికి కూడా బాగా తెలుసు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చూపు గుంటూరు, చిత్తూరు జిల్లాల వైపే ఉండేది.

మిస్టర్ స్పీకర్ :- జీవన్‌రెడ్డి గారూ, మంత్రి గారిని క్వశ్చన్ అడగండి.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి :- కరీంనగర్‌లో ప్రఖ్యాతంగా ఉన్న ములుకనూరు డెయిరీ కేంద్రాన్ని సరిగా పట్టించుకోలేదు. దాని పేరును బ్రాండింగ్ కూడా చేయలేకపోయారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాడి రైతులకు ప్రత్యేకంగా సబ్సిడీల ద్వారా, అలాగే ఇస్తున్న ప్రోత్సాహకాల ద్వారా విజయ డెయిరీ ఇప్పుడిప్పుడే నిలద్రొక్కుకుంటుంది. కేసీఆర్ గారి నాయకత్వంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గారు విజయ డెయిరీలో సంస్కరణలు అమలు చేస్తున్నారు. ఈ విజయ డెయిరీ కోసం ప్రత్యేకంగా బ్రాండ్ ఇమేజ్ చేయడానికి ఏమైనా రూపకల్పన చేస్తున్నారా, తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గుజరాత్ రాష్ట్రంలో పుట్టిన అమూల్ సంస్థకు దేశ వ్యాప్తంగా బ్రాండింగ్ ఏ విధంగా ఉందో, అదే విధంగా మన విజయ డెయిరీని కూడా దేశ వ్యాప్తంగా తీసుకువెళ్లడానికి ప్రత్యేకంగా ఏమైనా చొరవ తీసుకుంటున్నారా, తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇవ్వాళ అన్ని కల్తీ వస్తువులు తయారవుతున్నాయి. ప్రతి నిత్యం ప్రతి ఇంట్లో చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు పాలు అవసరం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విజయ డెయిరీని మరింత పటిష్టం చేసి, కల్తీ పాలను అరికట్టే విధంగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా, తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మరో శ్వేత విప్లవం తెలంగాణ రాష్ట్రం నుంచే రావాలని

కోరుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. కాబట్టి అటువంటి శ్వేత విప్లవం రావడానికి ప్రభుత్వం ఏమైనా రూపొందించిందా, తెలియజేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ చిరుమర్తి లింగయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా, ప్రధానంగా పాడి పరిశ్రమ గతంలో కంటే గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో 'రైతే రాజు' అనే నినాదంతో వాళ్లకు ఇచ్చే గౌరవం మరియు ప్రోత్సాహం చాలా అద్భుతంగా ఉంది. దాదాపు 3 లక్షల మంది పాడి పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారనే ఆలోచనతో రూ.4/-ల ప్రోత్సాహకాన్ని ఇవ్వడం జరిగింది. 2017-18 వరకు ప్రోత్సాహం కొంతమేరకే ఇవ్వడం జరిగింది. 2018-19 సంవత్సరంలో కొంతమంది పాడి రైతులకు రాలేదనే సమాచారం ఉంది. చనిపోయిన గేదెలకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తోంది. ఇచ్చిన వాటికి ఇన్సూరెన్స్ రైతు చేసుకోవాలా, లేకపోతే ప్రభుత్వం చేసి ఇస్తుందా అనేది ప్రశ్నగా ఉంది.

అలాగే ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం, బిసి, ఓసిలకు 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తోంది. ఎక్కువ మొత్తంలో ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఇస్తే, పాల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశముంటుందని నా అభిప్రాయం. సన్న, చిన్నకారు రైతులు గ్రామాలలో ఇప్పటికీ వ్యవసాయం మీదనే మొగ్గు చూపుతారు. కొంతమంది కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ పాడి పరిశ్రమను కూడా పెంపొందించాలనే ఆలోచనతో ఉన్నారు. కాబట్టి బిసి, ఓసిలకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ ఇస్తే బాగుంటుంది. బయటి రాష్ట్రాల నుంచి 15 లక్షల లీటర్ల పాలు మన రాష్ట్రానికి ఎగుమతి అవుతున్నాయి. అందులో కల్తీ పాలు రావడంతోపాటు ప్రభుత్వం ఇచ్చే రూ.4/-ల ప్రోత్సాహకాన్ని కూడా బయటి రాష్ట్రాల వారు తీసుకుంటారని సమాచారం ఉన్నది. కాబట్టి ప్రభుత్వం దాన్ని కంట్రోల్ చేయాలి. బయటి రాష్ట్రాల నుండి తెచ్చే పాల మీద ఒక్క రూపాయి గాని, రెండు రూపాయలు గాని శిస్తు వేస్తే, ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకంలో అధిక భారం తగ్గుతుంది. బయటి రాష్ట్రాల నుండి పాలు తీసుకువచ్చి, రూ.4/-ల ప్రోత్సాహకం తీసుకుంటున్న వారి మీద ప్రభుత్వం ఏమైనా కేసు నమోదు చేశారా? తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.40 ఉ. **శ్రీ బి.కృష్ణ మోహన్ రెడ్డి** :- అధ్యక్షా, మాకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పైలట్ ప్రాజెక్టుగా వెయ్యి యూనిట్లు మంజూరు చేయడం జరిగింది. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఈరోజు ఎస్సీలు ఆర్థికంగా ఎదగాలనే దూరదృష్టితో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు కాన్సెంట్ కూడా ఇవ్వడం జరిగింది. మా దురదృష్టానికి అక్కడ విజయ డెయిరీ లేదు. గతంలో 1972వ సంవత్సరంలో జలగం వెంగళరావు పేరు మీద విజయ డెయిరీ స్థాపించబడింది. ల్యాండ్ కూడా ఇవ్వడం జరిగింది. అనుకోకుండా అక్కడ పాలు లేకపోవడం, అప్పట్లో వర్షాలు లేక నీళ్లు లేకపోవడం. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మా దగ్గర ప్రాజెక్టులు పూర్తి కావడం వల్ల రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు వస్తున్నాయి. ఈరోజు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందింది. వీలైనంత త్వరగా విజయ డెయిరీ ని అక్కడ ఏర్పాటు చేయాలి. అంతేగాక మా దగ్గర నుంచి పాలు కర్నూలు జిల్లా విజయ డెయిరీకి సరఫరా అవుతున్నాయి. అదేవిధంగా ప్రైవేటు డెయిరీలు కూడా చాలా పెట్టడం జరిగింది. ప్రైవేటు డెయిరీలు వారు పాలు కొనడం వల్ల కల్తీ పాలు ప్యాకింగ్ చేసి రాష్ట్ర నలుములలా పంపడం జరుగుతుంది. ప్రైవేటు వారు కొనడం వల్ల విజయ డెయిరీకి నష్టం జరుగుతుంది. ప్రైవేటు డైరీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, విజయ డెయిరీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. విజయడెయిరీద్వారానే బ్యాంకర్స్ ఒప్పుకోవడం జరగుతోంది. కాబట్టి గద్వాల్‌లో విజయడెయిరీఏర్పాటు చేయాలని మరొకసారి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు రవిశంకర్‌గారు, జైపాల్ యాదవ్‌గారు, జీవన్ రెడ్డిగారు, లింగయ్యగారు, కృష్ణమోహన్ రెడ్డి గార్లందరు ఈ విషయంలో అనేక ప్రశ్నలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. 2014వ సంవత్సరానికి ముందు, 2014వ సంవత్సరం తరువాత పాడి మీద ఆధారపడ్డ జీవితాలకు వెలుగు నింపాలని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయాలనే గొప్ప సంకల్పం ఉన్న నాయకులు మన గౌరవ ముఖ్యమంత్రి గారు. ఏరోజు కూడా నాకు ఇది కావాలి అని అడగకుండానే అన్ని కార్యక్రమాలు తీసుకువచ్చారు. గత ప్రభుత్వం కావచ్చు, కొంత మంది వ్యకులు విజయ డెయిరీని మూసివేయాలనే సంకల్పం వారు పెట్టుకున్నారు. మీకు తెలియని విషయం కాదు. కానీ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన సంస్కరణల ఆధారంగా, పాడి రైతులను ప్రోత్సహించాలి, మన దగ్గర ఉత్పత్తులు కూడా బ్రహ్మాండంగా పెరగాలి, రెండవది ఆరోజు ఉన్న పరిస్థితులు నీళ్లు

లేక, కరెంటు లేక వ్యవసాయం చేయలేని వారంతా దీనిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మీరు బాధ్యతలు తీసుకున్న తరువాత, నేను బాధ్యతలు తీసుకున్న తరువాత జరిగిన పరిణామాలు మనందరికి తెలుసు. కానీ కాలక్రమేణా గడచిన ఐదు సంవత్సరాల నుంచి చాలా శ్రమించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన సూచనలు, సలహాలకు అనుగుణంగా ఇప్పుడిప్పుడే ఒక దారిలోకి వచ్చింది. పాలు నిత్యావసరమైనది కాబట్టి చాలా డిమాండ్ ఉంది. అంగన్‌వాడీ కేంద్రాలకు నెలకు 20 లక్షల లీటర్ల పాలు అవసరమవుతోంది. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్‌కు 25లక్షల లీటర్ల పాలు అవసరం ఉంటుంది. కానీ మన ఉత్పత్తి లక్ష చిల్లర వరకే మనం పాలు సేకరిస్తుండేది. ఈరోజు కాలక్రమేణా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రోత్సాహకాలకు అనుగుణంగా, ముల్కనూరు, మదర్‌డెయిరీ, కరీంనగర్ డెయిరీ, విజయ డెయిరీ లు అన్ని కలిపి దాదాపు ఏడు లక్షల లీటర్లకు చేరువయ్యాము. ఈ నాలుగు డెయిరీలో రెండు లక్షల పదమూడు వేల మంది మెంబర్స్ ఉన్నారు. అయితే విజయ డెయిరీకి 2014లో నాలుగు రూపాయలు ఇన్సెంటీవ్, తరువాత 2017వ సంవత్సరంలో మిగతా మూడు డెయిరీ లకు కూడా ఇస్తున్నాము. దానితోపాటు పాడిగేదెలను ఇవ్వాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మిల్చ్ యానిమల్స్ పథకాన్ని ద్వారా 50శాతం సబ్సిడితో పాడిగేదెలను ఇవ్వడం జరిగింది. ప్రకటించేటప్పుడు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు డబ్బులంటే మీరేందుకు భయపడుతున్నారు, డబ్బులు నేను ఇస్తానని ధైర్యం చెప్పి ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దాదాపు 58వేల పాడి గేదెలను మనం ఇప్పటికే ఇవ్వడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల, కరోనా వల్ల కొంత నిలుపుదల చేయడం జరిగింది. తప్పకుండా వారందరికి ఇస్తామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

నాలుగు రూపాయల ఇన్సెంటివ్ గతంలో లేకుండేది. గౌరవ ముఖ్యమంత్రిగారి వద్దకు కొంతమంది పాడిరైతులు వచ్చి కొంత సహాయం కావాలని అడిగితే, ఎంత కావాలని పాడిరైతులను అడుగగా, వారు ఒక్క రూపాయి ఇస్తే బాగుంటుందని చెప్పినప్పుడు, ఉదారమైన స్వభావం ఉన్న మన గౌరవ ముఖ్యమంత్రి గారు కాబట్టి, వారిని ఆదుకోవాలనే సంకల్పంతో నాలుగు రూపాయల ఇన్సెంటీవ్ ప్రకటించడం జరిగింది. ఇప్పటివరకు 248 కోట్ల రూపాయలు మనం ఇవ్వడం జరిగింది. కొన్ని ఇబ్బందుల వల్ల 109 కోట్ల రూపాయల వరకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వారందరికి కచ్చితంగా ఇస్తామని రాష్ట్రంలో ఉన్న పాడిరైతులకు, గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మనకు ఉన్న పరిస్థితుల వల్ల కొంత అలస్యం అవుతోంది. మన ప్రభుత్వం వారు ప్రకటించిన మీదట ప్రైవేటు వాళ్లు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్సెంటీవ్ ఇస్తున్నారు.

గౌరవ సభ్యులు రవిశంకర్‌గారు పైలట్ ప్రాజెక్టు ఏమైనా తీసుకున్నారా అని అడిగారు. ఇప్పటివరకు అలాంటి నిర్ణయం ఏమి తీసుకోలేదు. మెగా డెయిరీ ని మాత్రం ప్రపంచస్థాయిలో పోటీ ఉండే విధంగా బ్రహ్మాండమైన మెగా డెయిరీని మహేశ్వరం రావిరాల గ్రామంలో సైట్ గుర్తించడం జరిగింది. దానిని 99 సంవత్సరాల కాలం లీజుకు తీసుకోవడం జరిగింది. దీనిని 245 కోట్ల రూపాయలతో ఒక మెగా ప్రాజెక్టుగా, ఎందుకంటే టెట్రాప్యాక్ తీసుకునేటప్పుడు మనం వేరే వారి మీద అధారపడుతున్నాము. కాబట్టి అన్నీ ఎక్విప్‌మెంట్స్‌తో, అద్భుతమైన టెక్నాలజీతో మహేశ్వరంలో మెగా ప్రాజెక్టు కోసం పర్మిషన్‌కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. పర్మిషన్ వచ్చిన తరువాత వీలైనంత త్వరగా దేశానికే ఆదర్శవంతమైన మెగా డెయిరీ రావడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు జైపాల్ యాదవ్‌గారు కల్వకుర్తి, కడ్తాల్ మరొక గ్రామంలో కొన్ని బియంసీ (BMC) గురించి చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీతో చిల్లింగ్ సెంటర్లను అన్నీ గ్రామాల్లో ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కార్యక్రమం తీసుకోవడం జరిగింది. కాబట్టి దానిని కూడా వీలైనంత త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా చిరుమర్తి లింగయ్యగారు చెప్పినట్లు యస్సీలను దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇతర వర్గాల వారికి 50శాతం సబ్సిడి ఇస్తే, ఎస్సీలకు 75శాతంతో మిల్చ్ యానిమల్స్ ఇవ్వడం జరిగింది. రాబోవు కాలంలో మిగిలిన వారందరికి ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా జీవన్ రెడ్డిగారు ఏమైనా బ్రాండింగ్ చేస్తారని అడుగుతున్నారు. కచ్చితంగా రాబోయే ఒక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద యెత్తున 500 పార్లర్లు మొదలు పెట్టబోతున్నాం. విజయడెయిరీ ఉత్పత్తులకు చాలా బాగా డిమాండ్ ఉంది. కానీ గతంలో మార్కెట్లో ఎప్పుడు పెట్టలేదు. ఎందుకంటే దీనిని తొక్కెయాలనే ప్రయత్నం జరిగింది తప్పా, ఏరోజు కూడా ప్రమోట్ చేసే ఉద్దేశం లేదు. ఈరోజు పర్యాటక ప్రాంతాల్లో, దేవస్థానాల్లో అదేవిధంగా అటవీ ప్రాంతాల్లో, రకరకాల ప్రాంతాల్లో అవుట్‌లెట్లు పెట్టుకోవడానికి మనం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే ఆ ప్రక్రియ కూడా మొదలైంది. రాబోవు కాలంలో ఈ ఉత్పత్తులు మన దేశంలోనే ఒక ల్యాండ్ మార్క్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గద్వాలలో వీలైనంత త్వరలో విజయ డెయిరీ వస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గతంలో దీన్ని పట్టించుకునే నాథుడే లేక అతలాకుతలమైపోవడం జరిగింది. గత పాలకులు దీనిని ఏ విధంగా ప్రయత్నం చేశారో, మీరు కూడా దీన్ని కూలంకషంగా స్టడీ చేశారు. కానీ రాబోవు కాలం చాలా బ్రహ్మాండంగా ఉంటుంది. ప్రస్తుతం విజయ డెయిరీ తన కాళ్ల మీద తాను నిలబడ్డది.

10.50 ఉ. ఇంతకు ముందు గవర్నమెంటు మీద డిపెండ్ అయ్యేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. తప్పకుండా రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. మన దగ్గర ఇంత మంది పాడి రైతులను పెట్టుకొని పొరుగున ఉన్న కర్ణాటకకు చెందిన కెఎంఎఫ్ లాంటి వాటి మీద, ఇతర ప్రాంతాల మీద డిపెండ్ అవుతున్నాం. ప్రైవేటు డెయిరీలలో కాంపీటిషన్ ఉంటుంది. దాన్ని మించిపోవాలనే ప్రయత్నంలో కొన్ని చర్యలు తీసుకొని ముందుకు పోతున్నాం. రాబోవు కాలంలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి పాడి రైతులను ఆదుకుంటూ, ప్రమోట్ చేసుకుంటూ, మిగిలిన అంశాలను చూసుకుంటూ ముందుకు పోతాం. రాష్ట్రంలో ఉన్నటువంటి పాడి రైతులకు నా విజ్ఞప్తి ఏమంటే మీకు అంత యాంగ్జైటీ అవసరం లేదు. నెల రాగానే వెంటనే డబ్బులు వేసేయాలని అంటున్నారు. ఇది గవర్నమెంటు, ఒకసారి గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైనా చెప్పారంటే అదే చట్టం. అనివార్య కారణాల వల్ల కొంత వెనక ముందు కావచ్చు. గత ఐదు నెలల నుంచి కొవిడ్-19 సమస్యలున్నాయి, కొంత రెవెన్యూ ఇబ్బందులు ఉండొచ్చు. దయచేసి రాష్ట్రంలో ఉన్న పాడి రైతులు విజయ డెయిరీకి పాలు సరఫరా చేయవలసిన అవసరం ఉంటుంది. మేము బంద్ చేస్తే ఎవ్వరూ కూడా ఒక్క రూపాయి ఇవ్వరు. మార్కెట్ కాంపీటిషన్ మార్కెట్ కాబట్టి రాష్ట్ర పాడి రైతులను రిక్వెస్టు చేసేదేమంటే, ఇది గవర్నమెంటు, మన ముఖ్యమంత్రి గారు ఏ మాట చెప్పారో ఆ మాట మీద ముందుకు వెళుతున్నాం. దయచేసి దీన్ని పరిగణనలోకి తీసుకోండి. అంతే కానీ ఒక నెల ఇవ్వకపోతే ప్యానిక్ అయిపోయి ఇబ్బంది పడకండి. ఈరోజు కాకపోతే రేపు వస్తుంది. విజయ డెయిరీ పాల సేకరణ సంవత్సరం పొడవునా చేపడుతుంది. కానీ ప్రైవేటు వాళ్లు ఆ విధంగా తీసుకోరు. అది కూడా పాడి రైతులు పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. మహేశ్వరంలో రూ.248 కోట్లతో మెగా డెయిరీ వస్తోంది. హైజీనిక్ కండిషన్స్‌లో, బ్రహ్మాండమైన టెక్నాలజీతో అక్కడ మేము చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పాడి పరిశ్రమ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పుంతలు తొక్కుకుంటూ ముందుకు పోతున్నాం. దయచేసి ఇది పరిగణనలోకి తీసుకొని అందరూ కూడా సహకరించవలసిన అవసరం ఉంది. ఏ రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసుకునే రెస్పాన్సిబిలిటీ ఈ ప్రభుత్వం మీద ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER :- LAQ No.476 is postponed at the request of the concerned Member.

Q. No. 447(29)

సర్వశ్రీ దుర్గం చిన్నయ్య, నరేందర్ నన్నపునేని, ముఠా గోపాల్, ఎమ్మెల్యేలు :- గౌరవనీయులైన కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) ఆ వివరాలేమిటి?

కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖామంత్రి (శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి) :- అ) అవునండీ .

ఆ) తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 9 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది.

ఇ) i. తీవ్ర ప్రమాద ఉపశమనం

ii. అంగవైకల్య ఉపశమనం

iii. సహజ మరణ ఉపశమనం

iv. అంతిమ యాత్ర ఖర్చులు

v. వివాహ కానుక

vi. ప్రసూతి ప్రయోజనం

vii. ఆసుపత్రి చికిత్స ఉపశమనం

viii. నైపుణ్యాభివృద్ధి

ix. నమోదు కాని కార్మికులకు సహాయం

శ్రీ దుర్గం చిన్నయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా. మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా వచ్చింది. అయితే ఒకటి, రెండు విషయాలు నేను సూటిగా మంత్రిగారిని అడగదలుచుకున్నాను. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలు, గ్రామాలలో భవన నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పట్టణాలలో ఈ భవన

నిర్మాణ కార్మికులందరూ కలిసి ఒక మీటింగు పెట్టుకొని వారి సమస్యల మీద చర్చించుకోవడానికి వారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపడుతున్నారా? భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వపరంగా చేపడుతున్న తొమ్మిది పథకాల గురించి మంత్రిగారు చెప్పారు. అయితే నియోజకవర్గాల వారీగా చదువుకున్న నిరుద్యోగ యువకుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. భవన నిర్మాణమంటే ఒక్క మేస్త్రీ అని కాకుండా పదకొండు రకాల పనులు చేసే మేస్త్రీలు కలిసి బిల్డింగు కడతారు. ఎలక్ట్రిక్ పనులు, ప్లంబింగ్ పనులు, ఫ్లోరింగ్ తదితర పనులు ఉంటాయి. ఈ విధమైన పనులు చేసే వాళ్లందరికీ నియోజకవర్గాల వారీగా స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా మా బెల్లంపల్లి నియోజకవర్గం సింగరేణి ప్రాంతం, అది మొత్తం కోల్ బెల్ట్. ఆ ప్రాంతంలో నిరుద్యోగ యువకులు ఎక్కువ ఉన్నారు కాబట్టి బెల్లంపల్లి పట్టణంలో ఒక మంచి స్కిల్ డెవలప్‌మెంటు సెంటరును ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం, 1996 ద్వారా కార్మికుల భద్రత, ఆరోగ్యం మరియు వారి సంక్షేమం కోసం పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈరోజు వరకు 9,15,287 భవన కార్మికులు రిజిస్టర్ అయిన యాక్టివ్ మెంబర్స్. తొమ్మిది సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటి వరకు 1512 కోట్ల 85 లక్షల 10 వేల 821 రూపాయలను భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు, అంతేకాకుండా వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భవన కార్మికుల క్షేమం కోసం మన ముఖ్యమంత్రి గారు యాక్సిడెంటల్ మరణాలకు ఇస్తున్న రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.6 లక్షలకు పెంచడం జరిగింది. అలాగే అంగవైకల్యం కలిగితే రూ.2 లక్షల పరిహారాన్ని రూ.5 లక్షల వరకు, సహజ మరణం చెందితే రూ.30 వేల నుండి రూ.60 వేలకు, అంత్యక్రియల కొరకు రూ.5 వేల నుండి రూ.30 వేలకు, వివాహ కానుకగా మరియు ప్రసూతి సహాయానికి రూ.5 వేల నుండి రూ.30 వేలకు పెంచడమైనది.

ఇప్పటి వరకు 2203 మంది కార్మికులు ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున రూ.115కోట్ల 75 లక్షల 43 వేల 382 రూపాయల లబ్ధి చేకూర్చడం జరిగింది. ఇప్పటి వరకు 16,276 మంది కార్మికులు సహజ మరణం చెందారు. వారి కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున 108కోట్ల, 28 లక్షల 62 వేల 030 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

అలాగే రిజిస్టర్ అయినా కాకున్నా 16,780 మంది కార్మికులు మరణిస్తే వారి అంత్యక్రియల నిమిత్తం రూ.30 వేల చొప్పున 37 కోట్ల 44 లక్షల 98 వేల 88 మందికి ఇవ్వడం జరిగింది. 365 మంది అంగవైకల్యం పొందిన కార్మికులకు 4 కోట్ల 97 లక్షల 64 వేల 311 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వివాహ నగదు కానుక క్రింద 15,742 మంది ఆడ బిడ్డలకు 37 కోట్ల 94 లక్షల 93 వేల 524 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ప్రసూతి సహాయం క్రింద 41,395 మంది ఆడ బిడ్డలైన కార్మిక సోదరీమణులకు 104 కోట్ల 12 లక్షల 28 వేల 132 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. 1874 మంది కార్మికులకు ప్రమాదం లేదా అనారోగ్యం వల్ల వైద్య సహాయం నిమిత్తం ఒక కోటి 28 లక్షల 31 వేల 624 రూపాయలను ఖర్చు చేయడమైంది.

అంతేగాకుండా కార్మికులలో నైపుణ్యాన్ని పెంచడానికి 15 రోజుల శిక్షణ నిమిత్తం 29,139 మంది కార్మికులకు మరియు వారిపై ఆధారపడిన 1212 మంది కుటుంబ సభ్యుల శిక్షణ కోసం 22 కోట్ల 67 లక్షల 64వేల 579 రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. రిజిస్టర్ కాని కార్మికులకు కూడా ఆర్థిక సహాయం క్రింద 83 లక్షల 52 వేల 700 రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఇందులో సభ్యులు కాదలచిన వారు భవన నిర్మాణ కార్మికులు అయి ఉండాలి. ఒక సంవత్సరంలో 90 రోజులకు తక్కువ కాకుండా భవన నిర్మాణ రంగంలో పని చేసి ఉండాలి మరియు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులు.
అధ్యక్షా, మీ-సేవ ద్వారా మొట్టమొదట ఒకేసారి రూ.110 చెల్లించి రిజిస్టర్ చేసుకున్నట్లయితే ఐదు సంవత్సరాలు ఈ పథకాలు వర్తిస్తాయి. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు రూ.60 చెల్లిస్తే మరో ఐదు సంవత్సరాల వరకు ఆ ఫలాలను అందుకోవచ్చు.
అధ్యక్షా, ఈ సభా వేదికగా మరొక్కసారి ప్రజా ప్రతినిధులు వారి వారి నియోజకవర్గాలలో అర్హులైన భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్‌పై దృష్టి సారించాలని కోరుతున్నాను.
అధ్యక్షా, లాక్‌డౌన్ సమయంలో భవన నిర్మాణ కార్మికులకు రూ.1500 లతోబాటు 12 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల కోసం ఎమ్మెల్యే

గారు అడిగిన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం విషయాన్ని పరిశీలిస్తున్నాం. అలాగే నైపుణ్యా అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు గురించి పరిశీలిస్తున్నాం.

Q.No.393(30)

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీ, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల వద్ద పర్యాటకాభివృద్ధి కోసం ఏదైనా ప్రణాళిక ఉందా;

ఆ) నర్సంపేట నియోజకవర్గంలోని ఉన్న ప్రపంచంలోనే చెప్పుకోదగ్గ చెరువు పర్యాటకాభివృద్ధి కోసం ఏదైనా నిర్దిష్ట ప్రణాళిక ఉందా;

ఇ) పాకాలలో జింకల పార్కును పునరుద్ధరించేందుకు ఏదైనా ప్రణాళిక ఉందా;

ఈ) అయితే అ వివరాలేమిటి?

మద్య నిషేధం, ఆబ్కారీ, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్) :- అ) అవునండీ I. ఎ. మేడిగడ్డ బి. కన్నేపల్లి (లక్ష్మీ పంప్‌హౌస్) సి. కన్నేపల్లి నుంచి అన్నారం వరకు అన్నారం నీటి కాలువ డి. అన్నారం బ్యారేజి

II. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేరు రిజర్వాయర్‌లో ఒక క్రూయిజ్ బోటు (100 కెపాసిటీ), ఒక డీలక్స్ బోటు మరియు ఒక స్పీడ్ బోటును తెలంగాణ పర్యాటక శాఖ ప్రతిపాదించింది.

రాజన్న సిరిసిల్ల జిల్లా మధ్య మానేరు రిజర్వాయర్‌లో, దాని చుట్టు ప్రక్కల అభివృద్ధి చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. డిజైన్లు, డ్రాయింగులను రూపొందించడ మవుతున్నది.

ఆ) లేదండీ. అంతేగాక రాష్ట్రం అంతటా అన్ని చెరువులు మరియు చారిత్రాత్మక కట్టడాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ పర్యాటక శాఖ యోచిస్తోంది. ప్రణాళికలను రూపొందించ డమవుతున్నది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, 2020 21 బడ్జెటులో పర్యాటక రంగం అభివృద్ధి కోసం రూ.250 కోట్ల బడ్జెటును కూడా కేటాయించడం జరిగింది. ఈ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అనేక రిజర్వాయర్లు అన్నారం, మేడిగడ్డ, లక్ష్మీ పంపుహౌస్, మిడ్ మానేరు వరకు ప్రస్తుతం ఉన్నటువంటి ప్రతి రిజర్వాయరు దగ్గర బ్రహ్మాండమైన టూరిజం ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన డైరెక్షన్స్ ప్రకారం ప్రపోజల్స్ తయారు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి సంబంధించిన ప్రపోజల్స్ ప్రారంభ దశలో ఉన్నాయి.

11.00 ఉ. మిడ్‌మానేరు దగ్గర కూడా తొందరలోనే బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఇవే కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టు ఇటు పాలమూరురంగారెడ్డి ద్వారా ఏర్పడిన కర్వెన రిజర్వాయరు కావచ్చు, వట్టెం, ఉద్దండపూర్ వంటి రిజర్వాయర్ల దగ్గర కూడా ఇప్పుడే పనులు ప్రారంభమయ్యాయి. అక్కడ టూరిజం ఎలా అభివృద్ధి చేయాలనేది ప్లాన్ చేస్తున్నాము.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సరస్సులు, చారిత్రాత్మక కట్టడాలు వంటి వాటన్నింటిని కలిపి ఒక సర్క్యూట్ మాదిరిగా ఏర్పాటుచేసి దానికి ప్రపోజల్ తయారు చేయాలని ఆదేశించడం జరిగింది. గత అయిదు సంవత్సరాల వ్యవధిలో అద్భుతమైన చారిత్రాత్మకమైన కట్టడాలు వంటివన్నీ కలిపి టూరిజం స్పాట్‌గా ఏర్పాటుచేసి వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, శ్రీశైలం వంటి అనేక ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేస్తున్నాము. గౌరవ సభ్యులు అడిగిన ప్రకారం వారి నియోజకవర్గం స్వర్గీయ పి.వి. నరసింహారావు గారి జన్మ స్థలం కాబట్టి లకినేపల్లి గ్రామానికి నేను వెళ్లి వచ్చాను. ఆ ప్రాంతాన్ని కూడా టూరిజం స్పాట్‌గా చేస్తున్నాము. ఎన్నో అద్భుతమైన చారిత్రాత్మక కట్టడాలు, సరస్సులు, ప్రకృతి ఇస్తున్న సౌందర్య దృశ్యాలు, అడవులు, జలపాతాల వంటివన్నీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు ప్రజలకు తెలియజేయలేదు. కాబట్టి వాటన్నింటిని భవిష్యతులో కచ్చితంగా ప్రతి సరస్సును, ప్రతి నదీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారికి ఉన్నది.

అదే విధంగా యాదాద్రి దగ్గర కూడా ఒక పెద్ద సరస్సును 80 ఎకరాల భూమిలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. భవిష్యత్తులో తెలంగాణ ప్రాంతంలో ప్రతి రిజర్వాయర్‌ను కూడా బ్రహ్మాండమైన టూరిజం స్పాట్‌గా చేసి భవిష్యత్తులో తెలంగాణ ప్రాంతం వాళ్ల ఇతర దేశాలకు గానీ ఇతర ప్రాంతాలకు గానీ వెళ్లనవసరం లేకుండా ఇక్కడనే వాళ్ల చూడలేనన్ని టూరిజం స్పాట్‌లు ఏర్పాటు చేయడంతోబాటు సమయం ఉంటే హైదరాబాదు పరిసర ప్రాంతాలలో ఉన్న గండిపేట, హిమాయత్‌సాగర్ వంటి

రిజర్వాయర్లను కూడా టూరిజం స్పాట్లుగా మార్చాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు కూడా HMDA మరియు TOURISMËనం కలిపి జాయింటుగా ప్రణాళికలు తయారుచేయాలని ఆదేశించిన విధంగా చేస్తున్నాము. భవిష్యత్తులో కచ్చితంగా పిపిపి మోడల్‌లో కొన్ని, కొన్ని నేరుగా ప్రభుత్వంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. వీలైనంత తొందరలో సభ్యులకు కూడా అవి అందజేస్తాము.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, మా నర్సంపేట నియోజకవర్గ పర్యాటక అభివృద్ధి గురించి వచ్చిన ప్రత్యేక క్వశ్చన్‌కు నాకు అనుమతినిచ్చినందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా టూరిజం శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు కొన్ని విషయాలను తెలియపర్చారు. గతంలో యాభై సంవత్సరాల క్రితమే టూరిజం ప్రత్యేకమైన స్పాట్‌గా పాకాల ప్రాంతం వృద్ధిలోకి వచ్చింది. అనేక సౌకర్యాలతో ఆనాడు పాకాల అభయారణ్యాన్ని చూడాలనే లక్ష్యంతో దేశ, విదేశాల నుంచి చాలా మంది పర్యాటకులు వచ్చిన పరిస్థితులు పూర్వం ఉండేవి. ఇటీవలి కాలంలో అది నిర్లక్ష్యానికి గురి కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే హరిత హోటల్ అభివృద్ధి గానీ బోటింగ్ కోసం రూ.4 కోట్లతో అభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇటీవలి కాలంలో కొత్తగా అది వైల్డ్‌లైఫ్ శాంక్చురీలో ఉన్నందున ఫారెస్టు శాఖ నిర్వహించే వివిధ రకాల పర్యాటకపరమైన ఫెసిలిటీస్ కొన్ని కల్పించడం జరిగింది. అదే విధంగా టూరిజం శాఖ వారు అక్కడ నేరుగా అభివృద్ధి చేయాలని అడిగితే అది బర్డ్ శాంక్చురీలో ఉన్నందున రెండు డిపార్టుమెంట్ల కో ఆర్డినేషన్‌తో చేస్తేనే అది కంటికి కనబడే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. దయచేసి మీద్వారా నేను కోరేదేమంటే పి.వి.నరసింహారావు గారి బర్త్‌ప్లేస్ కూడా లకినేపల్లి కాబట్టి దానిని కూడా టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఇటీవలే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సభలో ప్రకటించారు. కాబట్టి పి.వి.నరిసింహ్మారావు గారి బర్త్ ప్లేస్ అయిన లకినేపల్లి గానీ మాదన్నపేట మినీ ట్యాంక్‌బండ్ గానీ పాకాల పర్యాటక అభివృద్ధితోబాటు పాకాలలోని గూడూరు మండంలో ఉన్న పాండవుల గుట్టను అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నదని శంకర్ నాయక్‌గారు కూడా అడుగుతున్నారు. బోగతా జలపాతంతోబాటు నయాగరాను తలపించే విధంగా పాండవుల గుట్టను అభివృద్ధి చేసినట్లైతే బ్రహ్మాండంగా ఉంటుంది. కాబట్టి దీనిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరుతూ గతంలో డీర్ రెస్క్యూ సెంటర్ ఉండేది. దానిని మరలా ఏర్పాటు చేయడంతోబాటు ప్రపంచ మంచినీటి సరస్సులలో ఎనిమిది మంచినీటి సరస్సులను గుర్తించిన విషయం తెలియనిది కాదు. ఎనిమిదింట్లో ఒకటి జమ్మూ కశ్మీర్‌లో ఉన్నది. ఆ తరువాత పాకాల మాత్రమే స్వచ్ఛమైన నీటితో నిండుకుండలా ఉండే పాకాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసే ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించాలని మరొక్కసారి మీద్వారా పర్యాటక శాఖ మంత్రి గారిని కోరుతూ మరీ ముఖ్యంగా ఒక ప్రత్యేక పరిస్థితిలో గోదావరి నీళ్లను మొట్టమొదటిసారి క్రిష్ణా బేసిన్ మీద ఉండే పాకాలకు తీసుకొచ్చే ప్రాజెక్టును గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి ప్రభుత్వమిచ్చింది, అది పూర్తయింది. రేపో, మాపో దానిని ప్రారంభించుకుంటున్నాము. అక్కడ ఒక ప్రత్యేకమైన అద్భుతమైన సీన్ ఉంటుంది. ఎందుకంటే తమరు కూడా పాకాలకు వచ్చి స్వయంగా చూశారు. క్రిష్ణా బేసిన్ ప్రారంభంలో ఉన్న ప్రారంభ సరస్సు పాకాల సరస్సు. పాకాల సరస్సుకు గోదావరిపై నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా పాకాలను నింపే ప్రాజెక్టు కూడా పూర్తయింది. గోదావరి, క్రిష్ణా నది అనుసంధానమైనటువంటి అత్యంత అద్భుతమైన సీన్ మనకు పాకాలలో కనువిందు చేసే అవకాశం కొద్ది మాసాలలో ఉన్నందున పర్యాటక కేంద్రంగా ఈ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతనివ్వాలని వరంగల్, లకినేపల్లి, పాకాల, పాండవుల గుట్టలతోబాటుగా లక్నవరం, మేడారం గ్రామ సర్క్యూట్‌లో చేర్చాలని మీద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, ఆల్‌రెడీ గౌరవ సభ్యులు అడిగిన పాకాల సరస్సు దగ్గర కొద్ది నిధులు ఖర్చుచేసి అభివృద్ధి చేయడం జరిగింది. కచ్చితంగా మళ్లీ ఒకసారి అక్కడికి వెళ్లి వాటిని పరిశీలించి భవిష్యత్తులో బ్రహ్మాండమైన టూరిజం స్పాట్‌గా మారుస్తాము. మొన్న లకినేపల్లి వెళ్లినప్పుడు సుదర్శన్‌రెడ్డి గారు అడుగుతారని అనుకున్నాను. వారు గుర్తుచేసి ఉంటే కచ్చితంగా పాకాలకు వెళ్లి వచ్చేవాడిని. అయినా మళ్లీ వరంగల్ వెళ్లినప్పుడు సుదర్శన్‌రెడ్డి గారి వెంబడి వెళ్లి కచ్చితంగా చేస్తాము. లకినేపల్లి గ్రామంలోని పి.వి.నరసింహారావు గారి ఇంటి విషయంలో అలా జాగ్రత్తలు తీసుకొని ఆ ఇంటి యజమానులతో మాట్లాడి కొంత స్థలాన్ని వారు ఇప్పించడం జరిగింది. ఇంకొక అర ఎకరం స్థలం ఇచ్చినట్లైతే పి.వి.నరసింహారావు గారి జ్ఞాపకార్థం ఆడిటోరియంను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

ఇంకొకటి పాండవుల గుట్ట గురించి కూడా గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఆల్‌రెడీ అక్కడ కూడా ప్రభుత్వం నుంచి నిధులు ఖర్చు చేశాం, పర్యాటకులు కూడా బ్రహ్మాండంగా వస్తున్నారు. ఇంకా చాలా అభివృద్ధి చేయాల్సి ఉన్నది. తప్పకుండా చేస్తాము. అవే

కాకుండా భద్రకాళి గుడి, కాళోజీ క్షేత్రం దగ్గర కూడా రూ.20 కోట్లతో ఆడిటోరియాన్ని ఏర్పాటు చేస్తాము. ఇవే కాకుండా రామప్ప ద్వీపంలో కావచ్చు, కిన్నెరసాని అభయారణ్యం కావచ్చు కొత్తగూడెం బడ్జెట్ హోటల్ కావచ్చు వరంగల్ పరిసర ప్రాంతాలలో మంచి టూరిజం సర్క్యూట్‌ని ఏర్పాటు చేస్తాము. ఇవే కాకుండా ఇంకా అనేక ప్రాంతాలలో అంటే సమ్మక్క, సారక్క, మేడారం వంటి రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ అక్కడ పర్మినెంట్ స్ట్రక్చర్స్ లేవు, భక్తుల సౌకర్యార్థం స్నానాలు చేయడానికి కూడా పర్మినెంట్ గదులు లేని పరిస్థితి ఉండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు ఆ పరిసర ప్రాంతాలలో అనేక రకాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా గెస్ట్ హౌస్‌లు, హోటల్స్ కట్టడమే కాకుండా ఒక మంచి టూరిజం సర్క్యూట్‌ను కూడా ఏర్పాటుచేసి టూరిజం బస్సులను కూడా మేం పంపుతున్నాము. భవిష్యత్తులో కచ్చితంగా వరంగల్ జిల్లానే ఒక ప్రధాన కేంద్రంగా బ్రహ్మాండమైన టూరిజాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు మాకు ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. హైదరాబాదు తరువాత వరంగల్, ఆదిలాబాదు, మహబూబ్‌నగర్‌లను ఒక బెస్ట్ టూరిజం సర్క్యూట్‌గా చేస్తాము. యాదాద్రి టెంపుల్ దగ్గర కూడా టూరిజాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అక్కడ ఉండే విప్ గారు కూడా గతంలో ముఖ్యమంత్రి గారిని కోరితే 80 ఎకరాల భూమిని కూడా కేటాయించడం జరిగింది. ఎక్కడికక్కడ దాదాపు అయిదారు సర్క్యూట్లను ఏర్పాటుచేసి ఇతర దేశాల నుంచి వచ్చే వారు కూడా తెలంగాణలో బ్రహ్మాండమైన టూరిజం ఉంది, దానివల్ల ఉపాధి అవకాశాలు కలుగడమే కాకుండా భవిష్యత్తులో తెలంగాణ ఖ్యాతి ప్రపంచ స్థాయికి వెళ్లే అవకాశమున్నది. కచ్చితంగా భవిష్యత్తులో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రి గారు మరొక దానిమీద దృష్టి పెడతారంటే కచ్చితంగా టూరిజం శాఖపైన దృష్టి పెట్టి ఈ నదులు, సరస్సులపైన అద్భుతమైన దృశ్యాలను ఏర్పాటు చేస్తాము. గతంలో చీఫ్ విప్ గారు కూడా వారి ప్రాంతానికి సంబంధించి కొన్ని అడిగితే మేం వెళ్లి చూసి వచ్చాము. మళ్లీ వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని చేస్తాము.

11.10 ఉ. త్వరలోనే దానిమీద కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని మూడు, నాలుగు సంవత్సరాల్లోనే పర్యాటక శాఖలో ఒక ప్రత్యేక ఆకర్షణ వచ్చేట్లుగా చేస్తాం. మంచిగా అభివృద్ధి అవుతున్న సందర్భంలోనే ఈ కరోనా వచ్చిన మూలానా ఉత్తమమైనటువంటి అభివృద్ధి ఆగిపోయింది. మలేషియా, సింగపూర్ లాంటి చిన్న, చిన్న దేశాల్లో ఏమీ లేకపోయినప్పటికీ కృత్రిమంగా కల్పించుకొని బ్రతుకుతున్నాయి. కానీ, ఇక్కడ అద్భుతమైనటువంటి, భగవంతుడు ఇచ్చినటువంటి అనేక రకాల నదులు, సరస్సులు, అడవులు ఉన్నాయి. కాబట్టి, భవిష్యత్తులో ఖచ్చితంగా ఆ దేశాలకు పోటీగా తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే దిశగా ఆలోచన ఉంది. ఖచ్చితంగా అది చేస్తాం.

అలాగే మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి కూడా కొద్దిగా చెప్పాలి. అక్కడ ఉన్నటువంటి కరివెన రిజర్వాయర్ కావచ్చు, పట్టెం కావచ్చు, ఉద్దండపూర్ వంటి రిజర్వాయర్లు పూర్తయ్యే లోపల ఆయా ప్రాంతాల్లో కూడా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కొరకు ప్రణాళిక చేస్తాం. అదేవిధంగా హైదరాబాద్ ప్రక్కనే 350 ఎకరాల్లో ఉన్నటువంటి అనంతగిరి హిల్స్ ప్రాంతాలని కూడా పర్యటించి వచ్చాం. అక్కడ కూడా ఎలా అభివృద్ధి చేయవచ్చు అని పరిశీలిస్తున్నాం. బెంగుళూరు, వైజాగ్ లాంటి ప్రాంతాల్లో జిందాల్ కంపెనీ ఎలా అయితే అభివృద్ధి చేసిందో దానికంటే అద్భుతంగా చేయాలనే ప్రతిపాదన ఉంది. కాబట్టి, గౌరవ సభ్యులు అందజేసినటువంటి ప్రతిపాదనలన్నింటినీ తీసుకొని పిపిపి మోడల్లో కొన్ని, ప్రభుత్వపరంగా కొన్ని చేస్తాం.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్ :- శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చినటువంటి రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోవడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడం అయినది. ఇప్పుడు జీరో అవర్. మనకు ఉన్న సమయం కేవలం 20 నిమిషాలు మాత్రమే. గౌరవ సభ్యులు వారి, వారి ప్రశ్నలను సూటిగా అడగండి.

జీరో అవర్

శ్రీ జోగు రామన్న :- అధ్యక్షా, కొత్తగా ఏర్పడినటువంటి ఆదిలాబాద్ జిల్లాలో 4.85లక్షల ఎకరాల భూమి సాగులో ఉంటే, అందులో దాదాపు 3.95లక్షల ఎకరాల్లో పత్తి పంట పండించడం జరుగుతోంది. కాబట్టి, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే పత్తి పంటకు అనేక రకాల ఆటంకం కలిగించేటువంటి చీడ పురుగులు, వ్యాధుల వల్ల అలాగే సకీంఫేస్, పింక్‌బౌల్ వంటి వ్యాధుల ద్వారా రైతులకు వచ్చేటువంటి ఈల్డింగ్ దెబ్బతింటుంది. కాబట్టి, ఇంత పెద్ద ఏరియాలో పత్తి పండిస్తున్నప్పుడు పరిశోధన కేంద్రం ఉంటే తద్వారా అన్ని రకాల

శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు ఇస్తే మంచి దిగుబడి వచ్చి రైతుల బ్రతుకులు బాగు పడతాయని తెలియజేస్తున్నాను. కాబట్టి, తప్పకుండా ఆదిలాబాద్ కేంద్రంలో పత్తి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తమరి ద్వారా వ్యవసాయ మంత్రివర్యులను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ జోగు రామన్న గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి :- అధ్యక్షా, మాది జనగాం, చిన్న టౌన్ అయినప్పటికీ ఇక్కడికి మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలనుండి వారి, వారి వ్యాపార వ్యవహారాల కొరకు వచ్చి పోతుంటారు. మొన్నటిసారి మా దగ్గర ఏర్పాటు చేసుకున్న బహిరంగ సభకు గౌరవ ముఖ్యమంత్రి గారు రావడం జరిగింది. మా టౌన్‌లో జిల్లా స్థాయి మాతా, శిశు సంక్షేమ ఆసుపత్రి ఉంది. టౌన్ మధ్యలో స్థలం ఉండడం వల్ల వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల మరియు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు బహిరంగ సభలో చెప్పడం జరిగింది. ఒకవేళ నిర్మాణానికి, మెయింటనెన్స్ చేయడానికి ప్రభుత్వానికి ఏదైనా ఆర్థికంగా ఇబ్బంది ఉంటే ప్రైవేట్ యాజమాన్యం నిర్మాణం చేసి మెయింటనెన్స్ చేయడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి, మా పట్టణానికి వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, పరిశీలిస్తాం.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں لاک ڈاؤن سے پہلے ہزاروں کی تعداد میں سفید راشن کارڈس کو منسوخ کر دیا گیا۔ جس وقت لاک ڈاؤن نافذ کیا گیا، اس وقت جب لوگ اپنے راشن کارڈس لے کر راشن کی دکانوں کو گئے تو وہاں پر ان کو بتایا گیا کہ آپ کے راشن کارڈس کو منسوخ کر دیا گیا ہے۔ جتنے بھی سفید راشن کارڈس کو منسوخ کیا گیا، ان تمام کارڈس کو بحال کرنے کی ضرورت ہے۔ سفید راشن کارڈس کی منسوخی کی وجہ سے غریب عوام کو آروگیا سری اسکیم کی سہولت سے محروم ہونا پڑ رہا ہے۔ نئے سفید راشن کارڈس کی اجرائی کے سلسلہ میں تین، چار سال پہلے انکوائری ہونے کے باوجود آج تک ان کارڈس کی اجرائی عمل میں نہیں لائی گئی ہے۔ سفید راشن کارڈس کے علاوہ دیگر راشن کارڈس بھی جاری کئے جانے کی ضرورت ہے۔ نئے راشن کارڈس بن جائیں تو غریب عوام کا بہت فائدہ ہو سکتا ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ టి. ప్రకాష్ గౌడ్ :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో రెండు జూనియర్ కళాశాలలున్నాయి. అందులో ఇంచుమించు వెయ్యిమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కావున మాకు ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మొన్ననే కొత్తగా గండిపేట మున్సిపాలిటీ అయింది. అక్కడ కూడా ఒక జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతున్నాను. డిగ్రీ కళాశాల కొరకు కొన్ని రూములు కూడా నిర్మాణం చేసి ఉన్నాయి. అందులో ఇంకొద్దిగా మిగిలిన పనులు చేసి అక్కడ డిగ్రీ కళాశాలకు మంజూరు చేస్తే విద్యార్థులకు మంచి సౌకర్యం కలిగించినవారిమి అవుతాము. కావున వెంటనే డిగ్రీ కళాశాలకు మంజూరు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ టి.ప్రకాశ్ గౌడ్ గారు తన నియోజకవర్గంలో జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల మంజూరు విషయాన్ని ప్రస్తావించారు. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి అజ్మీరా రేఖ :- అధ్యక్షా, లక్ష్మీపూర్ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్ట్ కావాలని నా కడెం ప్రజలు గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. దానివల్ల లక్ష్మీపూర్, కల్లెడ, నవాబ్‌పేట్, ఆకొండపేట్ రైతులకు న్యాయం చేసినట్లు అవుతుంది. కాబట్టి, లక్ష్మీపూర్ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి అజ్మీరా రేఖ గారు తన నియోజకవర్గంలోని లక్ష్మీపూర్ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ జి. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖామాత్యులు కె. తారక రామారావు గారు రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి చెందాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. బాసరలో 800 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ రైల్వే లైన్, గోదావరి నీరు, విద్యుత్తు సౌకర్యాలన్నీ ఉన్నాయి. అందులో భాగంగానే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని గత రెండు మాసాల క్రితం గౌరవ కెటిఆర్ గారిని కలవడం జరిగింది. వెంటనే వారు మా జిల్లా కలెక్టర్ గారిని ఫీజిబిలిటీ రిపోర్ట్ కోరడం జరిగింది. దాంతో మా కలెక్టర్

గారు ఫీజిబిలిటీ రిపోర్ట్ కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాబట్టి, వెంటనే అక్కడ food processing centers, rice mills and cotton related industries ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- గౌరవనీయులు ముథోల్ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గారు బాసర ప్రాంతంలో పారిశ్రామికీకరణ గురించి ఏదైతే అడిగారో దానిని నోట్ చేసుకోవడం జరిగింది, పరిశీలిస్తాం.

శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ :- అధ్యక్షా, దశాబ్దాల క్రితం నాగార్జునసాగర్ మీద నిర్మించినటువంటి లెఫ్ట్ కెనాల్ మా కోదాడ నియోజకవర్గం గుండా వెళుతోంది. ఆ లెఫ్ట్ కెనాల్ ద్వారా వస్తున్నటువంటి ముత్యాల బ్రాంచ్ కెనాల్ మా నియోజకవర్గంలో 19కిలోమీటర్లు ప్రయాణించడంతోపాటు 20వేల ఎకరాల సాగు కొరకు నిర్మించిన ఆ కెనాల్ ఈరోజు 60వేల ఎకరాలకు నీరందిస్తోంది. ఆ కెనాల్ ఎప్పుడో దశాబ్దాల క్రితం నిర్మించడం వల్ల మెయింటనెన్స్ లేక అక్కడక్కడా ఎస్కేప్‌లు గానీ, షట్టర్స్ గానీ ఇబ్బంది పడి పగిలిపోయే ప్రమాదం ఉంది. దానివల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. ఆర్కే మేజర్ మరియు కొత్తగూడెం మేజర్ అని రెండు మేజర్‌లున్నాయి. వాటితో దీనిని కొద్దిగా ఆధునీకీకరిస్తే అక్కడ ఉన్న రైతులకు ముఖ్యంగా లాభం జరుగుతుంది. ఇంకోవైపుకి ఎస్ఆర్ఎస్‌పి నుండి నీళ్లు వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎస్ఆర్ఎస్‌పికి నీళ్లు ఇవ్వడం ద్వారా మా కోదాడ నియోజకవర్గంలోని చివరి భూములకు కూడా గత రెండు పంటలకి నీరు అందింది. ఇప్పుడు ఎక్కువ నీరు రావడం వల్ల, కాలువలకు సరిగ్గా లైనింగ్ లేకపోవడం మూలానా వచ్చిన నీరు వరద పొలాల్లోకి అటూ, ఇటూ పోయి కొంత నీరు వృథా అవుతోంది. కాబట్టి, ఆ నీరు చెరువులకు చేరుకునే విధంగా కాలువలకు లైనింగ్ పనులు కూడా చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు మల్లయ్య యాదవ్ గారు తన నియోజకవర్గంలోని నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించిన ముత్యాల బ్రాంచ్ కెనాల్, అట్లాగే ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌కు సంబంధించిన లైనింగ్ పనుల విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది.

11.20 ఉ. **శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్** :- అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజి నెం.9. ఇందులో మూలవాగు ప్రాజెక్టుని రిజర్వాయర్‌గా చేయడం గురించి గతంలో నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి, విజ్ఞప్తి చేశాను. అది టెయిల్ ఎండ్ ఏరియా. కెనాల్స్‌గాని, చెరువులుగాని ఏమీ లేవక్కడ. దయచేసి మూలవాగు ప్రాజెక్టు ప్యాకేజీ నెం.9 నుండి బాచుపల్లి, చిమన్‌పల్లి, పందిమడుగు, తదితర గ్రామాలకు లిఫ్ట్ ఏర్పాటు చేసి, నీళ్లు అందిస్తే బాగుంటుందని నా కోరిక. ఇఎన్‌సి మురళీధర్‌రావుగారు కూడా దాని ఎస్టిమేషన్, ఫీజిబిలిటీ రిపోర్టు కూడా తెప్పించుకున్నారు. డబ్బు కూడా కొంత ఉందని నాకు తెలిసింది. గౌరవ కేటిఆర్‌గారు ఒక మాట చెబితే పనులు మొదలవుతాయి. ఇది మా గ్రామ ప్రజల యొక్క విజ్ఞప్తి కాబట్టి దయచేసి కొంత వివరంగా మంత్రిగారు చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ పెద్దలు బాజిరెడ్డి గోవర్ధన్‌గారు ప్యాకేజీ 9 నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వారి నియోజకవర్గంలోని చిమన్‌పల్లి, బాచుపల్లి ఇంకా ఇతర రెండు గ్రామాలకు సంబంధించి సాగునీరు అందించాలని కోరారు. తప్పకుండా సానుకూలంగా పరిశీలించి, పరిష్కరిస్తామని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి :- అధ్యక్షా, జిల్లా హెడ్‌క్వార్టరు సంగారెడ్డిలో డంప్ యార్డు లేదు. అందుకని నేను మున్సిపల్ శాఖ మంత్రిగారిని కోరేది ఏమిటంటే అక్కడ డంప్ యార్డు లేక నాలుగు సంవత్సరాలు అవుతున్నది. జిల్లా కలెక్టరు, ఆర్డీవో, మున్సిపల్ కమీషనర్‌గారు చాలా ప్రయత్నాలు చేశారు. కాని అవసరమైన భూమి దొరకడం లేదు. అసైన్డ్‌గాని, ప్రభుత్వ భూములుగాని దొరకడం లేదు. ఆ చుట్టుపక్కల ఎస్టీ కాలనీలు, లంబాడీ తండాలు ఉండడం వలన, ప్రజల నుండి అభ్యంతరాలు వస్తున్నాయి. కాబట్టి ఒక ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి, అక్కడ డంప్ యార్డుని ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తూర్పు జయప్రకాష్‌రెడ్డిగారు సంగారెడ్డి మున్సిపాలిటి యొక్క డంప్ యార్డు సమస్య గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము. తప్పకుండా సానుకూలంగా పరిష్కరిస్తాము.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA, MALAKPET CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ جاننا چاہتا ہوں کہ سیف سٹی پراجیکٹ کے تحت ایم ایچ اے کے ذریعہ اب تک کتنا فنڈ خرچ کیا گیا ہے؟ جیسا کہ پہلے بھی بتایا گیا تھا کہ پرانے شہر میں ایک بھروسہ سنٹر قائم کیا جائے گا۔ جس کے لئے مرکزی حکومت سے فنڈس آئیں گے۔ اس سنٹر کے قائم کئے جانے سے وہاں پر خواتین کے مختلف مسائل کی یکسوئی اور ان کے روزگار کے لئے بہت زیادہ سہولت ہوگی۔ اس سے پہلے بھی یہ تجویز رکھی گئی تھی اور وعدہ کیا گیا تھا کہ پرانے شہر میں ایک بھروسہ سنٹر قائم کیا جائے گا۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ جلد سے جلد اس کے فنڈس جاری کرکے ایم

اتی اے کے ذریعہ پرانے شہر میں بھروسہ سنٹر قائم کیا جائے تاکہ وہاں کے امن وضبط کے جو مسائل اور خواتین و اطفال کے حقوق کے جو مسائل ہیں، ان کی یکسوئی ہوسکے۔ میں آپ کے ذریعہ ایک بار پھر حکومت سے خاص طور پر یہ کہنا چاہتا ہوں کہ پرانے شہر میں جلد سے جلد بھروسہ سنٹر قائم کیا جائے۔

جناب کے۔ تارکا راما راؤ (JANAB K.TARAKA RAMA RAO): جناب احمد بن عبداللہ بلعلہ صاحب کو میں بھروسہ دلاتا ہوں کہ آپ کے پاس بھروسہ سنٹر جلد سے جلد قائم کیا جائے گا۔

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద మా నియోజకవర్గ పరిధిలో 20, 25 కిలోమీటర్ల మేరకు మూడు పెద్ద కాల్వలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు అక్కడ మూడు లిఫ్టు ఇరిగేషన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అది టెయిల్ ఎండ్ ప్రాంతం. 27 వేల ఎకరాలు నీటి వసతి లేకుండా నిరుపయోగంగా ఉంది. ఈ పనుల కొరకు టెక్నికల్ అప్రూవల్ కూడా లభించింది. ఆర్థిక శాఖకు ఫైలు వెళ్లింది. ఈ లోపు సాధారణ ఎన్నికలు రావడంతో ఆగిపోయింది. ఇటీవల ముఖ్యమంత్రిగారు నల్గొండ వచ్చినప్పుడు గుర్తుచేయడం జరిగింది. దయచేసి ఈ టర్మ్‌లో దానికి క్లియరెన్సు ఇచ్చి, పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారికి చేతులెత్తి నమస్కారాలు తెలియచేస్తూ, విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు భాస్కర్‌రావుగారు తమ నియోజకవర్గంలోని సాగునీటి సమస్యను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము.

శ్రీ యం. భూపాల్ రెడ్డి :- మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు ఏమీ లేకపోవడం మూలంగా రైతులు అతివృష్టి, అనావృష్టివలన నష్టపోయి, వలసలు పోతున్నారు. అయితే మన ముఖ్యమంత్రిగారు రైతుబంధు ప్రవేశపెట్టిన తరువాత వంద కోట్ల రూపాయలు మా నారాయణ్‌ఖేడ్ ప్రాంతానికి రావడం మూలంగా వలస పోయిన రైతులందరూ తిరిగి వాపసు వచ్చి, పంటలు పండించుకుంటున్నారు. అయితే ఆగస్టు నెలలో పడిన అధిక వర్షాల వల్ల పెసర, నిమ్మ మరియు సోయా పంటలు దెబ్బతిని, రైతులు బాగా నష్టపోయారు. పత్తి చేలకు కూడా యాభై శాతం నష్టం జరిగింది. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని మా నారాయణ్‌ఖేడ్ రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు లేకపోవడం వలన ఈ విపత్తు సంభవించింది. మాకు ఒక 8 చెరువులను 2017లో మంజూరు చేయడం కూడా జరిగింది. ఫస్ట్ ఫేజ్ శాంక్షన్ చేశారు. సెకండ్ ఫేజ్‌లో నాలుగు చెరువులకు ప్రతిపాదనలు పంపించాము. వాటిని కూడా మంజూరు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవే కాకుండా, హైడ్రాలిక్ క్లియరెన్సు వచ్చి, మరొక12 చెరువులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా సత్వరమే మంజూరు చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- నారాయణ్‌ఖేడ్ శాసనసభ్యులు గౌరవనీయులు భూపాల్‌రెడ్డిగారు వారి నియోజకవర్గంలోని సాగునీటి సమస్యను మరియు పంట నష్టం గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

శ్రీ రాథోడ్ బాపూరావు :- అధ్యక్షా, మా బోథ్ నియోజకవర్గంలో 9 మండలాలున్నాయి. కొత్తగా సిరికొండ మండలం ఏర్పాటు జరిగింది. అక్కడ చిక్‌మానేరు అనే ప్రాజెక్టు గతంలో నిర్మాణం చేశారు. అందువలన ఆ చుట్టుపక్కల ముప్పై గ్రామాలకు మంచి అవకాశం కలిగి, బాగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తుని మరికొంత పెంచి, గేట్లు ఫిటింగ్ చేస్తే మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. అక్కడ కాలువ నిర్మాణం కొరకు మంజూరు చేసినట్లయితే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను. అలాగే రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షం వలన అక్కడున్న పెద్ద వంతెన కొట్టుకొని పోయింది. అది ఇంద్రవెల్లి మరియు సిరికొండ మండలాలకు వెళ్లే దారి. అప్పటినుండి ఆ వంతెనకు మరమ్మతు లేదు, ఎటువంటి నిర్మాణం కూడా లేదు. కాబట్టి వంతెన నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ బోథ్ శాసనసభ్యులు బాపూరావుగారు తన నియోజకవర్గంలోని రహదారులు వాటి మరమ్మతులకు సంబంధించిన సమస్య లేవనెత్తారు. తప్పకుండా పరిష్కరిస్తాము.

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పిహెచ్‌సికి సంబంధించిన సమస్య ఇది. జనాభా ప్రాతిపదికన కాకుండా, మండల కేంద్రానికి ఒకటి చొప్పున వాంకిడి, కెరమెరి మండలానికి ఒకటి చొప్పున మంజూరు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా తిర్యాని, జైనూరులలో ఉన్న పిహెచ్‌సిలను సిహెచ్‌సిలుగా అప్‌గ్రేడ్ చేశారు. వీటిలో పూర్తి స్థాయి పరికరాలు కల్పించి, సిబ్బందిని కూడా నియమించాలని కోరుతూ, వాటికి నూతన అంబులెన్సులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనకాలజిస్టు, మరియు పిల్లల

డాక్టర్లు లేరు. వెంటనే సదరు పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. అలాగే అక్కడ డయాలసిస్ సెంటరును మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు ఆత్రం సక్కుగారు ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వైద్య వ్యవస్థకు సంబంధించి, దాని అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి కొన్ని అంశాలు కోరారు. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, మా మునుగోడు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఇందులో నారాయణ్‌పూర్, నాంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో ఎస్టీ జనాభా తండాలు ఎక్కువగా ఉండడం వల్ల, కొత్తగా చాలా గ్రామ పంచాయతీలు ఏర్పడినాయి. మొత్తం 159 గ్రామ పంచాయతీల్లో, 55 గ్రామాల్లో ఎక్కడా గ్రామ పంచాయతీలకు భవనాలు లేవు. తమరి ద్వారా పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారి దృష్టికి ఈ సమస్యను తీసుకువస్తున్నాను. రైతు వేదికలకు భవనాలు ఏర్పాటు చేయడం కొరకు స్థలాలను చూస్తున్నారు. గ్రామ పంచాయతీలకు వెళ్లినప్పుడు అక్కడి తండాల ప్రజలు పంచాయతీలకు భవనాలు నిర్మించమని అడుగుతున్నారు. మా నియోజకవర్గంలో మూడవ వంతు, అంటే 55 గ్రామ పంచాయతీలకు భవనాలు లేవు. కాబట్టి మంత్రిగారిని తమరి ద్వారా నేను కోరేది ఏమిటంటే వెంటనే గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు వారి నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో వాటి భవనాల గురించి ప్రశ్నించారు. తప్పకుండా పంచాయతీరాజ్ మంత్రిగారితో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తాము.

శ్రీ కె. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, మా నియోజకవర్గంలో గోదావరి నది ప్రవహిస్తుంటుంది. ఒకసారి గౌరవ ముఖ్యమంత్రిగారే మల్లాపూర్ మండలంలో ఒక చెక్‌డ్యాం నిర్మాణం గురించి నాతో ప్రస్తావించారు. ఆ విధంగా నిర్మించినట్లయితే ఒకవైపు ఖానాపూరు మండలం, మరోవైపు మా నియోజకవర్గం ఉంది కనుక రెండు నియోజకవర్గాలకు మంచి నీటి వసతి లభిస్తుంది. వేసవిలో అక్కడ నీటికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాటిచ్చారు కనుక తమరి ద్వారా ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ కోరుట్ల శాసనసభ్యులు విద్యాసాగర్‌రావు గారు మల్లాపూరు మండలంలో ఒక చెక్‌డ్యాం నిర్మాణానికి సంబంధించి ప్రస్తావించారు. సంబంధిత ఇరిగేషన్ శాఖకు తెలియజేయడం జరుగుతుంది.

11.30 ఉ. **శ్రీ జాజాల సురేందర్** :- అధ్యక్షా, ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా పేద ప్రజలు నివస్తున్న ప్రాంతం. మా ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావడంలేదు. అక్కడ మత్తు మందు ఇచ్చే డాక్టర్లు లేక డెలివరీలు జరగకపోవడం వలన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్ లబ్ధి పొందలేకపోతున్నారు. కాబట్టి, వెను వెంటనే మత్తు మందు ఇచ్చే డాక్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, ఎల్లారెడ్డి శాసనసభ్యులు, గౌరవనీయులు జె. సురేందర్ గారి నియోజకవర్గంలోని ఆసుపత్రిలో డాక్టర్ల కొరత గురించి ప్రశ్నించారు. గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ కె. యాదయ్య :- అధ్యక్షా, చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబ్‌పేట మండలం, వసంత మండలం, ఎగ్మోర్ క్రాస్ రోడ్డు నుండి మెహతాబ్‌గూడ వరకు ఉన్న 21 కిలో మీటర్ల రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. కాంట్రాక్టర్ల లోపమో, ఇంజనీర్ల లోపమో తెలియదు. కానీ, ఆ రోడ్లు వేసిన కొద్ది రోజులకే పాడయిపోయాయి. ఆ రోడ్డులో ప్రతి దినము అనేక మందికి ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరిగిపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఆ రోడ్లను తొందరగా పూర్తి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్యగారి నియోజకవర్గంలో దెబ్బ తిన్న ఆర్ అండ్ బి రోడ్ల గురించి ప్రస్తావించారు. గౌరవ ఆర్ అండ్ బి మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి :- అధ్యక్షా, పెద్దపల్లి నియోజకవర్గానికి ఎస్సారెస్పీ డి-83 మరియు డి-86 కాలువల ద్వారా సాగునీరు అందుతుంది. వాటి మరమ్మత్తులను చేపట్టి పునరుద్ధరిస్తామని గతంలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. సదరు విషయంలో టెండర్లు పిలిచినప్పటికీ పనులు పూర్తి కావడంలేదు. దాని వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ కాలువలో డ్రాప్స్ కూలిపోయి, ఇన్‌స్పెక్షన్ పాస్‌లు ఆక్రమించబడి ఇబ్బందులు ఏర్పడుతున్నదని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డిగారి నియోజకవర్గంలోని సాగునీటి రంగానికి సంబంధించి, కాలువల మరమ్మత్తులకు సంబంధించి ప్రశ్నించారు. తప్పకుండా సంబంధిత శాఖకు తెలియజేస్తాను.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ :- అధ్యక్షా, గిరిజన నియోజకవర్గంలోని నర్సింహులపేట మండల కేంద్రంలో అరవై తండాలు, ఇరవై రెండు గ్రామ పంచాయతీలు, మండల కేంద్రంలో సుమారు ఎనిమిది వేల జనాభా ఉంది. కానీ, అక్కడ పి.హెచ్.సి. లేదు. ప్రస్తుతం కొవిడ్-19 వచ్చింది. ఇంకా ఏమైనా జబ్బులు వస్తే, మైపాడ్‌గానీ, ఖమ్మంగానీ, వరంగల్ గానీ వెళితే తప్ప వైద్య సౌకర్యం లేదు. దయచేసి తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసి అక్కడి ప్రజలకు, గిరిజనులకు వైద్య సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ డోర్నకల్ శాసనసభ్యులు రెడ్యా నాయక్ గారు నర్సింహులపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం గురించి ప్రస్తావించారు. సంబంధిత మంత్రిగారికి, సంబంధిత శాఖకు తెలియజేస్తాము.

శ్రీ బీగాల గణేష్ :- అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఏదైనా వ్యాధులు వస్తే, జిల్లా ఆసుపత్రికి వస్తారు. కొవిడ్-19 విజృంభిస్తున్న పరిస్థితులలో చాలా ప్రాంతాల్లో ర్యాపిడ్ టెస్టులు చేస్తున్నప్పటికీ ఆర్.టి.పి.సి.ఆర్ టెస్ట్ చేయించుకోవాలంటే, శాంపిల్ తీసుకుని హైదరాబాదు నగరానికి పంపిస్తున్నారు. టెస్ట్ రిజల్ట్ రావడానికి మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. ఈలోపు కొంత మందికి ఆరోగ్యం క్షీణిస్తుంది. కాబట్టి, నిజామాబాద్ నగరంలో ఆర్.టి.పి.సి.ఆర్ టెస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా అక్కడ ఏర్పాటు చేసిన ఐసొలేషన్ వార్డులో సిబ్బంది కొరత ఉన్నందున, అక్కడ ఉన్న ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లను, శానిటైజేషన్ సిబ్బందిని ఐసొలేషన్ వార్డుకు పంపిస్తున్నందువలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాబట్టి, కొంత సిబ్బందిని నియమించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు బి. గణేష్‌గారి నియోజకవర్గంలోని ఆసుపత్రికి సంబంధించిన సమస్యను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ బి. కృష్ణ మోహన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో క్రిమటోరియమ్స్ కట్టించడం జరిగింది. గద్వాల జిల్లా పెద్ద ఎత్తున విస్తరించడం వలన అక్కడ క్రిమటోరియమ్స్ సమస్య ఉంది. దానికి మొన్ననే 50 ఎకరాల స్థలం గుర్తించడం జరిగింది. గౌరవ మంత్రిగారు కలెక్టరుగారికి చెప్పి తక్షణమే క్రిమటోరియమ్స్ కోసం భూమిని ఏర్పాటు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు గద్వాల శాసనసభ్యులు బి.కృష్ణమోహన్‌రెడ్డి గారు లేవనెత్తిన క్రిమటోరియమ్స్ సంబంధించిన సమస్య నోట్ చేసుకున్నాము.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :- అధ్యక్షా, గత సంవత్సర కాలంగా అన్ని అర్హతలు కలిగి, ఎంక్వైరి జరిగి అప్రూవ్ అయిన వికలాంగులకు పెన్షన్ మంజూరు కావడంలేదు. అర్హత కలిగిన వికలాంగులు దరఖాస్తులు పెట్టుకున్నారు. అదేవిధంగా విడోలకు సంబంధించి డిఆర్‌డిఏ మరియు ఎమ్‌పిడిఓల ద్వారా ఎంక్వైరి జరిగి లిస్ట్ కూడా అప్‌లోడ్ అయ్యింది. పెన్షన్లు ఆగకూడదనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశయం మరియు సంకల్పం. సహృదయంతో ఆలోచించి వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని తమరి ద్వారా గౌరవనీయులు పంచాయతీరాజ్ శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు సండ్ర వెంకట వీరయ్య గారు పెండింగ్ పెన్షన్ల విషయం ఏదైతే ప్రస్తావించారో నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے کہنا چاہتا ہوں کہ آج شہر حیدرآباد میں پانی کی بہت قلت ہے۔ ہمارے تقریباً ہر حلقہ اسمبلی میں، چاہے وہ حلقہ اسمبلی بہادرپورہ، کاروان وغیرہ ہوں، ہر جگہ پانی میں آلودگی کی شکایت ہے۔ ہم متعلقہ عہدیداروں سے مسلسل ربط پیدا کر رہے ہیں اور ان سے شکایت کر رہے ہیں، لیکن اس کے باوجود اس مسئلہ کو حل نہیں کیا جا رہا ہے۔ پچھلے دو ماہوں سے میں اس اسمبلی میں کھڑے ہو کر آپ سے کہہ رہا ہوں کہ میرے حلقہ اسمبلی میں ہفتہ میں صرف ایک دن پانی کی سربراہی کی جاری ہے۔ وہاں پر آزاد پورا نامی ایک علاقہ ہے جہاں ایس آر ڈی پی کے تحت ایک ذخیرہ آب کی ہم نے تین سال پہلے تجویز رکھی تھی۔ اس کے علاوہ کاروان میں درگاہ حکیم باباؒ کے پاس بھی ایک ذخیرہ آب کی تجویز رکھی گئی تھی۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ ہمارے جتنے بھی زیر التوا پراجیکٹس ہیں جن کی ہم نے تجویز دی ہے، آپ فوری انہیں منظور کیجئے اور عوام کی تکلیف کو دور کیجئے۔ شکریہ۔

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు మొజంఖాన్‌గారు మంచినీటి కొరత మరియు పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

MR. SPEAKER :- Now, tea-break for 10 minutes.

(Then the House was adjourned at 11.37 AM for tea-break)

11.50 ఉ. (తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉదయం11.53నిమిషాలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER:- Now, short discussion on "Achievements of power sector in Telangana State, proposed New Electricity Amendment Bill by the Central Government and the Fire Mishap in Srisailam Hydro power plant."

శ్రీ జి.జగదీష్ రెడ్డి (సూర్యాపేట) :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో విద్యుత్తు పరిస్థితి ఏ విధంగా ఉండేది, ఈ ఆరు సంవత్సరాలల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, నేడు తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి ఏవిధంగా ఉన్నది, ప్రజలు విద్యుత్తు విషయంలో ఏ విధంగా ఆలోచిస్తున్నారు, ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం విద్యుత్తుపై ఏ రకంగా చర్చ జరుగుతున్నది, కేంద్రప్రభుత్వం చేసే చట్టం వల్ల రాబోయే రోజుల్లో దీనికి ఏ ప్రమాదం రాబోతుంది, ఏ రకమైన ఇబ్బందులు రాబోతున్నాయి అనే విషయాలు తెలియజేస్తాను. దురదృష్టవశాత్తు ఇటీవల శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో సంభవించిన ప్రమాదానికి సంబంధించిన అన్నీ విషయాలు గౌరవ సభ్యులకు, ప్రజలకు సభ ద్వారా తెలియజేయడానికి ఈ స్టేట్‌మెంట్‌ను ఇవ్వడం జరుగుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు విజయాలు- కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యుత్తుబిల్లు- శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో సంభవించిన ప్రమాదం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి నెలకొని ఉన్న తీవ్రవిద్యుత్తు సంక్షోభాన్ని ప్రభుత్వం అత్యంత విజయవంతంగా పరిష్కరించింది. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడితే చిమ్మచీకట్లు తప్పవనే శాపనార్థాలను తెలంగాణ ప్రభుత్వం పటాపంచలు చేసింది. విద్యుత్తు రంగంలో చాలా తక్కువ సమయంలోనే అద్భుత విజయాలు, అనితర సాధ్యమైన అనేక రికార్డులను సాధించింది. అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం యావత్ దేశం ముందు సగర్వంగా నిలబడింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు విద్యుత్తు పరిస్థితి ఎంత ఘోరంగా ఉండేదో తలుచుకుంటే నేటికి బాధ కలుగుతుంది. నాడు నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలీడేలు అమలయ్యేవి. హైదరాబాదు నగరంలో రోజు రెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్తుకోతలు అమలయ్యేవి. పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్ హాలిడేలు ఉండేవి. కావాల్సినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డవి. కరెంటుకోసం పారిశ్రామికవేత్తలు నిత్యం ధర్నాలు చేసేవారు. హైదరాబాదులో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే వాతావరణం ఉండేది. వ్యవసాయానికి రెండు, మూడు గంటల కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లున్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికొచ్చిన పంట కళ్లెదుట నాశనంఅయ్యేది. లో ఓల్టేజీ సమస్యల వల్ల నిత్యం మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి, నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి విద్యుత్తు కొరత 2,700 మెగావాట్లు. ఆలోటు ఎలా పూడుతుందో తెలియని పరిస్థితి ఉండేది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడమే మొదటి సవాలుగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు స్వీకరించారు. విద్యుత్తు లోటు కలిగిన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో, పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించగలిగారు. నత్తనడకన నడుస్తున్న భూపాలపల్లి, జూరాల, పులిచింతల, జైపూర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆరో నెల నుంచే, అంటే 2014 నవంబర్ 20 నుంచి కోతల్లేని కరెంటు సరఫరా అవుతున్నది. అక్కడి నుంచి ఒక్కో మెట్టూ ఎక్కుతూ అనేక విజయాలు, వాటితోపాటే అనేక రికార్డులూ, అవార్డులూ సాధించుకుంటూ తెలంగాణ విద్యుత్తు సంస్థలు అమోఘంగా ముందుకు సాగుతున్నాయి.

రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే భూపాలపల్లిలో 600 మెగావాట్లు, పులిచింతలలో 120 మెగావాట్లు, రికార్డు సమయంలో పూర్తి చేసి కెటిపిఎస్ పాల్వంచ ద్వారా 800 మెగావాట్లు, జైపూర్ సింగరేణిలో 1,200, భద్రాద్రి మొదటి యూనిట్‌లో 270 మెగావాట్లు విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 71 మెగావాట్లుగా ఉన్న సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ఈ రోజు 3,725 మెగావాట్లకు చేరింది. దేశంలోనే అత్యధిక సోలార్ విద్యుత్తు సామర్థ్యం కలిగిన నాలుగవ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి రాష్ట్రప్రభుత్వం చేసిన కృషిచాలా తక్కువ సమయంలోనే ఫలించింది. రాష్ట్రం ఏర్పడిన నాటికి 7,778 మెగావాట్ల స్థాపిత విద్యుత్తు అందుబాటులో ఉండేది.

కేవలం ఆరేళ్ల కాలంలో 2020 నాటికి స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 15,888 మెగావాట్లకు చేరింది. అంటే, ఈ ఆరేళ్లలో అదనంగా 8,110 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం సమకూరింది.

మిగులు విద్యుత్తు రాష్ట్రం వైపు పరుగులు

యాదాద్రి అల్ట్రా థర్మల్ పవర్ ప్లాంటు ద్వారా 4,000 మెగావాట్లు. భద్రాద్రిలో మరో మూడు యూనిట్ల ద్వారా మరో 810 మెగావాట్లు, ఎన్.టి.పి.సి. రామగుండం ద్వారా 4,000 మెగావాట్లు, సింగరేణి ద్వారా మరో 800 మెగావాట్లు, సోలార్ ద్వారా మరో 1,723 మెగావాట్లు, సిజిఎస్ ద్వారా మరో 382 మెగావాట్లు. మొత్తం 11,715 మెగావాట్ల స్థాపిత విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం తెలంగాణ రాష్ట్రానికి సమకూరుతుంది. అప్పుడు తెలంగాణ రాష్ట్రం 27,603 మెగావాట్ల స్థాపిత విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో మిగులు విద్యుత్తు రాష్ట్రంగా మారుతుంది.

తలసరి విద్యుత్తు వినియోగంలో దేశంలోనే నెంబర్‌వన్

ప్రగతి సూచికల్లో తలసరి విద్యుత్తు వినియోగం అత్యంత ముఖ్యమైనది. తెలంగాణ రాష్ట్రం తలసరి విద్యుత్తు వినియోగం విషయంలో సరికొత్త రికార్డులు నమోదు చేసిందనే విషయాన్ని నేను సగర్వంగా ఈ సభలో ప్రకటిస్తున్నాను. తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం దేశ సగటును మించింది. వృద్ధిరేటులో తెలంగాణ గత మూడేళ్లుగా దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్నది. 2014-15 లో తెలంగాణ తలసరి విద్యుత్తు వాడకం 1,356 యూనిట్లు ఉంటే, 2019-20 నాటికి 2,071 యూనిట్లకు చేరింది. ఇదే కాలంలో దేశ తలసరి విద్యుత్తు వాడకం 1,010 యూనిట్ల నుండి 1,208 యూనిట్లకు మాత్రమే చేరిన సంగతి ఇక్కడ గమనార్హం. తలసరి విద్యుత్తు వినియోగంలో దేశ సగటు కన్నా తెలంగాణ వినియోగం 863 యూనిట్లు ఎక్కువ. 2019-20 సంవత్సరానికి కేంద్ర విద్యుత్తు ప్రాధికార సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం 9.22 శాతం వార్షిక వృద్ధి రేటు సాధించి, వెయ్యి మెగావాట్లకు పైగా విద్యుత్తు వినియోగించే రాష్ట్రాలన్నింటిలో కెల్లా నెంబర్‌వన్‌గా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతికి ఇది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

ట్రాన్స్‌ఫర్మేషన్ వ్యవస్థలో నెంబర్‌వన్

రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.28,000 కోట్ల పెట్టుబడి వ్యయంతో విద్యుత్తు పంపిణీ, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం జరిగింది. పవర్ ట్రాన్స్ ఫర్మేషన్ సామర్థ్యాన్ని 14,973 ఎం.వి.ఏ నుండి 36,012 ఎం.వి.ఏ కు పెంచడం జరిగింది. అత్యధిక ట్రాన్స్ మిషన్ వ్యవస్థ అందుబాటు విషయంలో ఇవ్వాళ దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలబడింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 400 కెవి సబ్ స్టేషన్స్ కేవలం 6 ఉంటే, ఈ ఆరేళ్ల కాలంలో కొత్తగా 15 నిర్మించి, వాటి సంఖ్యను 21కి పెంచింది. 220 కెవి సబ్ స్టేషన్ రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 51 ఉంటే, ఈ ఆరేళ్ల కాలంలో కొత్తగా 41 నిర్మించి, వాటి సంఖ్యను 92కు పెంచడం జరిగింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 2,178గా ఉన్న 33 కెవి సబ్ స్టేషన్స్ ఆరేళ్లలో 3,040కు చేరుకున్నాయి. 3,272గా ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ 5,516కు చేరుకున్నాయి. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ఎంతో కీలకమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 4,61,000 నుండి 7,34,000కు పెరిగాయి.

దేశ సగటును మించి ట్రాన్స్‌మిషన్ అవైలబిలిటీ

సరఫరా వ్యవస్థను మెరుగు పర్చడంలో కూడా తెలంగాణ విద్యుత్తు సంస్థలు ఎంతో ప్రగతి సాధించాయి. 99.90 శాతం ట్రాన్స్‌మిషన్ అవేలబులిటీతో దేశ సగటు 97 శాతాన్ని అధిగమించింది. విద్యుత్తు సరఫరా విషయంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని కేంద్ర ప్రభుత్వం కితాబు ఇవ్వడం మన రాష్ట్రానికి గర్వకారణం. 31 డిసెంబర్ 2020న నీతి ఆయోగ్ తన 2019-20 వార్షిక నివేదికలో ఈ విషయం వెల్లడించింది.

తెలంగాణ చొరవ వల్ల ఉత్తర, దక్షిణ కారిడార్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవ కారణంగానే పి.జి.సి.ఎల్. ఆధ్వర్యంలో కొత్త విద్యుత్తు లైన్ల నిర్మాణం జరిగింది. 4,500 మెగావాట్ల సామర్థ్యంతో వార్ధా-డిచ్‌పల్లి మధ్య 580 కిలోమీటర్ల మేర విద్యుత్తు లైన్ నిర్మించడమైనది. వడోదరా-వరంగల్ మధ్య 400 కిలోమీటర్ల మేర డబుల్ సర్క్యూట్ విద్యుత్తు లైన్ నిర్మాణం జరుగుతున్నది. దేశంలో ఎక్కడి నుంచైనా విద్యుత్తును ఇచ్చి పుచ్చుకోవడం ఈ లైన్ల ద్వారా సాధ్యమవుతున్నది.

సమైక్య రాష్ట్రం కన్నా ఎక్కువ గరిష్ట డిమాండ్

సమైక్య రాష్ట్ర చరిత్రలోనే ఏర్పడనంత గరిష్ట విద్యుత్తు డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడింది. సమైక్య రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 23 మార్చి 2014న 13,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో 2020 ఫిబ్రవరి 28న 13,168 మెగావాట్లుగా నమోదైంది. ఇది తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన విద్యుత్తు వినియోగానికి నిదర్శనం.

వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు

దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగుతున్నది. దేశ చరిత్రలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని

మొత్తం 25 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 2018 జనవరి 1 నుంచి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తున్నది. దశాబ్దాల తరబడి చాలీ చాలని కరెంటుతో, నిత్యం కోతలతో, రాత్రి పూట వచ్చే కొద్దిపాటి కరెంటుతో ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొన్న రైతాంగం నేడు 24 గంటల ఉచిత విద్యుత్తుతో ఎంతో సౌకర్యవంతంగా బోర్ల ద్వారా పుష్కలంగా పంటలు పండిస్తున్నారు. రైతులకు ఉచితంగా విద్యుత్తు అందించంతోపాటు రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వమే విద్యుత్తు సౌకర్యం కల్పించింది. రైతులపై ఒక్క రూపాయి కూడా భారం వేయకుండా ఎత్తిపోతల పథకాల ద్వారా పూర్తి ఉచితంగా ప్రభుత్వం సాగునీరు అందిస్తున్నది. వ్యవసాయ, ఇతర సబ్సిడీల కోసం ప్రభుత్వం 2020–21లో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది.

ఆర్టిజన్ల సర్వీసు క్రమబద్ధీకరణ – ఉద్యోగుల సంక్షేమం

తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న విద్యుత్తు విజయాల్లో ఉద్యోగుల పాత్రను ప్రభుత్వం గుర్తించింది. వారి సేవలకు తగ్గట్టు వేతనాలు పెంచింది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. చాలీచాలని వేతనాలు, భద్రత లేని ఉద్యోగాలతో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 23,667 మంది ఆర్టిజన్ల సర్వీసును ప్రభుత్వం ఎంతో మానవతా దృక్పథంతో క్రమబద్ధీకరించింది. వారందరికీ రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే స్కేల్ విధానం అమలు చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్తు ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వం రెండుసార్లు పెంచింది. 2014 డిసెంబర్ 2న 30 శాతం ఫిట్‌మెంటుతో మొదటిసారి, 2018 సెప్టెంబర్ 1న 35 శాతం ఫిట్‌మెంటుతో రెండోసారి విద్యుత్తు ఉద్యోగుల వేతనాలు పెంచింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు ఒక ఇంక్రిమెంటు, 24 గంటల విద్యుత్తు సరఫరా చేసేందుకు ఉద్యోగులు రేయింబవళ్లు పని చేసినందుకు మరో ప్రత్యేక ఇంక్రిమెంటును ప్రభుత్వం ఉద్యోగులకు అందించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు విద్యుత్తు సంక్షోభమే అసలైన పరీక్షగా నిలిచింది. అదే విద్యుత్తు రంగం నేడు తెలంగాణ సాధించిన విజయాల శ్రేణిలో అగ్రభాగాన నిలిచింది. ఇది సమస్యల పరిష్కారాన్ని సవాల్‌గా తీసుకుని పనిచేసే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దార్శనికతకు, పాలనా దక్షతకు ఓ మచ్చు తునక.

తెలంగాణ రాష్ట్రం వచ్చి ఆరు సంవత్సరాలైనా మూడు సంవత్సరాలలోనే ఎవరూ ఊహించని విధంగా అద్భుతమైన రికార్డు సృష్టించి, 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అన్ని రంగాలకు అందించడం తోపాటు రైతాంగానికి ఉచిత విద్యుత్తును ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా ఇవ్వాళ తెలంగాణ నిలబడింది. 29వ రాష్ట్రంగా వచ్చిన తెలంగాణ, మొదట ఉన్న 28 రాష్ట్రాలను దాటుకుని మొదటి వరుసలో వచ్చి నిల్చుంది. కాని ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం చేయబోతున్న చట్టంతో తెలంగాణ రాష్ట్ర పరిస్థితి తలక్రిందులు అయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ మాత్రమే కాదు భారతదేశంలో చాలా రాష్ట్రాలు ఇబ్బందులు పడే పరిస్థితుల్లోకి రాబోతున్నాయి.

రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీయనున్న కొత్త విద్యుత్తు చట్టం

విద్యుత్తు చట్టం – 2003కు సవరణలు ప్రతిపాదిస్తూ కొత్త చట్టం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఉమ్మడి జాబితాలోని ఏ అంశంపైన అయినా విధాన నిర్ణయం తీసుకునే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రాలను సంప్రదించడం, వారి సూచనలు తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తి. విద్యుత్తు అంశం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ, రాష్ట్రాల సమ్మతి లేకుండానే విద్యుత్తు చట్టం – 2003కు సవరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ప్రభుత్వ చర్య సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విఘాతం కలిగించే ప్రయత్నం రాష్ట్రాల అధికారాలను హరించే కుయత్నం. రాష్ట్రాల పరిధిలో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ, సరఫరా వ్యవస్థలు రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని వనరులు, అవసరాలకు తగ్గట్టు రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుని, అమలు చేస్తున్నాయి. తెలంగాణలో దశాబ్దాల తరబడి కరెంటు కష్టాలు అనుభవించిన రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తును ప్రభుత్వం పూర్తి ఉచితంగా సరఫరా చేస్తున్నది. ఎస్సీ, ఎస్టీలు, పేదలు, కుల వృత్తులు చేసుకునే వారు ఇలా వివిధ వర్గాలకు విద్యుత్తు సబ్సిడీలను అందిస్తున్నది. విద్యుత్తు సంస్థల్లో తక్కువ వేతనంతో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నది. అయితే కేంద్రం కొత్తగా తెస్తున్న చట్టం వల్ల తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరా, పేదలకు సబ్సిడీలు అందించడంలో తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది.

12.10 మ. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం ప్రకారం, రైతులతో సహా విద్యుత్తు వినియోగదారులందరికీ వర్తించే విధంగా కరెంటు చార్జీలను రెగ్యులేటరీ కమిషన్ నిర్ధారిస్తుంది. రైతుల, పేదలతో సహా ఎవరికీ ఎలాంటి సబ్సిడీలు అందించడం కుదరదు. అందరికీ మీటర్లు బిగించి, ఎంత కరెంటు కాలిస్తే అంత కరెంటుకు బిల్లు చెల్లించి తీరాలి. ఇందులో ఎవరికీ ఎలాంటి మినహాయింపు

ఉండదు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఎవరికైనా సబ్సిడీ ఇవ్వదలుచుకుంటే, అందుకు సంబంధించిన డబ్బులను వారి ఖాతాల్లోకి నేరుగా వేయాలి.

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు – పెనుభారం :

తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. రైతులు 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్తు పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం ప్రకారం అన్ని వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలి. కాల్చిన కరెంటుకు రైతులే ప్రతీ నెలా బిల్లులు చెల్లించాలి. అన్ని పంపుసెట్లకు మీటర్లు పెట్టడం డిస్కమ్‌లపై ఆర్థిక భారం మోపుతుంది. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లకు బిగించాలంటే దాదాపు 700 కోట్ల రూపాయ వ్యయం అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది మీటర్ రీడర్స్‌ను నియమించాల్సి ఉంటుంది. ఒక్కొక్కరికీ కనీసం 30 వేల రూపాయల జీతం ఇచ్చినా, డిస్కమ్‌లపై నెలకు ఏడున్నర కోట్ల రూపాయల భారం పడుతుంది. ఈ వ్యయం డిస్కమ్‌లకు మోయలేని భారంగా మారుతుంది.

ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్తు వ్యవస్థలో క్రాస్ సబ్సిడీలు అందించే విధానం ఉంది. పరిశ్రమలు, వ్యాపార – వాణిజ్య సంస్థలు, ఎక్కువ కరెంటు కాల్చే ఇతర సంస్థల ద్వారా సమకూరిన ఆదాయంతో రైతులకు, పేదలకు సబ్సిడీలు అందించడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చే చట్టం వల్ల ఇలా క్రాస్ సబ్సిడీలు ఇవ్వడంలో ఇబ్బందులు ఏర్పడతాయి. రైతులతో సహా అందరూ తాము ఎంత కరెంటు వినియోగిస్తే అంత మొత్తం విధిగా చెల్లించి తీరాల్సిందే. క్రాస్ సబ్సిడీ విధానాన్ని పూర్తిగా నీరు గార్చడమే కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టం లక్ష్యంగా కనిపిస్తున్నది. క్రాస్ సబ్సిడీ ఇచ్చే వెసులుబాటు లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలే రైతులు, పేదల బిల్లులను డిస్కమ్‌లకు చెల్లించాల్సి ఉంటుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారంగా మారుతుంది.

కేటగిరీలు – టారిఫ్ విధానంలో మార్పులు :

కొత్త చట్టం ప్రకారం టారిఫ్ విధానం కూడా మారుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ కేటగిరీల కింద విద్యుత్తు వినియోగదారులున్నారు. పేదలు, ఎస్సీ, ఎస్టీలు యూనిట్‌కు తక్కువ ధర చెల్లించే కేటగిరీలో ఉన్నారు. నాయి బ్రాహ్మణులు నడిపే సెలూన్లు, ఇతర కుల వృత్తులకు వినియోగించే విద్యుత్తుకు కూడా తక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారు. మంచినీటి పథకాలకు, ఇతర ప్రజోపయోగ పనులకు తక్కువ చార్జీలు రాష్ట్ర విద్యుత్తు సంస్థలకుంది. కేంద్రం కొత్తగా ప్రతిపాదిస్తున్న చట్టంలో ఇలాంటి వెసులుబాటు ఉండదు. వినియోగదారుల కేటగిరీల విభజన కొత్త టారిఫ్ పాలసీ ప్రకారం చేయాల్సి వస్తుంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం పేదలు, ఇతర అవసరమైన వర్గాలకు సహాయం అందించడం కుదరదు. పేదలు, కుల వృత్తులు నిర్వహించుకునే వారు కూడా పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

నేషనల్ రిన్యూవబుల్ ఎనర్జీ పాలసీ:

రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్ర అవసరాలకు సేకరించుకునే కరెంటులో ఎంత శాతం రిన్యూవబుల్ ఎనర్జీ ఉండాలనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించేలా కొత్త చట్టంలో ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం తమ అవసరాల కోసం ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్తు లభిస్తే అక్కడ కొంటున్నది. కానీ కొత్త చట్టం ప్రకారం ఎక్కువ మొత్తంలో విండ్, సోలార్, బయో మాస్, మున్సిపల్ వేస్ట్ తదితర రిన్యూవబుల్ ఎనర్జీని సమకూర్చుకోవాలి. కొత్త చట్టం ప్రతిపాదనల్లో రిన్యూవబుల్ ఎనర్జీని జాబితాలో కొత్త జల విద్యుత్తు కేంద్రాలుంటాయి. నాగార్జున సాగర్, శ్రీశైలం లాంటి పాత ప్రాజెక్టులుండవు. అదే సందర్భంలో ఉత్తర భారతదేశంలో పెద్ద ఎత్తున నిర్మించిన జల విద్యుత్తు కేంద్రాలు రిన్యూవబుల్ ఎనర్జీ జాబితాలో ఉంటాయి. కేంద్రం సూచించిన మొత్తంలో రిన్యూవబుల్ ఎనర్జీని వినియోగించకుంటే, యూనిట్‌కు 50 పైసల నుంచి 2 రూపాయల వరకు జరిమానా విధిస్తారు. అంటే, తెలంగాణ రాష్ట్రం తన అవసరాల కోసం కేంద్రం సూచించిన విధంగా ఎక్కువ మొత్తంలో ఎక్కువ ధర చెల్లించి రిన్యూవబుల్ ఎనర్జీని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్తు ప్లాంట్లలో ఉత్పత్తిని నిలిపివేయడమో, తగ్గించుకోవడమో చేయాలి. ఇది రాష్ట్రానికి పెద్ద భారంగా మారుతుంది.

ఓపెన్ యాక్సెస్ నిబంధనలు :

ప్రస్తుతం డిస్కమ్‌లను దెబ్బతీయని విధంగా ఓపెన్ ఆక్సెస్ విధానం ఉంది. సాంకేతిక సాధ్యాసాధ్యాలు టెక్నికల్ ఫీజిబిలిటీ, డిస్కమ్‌లపై భారం, డిస్కమ్‌ల పరిధిలోని వినియోగదారుల నిష్పత్తి తదితర అంశాల ఆధారంగా ఓపెన్ ఆక్సెస్‌కు అనుమతించే అధికారం రాష్ట్ర రెగ్యులేటరీ కమిషన్లకు ఉంది. కానీ కొత్త చట్టంలో ఓపెన్ ఆక్సెస్ నిబంధనలు మార్చారు. విద్యుత్తు వినియోగదారులు డిస్కమ్ ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్తును మాత్రమే కాకుండా, ఎక్కడి నుంచైనా విద్యుత్తు సమకూర్చుకోవడానికి కొత్త చట్టం అవకాశం కల్పిస్తుంది. రాష్ట్రంలో గత ఏడాది 2,000 మిలియన్ యూనిట్లు

ఓపెన్ ఆక్సెస్ ద్వారా వినియోగించుకున్నారు. కొత్త చట్టం అమలైతే ఇంకా ఎక్కువ మొత్తంలో ఓపెన్ ఆక్సెస్ ద్వారా విద్యుత్తు కొనుగోళ్లు చేసే అవకాశం ఏర్పడుతుంది. వినియోగ సంస్థలకు ఓపెన్ ఆక్సెస్ ఇవ్వడం వల్ల డిస్కమ్‌లు భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది. క్రాస్ సబ్సిడీలు అమలు చేస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలకు ఇది మరింత భారం కానుంది.

నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నియంత్రణ :

విద్యుత్తు సరఫరాను ప్రస్తుతం రీజనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్లు, స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్లు షెడ్యూల్ చేస్తున్నాయి. అవి ఆయా రాష్ట్రాల్లో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, జరిగే ఉత్పత్తి, డిమాండ్ ఆధారంగా విద్యుత్తు సరఫరా, గ్రిడ్ మేనేజ్మెంటును షెడ్యూల్ చేస్తాయి. కానీ కొత్త చట్టం ఫలితంగా విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, వాటి నిర్వహణ, గ్రిడ్ మేనేజ్మెంట్ అంతా జాతీయ స్థాయిలోని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నియంత్రణలో ఉంటుంది. జాతీయ స్థాయిలో మెరిట్ ఆర్డర్ పద్ధతిని అవలంభించడం వల్ల రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలలో ఉత్పత్తిని తగ్గించుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఈ విధానం జెన్‌కోకు పెద్ద ఎత్తున నష్టాలను తెచ్చి పెడుతుంది.

డిస్ట్రిబ్యూటరీ సబ్ లైసెన్స్ విధానం :

ప్రస్తుతం విద్యుత్తు పంపిణీ, సరఫరా డిస్కమ్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. కొత్త చట్టం ప్రకారం డిస్ట్రిబ్యూటరీ సబ్ లైసెన్స్ విధానం ప్రవేశ పెడతారు. దీని ఫలితంగా లైసెన్స్ పొందిన సంస్థలు ఎక్కడి నుంచి ఎంత రేటుకైనా విద్యుత్తు కొనుగోలు చేసి, ఎవరికైనా ఎంత రేటుకైనా అమ్ముకోవచ్చు. దీనివల్ల డిస్కమ్‌ల నియంత్రణ పూర్తిగా పోతుంది. విద్యుత్తు సంస్థల్లో ప్రైవేటు రంగానికి దొడ్డిదారి ఏర్పడుతుంది.

కేంద్రం అదుపాజ్ఞల్లో ఇ.ఆర్.సి.

విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ సభ్యుల నియామకం అధికారం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. కొత్త చట్టం ప్రకారం ఇకపై రాష్ట్ర రెగ్యులేటరీ కమిషన్ సభ్యుల నియామకం కూడా కేంద్ర ప్రభుత్వమే చేపడుతుంది. ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటరీ అథారిటీలే విద్యుత్తు ఒప్పందాలు – అవి అమలవుతున్న తీరు, కొనుగోలు – అమ్మకాలు, విద్యుత్తు సరఫరా తదితర వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నాయి. కొత్త చట్టం ప్రకారం ఏర్పడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ (ECEA) ఇకపై వివిధ ఏజెన్సీలకు జరిపే చెల్లింపులతో సహా అన్ని వ్యవహారాలను చూస్తుంది. ఈ విధానం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే అవకాశం ఉంది.

కొత్త చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ :

మొత్తంగా కేంద్రం తీసుకొస్తున్న విద్యుత్తు చట్టం రాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా, రాష్ట్రాల హక్కులను పూర్తిగా హరించేలా, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఉంది. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకిస్తున్నది. కేంద్రం ప్రతిపాదించిన బిల్లును ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి 2020 జూన్ 2న లేఖ కూడా రాశారు. వివిధ సందర్భాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్తు చట్టం పట్ల తన వ్యతిరేకతను, నిరసనను తెలిపింది.

శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో అగ్ని ప్రమాదం :

2020 ఆగస్టు 20వ తేదీన శ్రీశైలం ఎడమ కాలువ జల విద్యుత్తు కేంద్రంలో ఘెర అగ్ని ప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరం. ఆరోజు రాత్రి 10.35 గంటల ప్రాంతంలో కంట్రోల్ ప్యానెల్స్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. అక్కడ విధులలో వున్న ఉద్యోగులు వెంటనే అందుబాటులో వున్న అగ్నిమాపక పరికరాలతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు మరింతగా ఎగిసి పడడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో విధులలో వున్న ఉద్యోగులు వెంటనే ఆ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. విధులలో వున్న మొత్తం 38 మంది ఉద్యోగులలో 29 మంది టన్నెళ్ల ద్వారా బయటకు రాగలిగారు. మిగిలిన 7 మంది షిఫ్ట్ ఉద్యోగులు, ప్రైవేటు కంపెనీకి చెందిన మరో ఇద్దరు మంటల్ని, ఆర్పి, ప్లాంటుకు వాటిల్లే నష్టాన్ని నివారించే ప్రయత్నం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే నేను శ్రీశైలం వెళ్లాను. నాతో పాటు జెన్కో సి.ఎం.డి శ్రీ దేవులపల్లి ప్రభాకర్‌రావు గారు, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు గారు ఇతర అధికారులు అదే రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రమాద స్థలానికి చేరుకోవడం జరిగింది. స్థానిక జిల్లా కలెక్టర్, ఎస్పీ, సిఐ ఎస్‌యఫ్, రాష్ట్రప్రభుత్వ అగ్నిమాపక సిబ్బంది, సింగరేణి సిబ్బంది సహాయంతో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టడం జరిగింది. భూగర్భంలో చిక్కుకు పోయిన ఉద్యోగులను బయటకు తీసుకురావడానికి సకల ప్రయత్నాలు చేయడం జరిగింది. అగ్ని ప్రమాదం వలన, విద్యుత్తు కేంద్రం ఆవరణ అంతా దట్టమైన పొగ ఆవరించి ఉండడంతో, లోపల చిక్కుకు పోయిన ఉద్యోగులను కాపాడడానికి రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాల ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. చివరికి ప్రమాదంలో చిక్కుకు పోయిన డి.ఇ బి.శ్రీనివాస్, ఎ.ఇలు డి. సందర్, ఎ.మోహన్ కుమార్, ఎంపి వెంకట్‌రావు, ఉజ్మా ఫాతిమా, జూనియర్ ప్లాంట్

అంటెండెంట్ వి.రాంబాబు, ప్లాంట్ అటెండెంట్ వి.రాంబాబు, ప్లాంట్ అటెండెంట్ ఎం. కిరణ్ కుమార్, ప్రైవేటు కంపెనీకి చెందిన ఇద్దరు ఉద్యోగులు విగత జీవులై లభించారు. ఈ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం తరఫున మరియు తెలంగాణ ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

తమ ప్రాణాలకు ముప్పు అని తెలిసినప్పటికీ విలువైన సంస్థ ఆస్తులను కాపాడే క్రమంలో మరణించిన ఉద్యోగులది వెలకట్టలేని త్యాగం. అత్యంత సాహసం ప్రదర్శించి అమరులయ్యారు. ప్రాజెక్ట్ యూనిట్లను కాపాడడానికి ఆ ఉద్యోగులు పోరాడక పోయి ఉన్నట్లైతే, సంస్థకు మరింత ఎక్కువ నష్టం జరిగి ఉండేది. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, సంస్థ ఆస్తులను అగ్ని ప్రమాదం నుండి రక్షించడానికి వారు చేసిన పోరాటం చిరస్మరణీయం. ఆ ఉద్యోగుల బలిదానాల వలన వారి కుటుంబాలకు కలిగిన నష్టం ఎవరూ, ఎన్నటికీ పూడ్చలేనిది. మరణించిన వారిని మళ్లీ తీసుకురాలేకపోయినప్పటికీ, వారి కుటుంబాలను సాధ్యమయినంత మేర ఆదుకునేందుకు ప్రభుత్వం ఉదార నిర్ణయం తీసుకున్నది. మరణించిన డివిజనల్ ఇంజనీర్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు, ఇతర ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించింది. మరణించిన ఉద్యోగులు అందించిన సేవలను, వారికి ఇంకా మిగిలి వున్న సర్వీసు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆ ఉద్యోగుల కుటుంబాలకు మరి కొంత ఆర్థిక సహాయం అందించే అంశాన్ని, వారి కుటుంబాలలో ఒకరికి తగిన ఉద్యోగాన్ని ఇచ్చే అంశాన్ని పరిశీలించమని, ప్రభుత్వం జెన్కోను ఆదేశించింది. ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన నష్ట పరిహారానికి అదనంగా, మరణించిన 7గురు ఉద్యోగుల కుటుంబాలకు రూ.75 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని టిఎస్‌జెన్కో నిర్ణయం తీసుకుంది. విద్యార్హతలు, వయసు ఆధారంగా మరణించిన ప్రతీ ఉద్యోగి కుటుంబంలో జీవిత భాగస్వామికి అసిస్టెంట్ ఇంజనీర్/పర్సనల్ ఆఫీసర్ ఉద్యోగం ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు జల విద్యుత్తు కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనకు దారి తీసిన కారణాలను, పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయడానికి, తెలంగాణ ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. శాఖాపరమైన విచారణ, అధ్యయనం కూడా జరుగుతున్నది. ప్రాజెక్టు యూనిట్లను పునరుద్ధరించే పనులు పురోగతిలో ఉన్నాయి.

ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు, నష్టం ఎంతో తెలుసుకునేందుకు అటు సిఐడి, ఇటు శాఖాపరమైన విచారణ జరుగుతున్నది. విచారణ ముగిసిన తర్వాత మాత్రమే వాస్తవాలను అధికారికంగా వెల్లడించే అవకాశం కలుగుతుంది.

12.20 మ.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY):

جناب اسپیکر صاحب! ریاست تلنگانہ میں آج سے چھ سال پہلے آندھراپردیش کے نام سے جو ریاست تھی، وہ عملی طور پر اندھیرا پردیش میں تبدیل ہوگئی تھی۔ برقی کا بحران تھا، ہر طرف اندھیرا تھا اور لوگ مصیبتوں کا شکار ہو رہے تھے۔ برقی کی سربراہی برابر جاری نہیں تھی اور ہر ایک کے لئے ایک کٹھن مسئلہ تھا۔ تلنگانہ میں برقی کو بحال کرنے اور اس کو خود مکتفی بنانے میں بہت ساری طاقتیں ناکام ہوگئیں۔ لیکن 2004ء میں ہماری ریاست کے سی ایم جناب کے چندر شیکھر راؤ صاحب نے پہلے ہی دن اسمبلی میں اعلان کیا تھا کہ چار سال کے عرصہ میں ہم ان شاء اللہ برقی کے اس بحران پر قابو پالیں گے۔ چنانچہ ان کے عملی اقدامات کے ذریعہ یہ کامیابی حاصل ہوئی کہ آج تلنگانہ میں الحمدللہ برقی کی قلت نہیں ہے۔ آج ہر طرف برقی کی سربراہی مناسب انداز سے کی جارہی ہے۔ خصوصاً شہر کے علاوہ اضلاع میں بھی جہاں پر برقی کی سربراہی کے بڑے ہی بھیانک حالات تھے، وہاں پر بھی برقی کی سربراہی ہونے لگی، لوگ خوش ہونے لگے اور اس سے استفادہ کرنے لگے۔ تو میں یہ عرض کرنا چاہتا ہوں کہ آج برقی کے اس بحران پر قابو پانے کے لئے حکومت نے جو اقدامات کئے، یقیناً وہ لائق ستائش ہیں۔ 2004ء میں 7,778 میگاواٹ برقی کی سربراہی ہوتی تھی۔ چھ سال کے بعد اس میں 15,888 میگاواٹ کا اضافہ ہوا۔ تلنگانہ بننے کے بعد اس میں جو اضافہ ہوا، اس کے لئے ہم ریاستی حکومت کو مبارکباد پیش کرتے ہیں۔ آج شہر و اضلاع کی صورتحال یہ ہے کہ برقی کے مسئلہ میں کوئی بھی پریشان نہیں ہے۔ تکنیکی طور پر کچھ نہ کچھ نقصانات ہوتے رہتے ہیں اور ان کی وجہ سے عارضی طور پر کچھ دشواریاں ہوتی ہیں۔ تو میں آپ سے یہ عرض کرنا چاہتا ہوں کہ آج حیدرآباد میں خصوصاً برقی کی سربراہی میں یقیناً ایک بڑی کامیابی ہوئی ہے، لیکن عملی طور پر جو تکنیکی خرابیاں ہیں، وہ تو ہوتی رہیں گی۔ مثال کے طور پر یہ بارش کا موسم ہے۔ جب ہوائیں تیز چلتی ہیں یا طوفانی بارش ہوتی ہے تو کہیں برقی کے تار ٹوٹ جاتے ہیں یا کہیں ٹرانسفارمر فیل ہوجاتا ہے اور لائٹ فوری بند ہوجاتی ہے۔ یہ تو روزمرہ کی بات ہے اور یہ چلتے رہتا ہے، لیکن میں چاہتا ہوں کہ اس کا ایک مستقل حل تلاش کیا جائے کہ ہماری وائرنگ اتنی نازک نہ ہو کہ تھوڑی سی ہوا میں تار ٹوٹ جائیں، ٹرانسفارمر اور کیبل کی خرابی پیدا ہوجائے اور برقی کی سربراہی بند ہوجائے۔ اس پر قابو پانے کے لئے موثر اقدامات کی ضرورت ہے۔

اکبرالدین اویسی صاحب ہمیشہ اس ایوان میں توجہ دلاتے رہے کہ پرانے شہر حیدرآباد میں کئی جگہ ٹرانسفارمر میں خرابی پیدا ہوتی ہے اور لائٹ بند ہوجاتی ہے تو دوسرا ٹرانسفارمر آنے تک چھ چھ گھنٹے لگ جاتے ہیں۔ اس لئے چندرائن گٹہ میں ایک ٹرانسفارمر ریپیرنگ سنٹر قائم کیا جائے تاکہ پرانے شہر میں کہیں پر ٹرانسفارمر کی کوئی خرابی پیدا ہوجائے تو وہیں پر کم وقت میں برقی کی سربراہی کو یقینی بنایا جاسکے، لیکن سرکاری اراضی کی نشاندہی کے باوجود وہاں پر آج تک ٹرانسفارمر ریپیرنگ سنٹر کے

قیام کے سلسلہ میں کوئی عمل نہیں کیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتا ہوں کہ یہ ایک بہت بڑا مسئلہ ہے۔ پرانے شہر میں جب کبھی ٹرانسفارمر فیل ہونے کی وجہ سے لائٹ بند ہوتی ہے تو چھ چھ گھنٹے، سات سات گھنٹے صرف دوسرے ٹرانسفارمر کے آنے میں لگ جاتے ہیں۔ اس لئے اکبرالدین اویسی صاحب کے اس مطالبہ پر آپ اقدام کیجئے اور پرانے شہر کے لوگوں کو سہولت پہنچایئے۔

انڈرگراؤنڈ کیبلنگ کے لئے پرانے شہر میں خصوصاً مطالبے کئے گئے تھے۔ وہ کام تھوڑا ہوا ہے، لیکن بہت سارے کام ابھی باقی ہیں۔ ان کاموں کے کرنے کی بھی آج بے حد ضرورت ہے کیونکہ انڈرگراؤنڈ کیبلنگ کے ذریعہ وہاں کی بستیوں کو بہتر بنایا جاسکتا ہے۔ مکانات کے اوپر سے ہائی ٹینشن وائرس گزرنے کی وجہ سے ان مکانات میں رہنے والوں کے لئے جان کا خطرہ ہے۔ اس لئے بڑے پیمانہ پر اس کا سروے کروا کر پرانے شہر میں انڈرگراؤنڈ کیبلنگ کا انتظام کرنا بے حد ضروری ہے۔

آج محکمہ برقی میں اسٹاف کی کمی ہے۔ ملازمین کے انتقال کے باوجود کئی عہدوں پر تقررات کئے جانے ہیں جس کی وجہ سے عوام کی شکایات کو حل کرنے کے لئے دشواری ہو رہی ہے۔ حکومت اس پر بھی توجہ دے اور اسٹاف کی کمی کی شکایت کو دور کرنے کے لئے نئے تقررات کے ذریعہ اس مسئلہ کو حل کرے۔

پرانے شہر میں برقی سب اسٹیشنس قائم کرنے کے لئے ہمارا ایک دیرینہ مطالبہ ہے۔ چینلہ برج میں ماڈرن میٹرنٹی ہاسپٹل سے متصل ایک برقی سب اسٹیشن قائم کرنے کے لئے جناب اسدالدین اویسی صاحب کی مسلسل نمائندگی جاری تھی لیکن مقامی افراد کی رکاوٹوں کی وجہ سے وہ کام رکا ہوا ہے۔ حکومت نے اس کے لئے زمین الاٹ کردی، منظور ہو گیا اور ایجنسی کو کام بھی الاٹ کردیا گیا، لیکن بعض لوگوں نے رکاوٹ کھڑی کر کے اس کام کو رکوادیا ہے۔ میری حکومت سے درخواست ہے کہ ان رکاوٹوں کو دور کر کے وہاں پر کام فوری شروع کیا جائے۔ اسی طریقہ سے شہر حیدرآباد میں مزید برقی سب اسٹیشنس کے قیام کی ضرورت ہے جس کی نمائندگی ایم آئی ایم کے اراکین اسمبلی نے کی۔ ملک پیٹ اور کاروان میں بھی برقی سب اسٹیشنس کا کام باقی ہے۔ وہاں پر بھی اگر کام کا آغاز ہو تو پرانے شہر میں برقی شٹ ڈاؤن کی شکایتوں کا خاتمہ ہوگا۔

ایک اہم بات یہ ہے کہ حالیہ لاک ڈاؤن کی وجہ سے آج لوگ پریشان ہیں۔ ان لوگوں کو جو برقی بلز جاری کئے گئے ہیں، حکومت کو چاہئے کہ وہ ان بلز پر نظر ثانی کرے۔ کھانے کھانے کو ترسنے والے بڑی مشکل سے لاک ڈاؤن کا عرصہ گزارے۔ ان پر کیا گزری، وہی بہتر جانتے ہیں۔ حکومت جہاں غریبوں کے ساتھ ہمدردی رکھتی ہے اور عملی طور پر غریبوں کا ساتھ دیتے ہوئے کام کرتی ہے، وہیں میں چاہوں گا کہ وہ ان کے برقی بلز پر رعایت کرتے ہوئے ان سے وصولی کی راہ ہموار کرے۔ یقیناً لوگ برقی بلز بھرنے کے لئے تیار ہیں، اور بھرنا ان کا فرض ہے، اس لئے حکومت کی جانب سے اس میں کچھ رعایت ہونی چاہئے۔ آج ہزاروں روپئے کے برقی بلز کے ذریعہ غریبوں پر بوجھ ڈالا گیا۔ اس میں تھوڑا نظر ثانی کریں اور اس کے لئے بھی فیصلہ کرکے کوئی اعلان کریں تو یقیناً لوگوں کو فائدہ ہوگا۔ آج شہر حیدرآباد میں کئی مقامات پر کیبلنگ اور برقی سب اسٹیشنس کی ضرورت ہے۔ اس کی ایک فہرست ہم حکومت کو دیں گے۔

بہرحال میں آخر میں یہ بھی کہنا چاہوں گا کہ سری سیلم کا حالیہ واقعہ یقیناً ایک المناک واقعہ ہے۔ اس میں متاثر ہونے والے تمام لوگوں کے ساتھ ہماری ہمدردی ہے۔ حکومت نے بجا طور پر ان کی امداد کا اعلان کیا ہے۔ یقیناً وہ اقدام بھی قابل ستائش ہے۔ حکومت کو چاہئے کہ وہ ایسے اقدامات کرے کہ آئندہ کبھی اس قسم کے حادثات کو موقع نہ ملے اور لوگوں کی جانوں کا تحفظ ہو۔ اس واقعہ میں جو لوگ دوسروں کی جان بچاتے ہوئے اپنی جان کو قربان کئے ہیں، میں ان کے افراد خاندان کے ساتھ ہمدردی کا اظہار کرتا ہوں۔ خصوصاً ہمارے سری نیواس صاحب، موہن کمار صاحب، وینکٹ صاحب، عظمیٰ فاطمہ صاحبہ، رام ریڈی صاحب اور کمپنی کے دیگر ملازمین جنہوں نے اس حادثہ میں اپنی جان گنوائی ہیں، میں یقیناً ان کے افراد خاندان کے ساتھ ہمدردی کا اظہار کرتا ہوں۔ حکومت نے ان کے لئے معقول انتظامات کئے ہیں۔

برقی کے سلسلہ میں مرکزی حکومت کی جانب سے جو قانون آیا ہے، اس کے تعلق سے میرا مشورہ ہے کہ حکومت اس کے ہر پہلو پر سنجیدگی سے غور کرے۔ اگر یہ قانون تلنگانہ ریاست کے مفاد اور تلنگانہ کے عوام کی تائید میں ہے تو یقیناً اس کو روبہ عمل لانے کے لئے آپ فیصلہ لے سکتے ہیں، لیکن بظاہر تو اس میں ایسی کوئی بات نظر نہیں آتی جس سے یہاں کے لوگوں کو فائدہ پہنچے۔ لیکن پھر بھی حکومت کا کام ہے کہ وہ اس کے تمام پہلوؤں پر غور کرتے ہوئے اس کی تائید کا فیصلہ کرے۔

اسپیکر صاحب! میں آخر میں پھر ایک مرتبہ آپ کا شکریہ ادا کرتے ہوئے اپنی جگہ لیتا ہوں۔ شکریہ۔

12.30 మ. **శ్రీ గంప గోవర్ధన్(కామారెడ్డి)** :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం సాధించిన విద్యుత్తు విజయాలు, కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెస్తున్న కొత్త చట్టం, శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో జరిగిన ప్రమాదంపై చర్చలో నాకు మాట్లాడటానికి అవకాశమిచ్చిన మీకు అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటగా శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో మరణించిన మృతులకు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తూ, మన మానవాళితో సంబంధం ఉన్నటువంటి ఈ కరెంటు మొదట్లో నిప్పుతోనే మానవ నాగరికత మలుపు తిరిగిందని మనం చదువుకున్నాం. మానవ జాతి పురోగతికి, యాంత్రీకరణకు, ర్యాపిడ్ గ్రోత్‌కు కరెంటు ఎంతో దోహదం చేసింది. కరెంటు పుట్టించిన మానవుడు సృష్టికి, ప్రతి సృష్టికి చేయగలిగినంత ఎత్తుకు ఎదిగిన సంగతి మనందరం చూస్తున్నాము. ఫిజిక్స్ భాషలో కరెంటు అంటే ఫ్లో ఆఫ్ ఎలక్ట్రాన్స్. అదొక శక్తి ప్రవాహం. మానవ మేధస్సుకు శక్తిని జమచేసిన సాధనం కాబట్టి దీనిని కరెంటు అని అంటారు. చాలా దేశాలలో, చాలా రాష్ట్రాలలో కరెంటు ఒక సౌకర్యం. కరెంటు ఒక

గ్రోత్ ఫ్యాక్టర్. కరెంటు ఒక అదనపు బలం. కానీ తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి కరెంటు అనేది జీవన్మరణ సమస్య. తెలంగాణలో కరెంటు అంటే ఒక బల్బు వెలగడం కాదు. తెలంగాణలో కరెంటు అంటే బతుకు నిలబడటం. తెలంగాణలో కరెంటు అంటే ఒక ఫ్యాన్ తిరగడం కాదు. తెలంగాణలో కరెంటు అంటే ఒక ప్రాణం నిలిచి ఉండటం. అదే విధంగా తెలంగాణలో కరెంటు లోహపు తీగలలో ప్రవహించదు, తెలంగాణలో కరెంటు మనిషి రక్తనాళాలలో ప్రవహిస్తుందన్నది సత్యం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన సమాజాన్ని జీవచ్ఛవంలా చేసింది కరెంటు సమస్య. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ మొత్తం ముఖ చిత్రాన్ని మార్చింది కరెంటు. కరెంటు లేక ఆత్మహత్యలు చేసుకున్నారు. బోర్లు వేసి వేలకు వేల రూపాయలు అప్పులు చేసి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాన్ని మనం చూశాము. ఆ పరిస్థితులలో ఎంతో మంది పంటలు ఎండిపోయి కరెంటు పొందలేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులను మనం చూశాము. ఆ కష్టాల గురించి చెప్పాలంటే రాస్తే రామాయణమంత, చెబితే భాగవతమంత ఉంటుందని మన ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెప్పేది వాస్తవం. మన రాష్ట్రంలో మనందరం అనుభవించాము. శత్రు దేశం అణుబాంబులతో దాడి చేస్తే ఎంత విధ్వంసం జరుగుతుందో నాలుగైదు దశాబ్దాలపాటు ఈ తెలంగాణ రాష్ట్రంలో కరెంటు సృష్టించిన విషాదం, కరెంటు సంక్షోభం వలన జరిగిన నష్టం అంతకంటే ఎక్కువే తప్ప వేరే కాదు. అలాంటి పరిస్థితుల నుంచి మన ముఖ్యమంత్రి గారి దార్శనికతతో ఇప్పుడు ఎంతటి గొప్ప స్థాయికి చేరుకున్నామో మనం కళ్లారా చూస్తున్నాము. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలు కరెంటు గురించి ఎన్ని ఇబ్బందులు పడ్డామో మనందరికీ తెలుసు. గత ముప్పై, నలభై సంవత్సరాలుగా ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నామో చూశాము, ఎన్ని ధర్నాలు చేశామో అందరికీ తెలుసు. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయిన సంఘటనలు మనం చూశాము. రైతుల ఆత్మహత్యలు చూశాము. స్వయంగా సభాధ్యక్షులవారు పోచారం శ్రీనన్న గారు, మేము మరియు గౌరవ శాసనసభ్యుల మీద కోర్టు కేసులుంటే కోర్టుల చుట్టూ తిరిగిన సంగతి కూడా మనందరికీ తెలుసు. అలాంటి పరిస్థితి నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారి దార్శనికత వల్ల ఇప్పుడు ఎంతటి గొప్ప స్థాయికి చేరుకున్నామో మనందరం చూస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రం విద్యుత్తు రంగంలో సాధించిన విజయాల గురించి ఇంతకు ముందే మన విద్యుత్తు శాఖామాత్యులు జగదీశ్వర్‌రెడ్డి గారు కళ్లకు కట్టినట్లు వివరించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యుత్తు రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతటి గొప్ప విజయాలు, రికార్డులు, అవార్డులు సాధించింది, ఇంత గొప్పగా ప్రయాణం చేస్తున్నటువంటి ఈ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ బిల్లు ఒక గుదిబండగా మారుతున్నది. కేంద్రం 2003 సవరణ చట్టాన్ని మారుస్తూ ఉరికే వారి కాళ్ల మధ్యలో కట్టె పెట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. ఇవ్వాళ మనం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త చట్టం గురించి చర్చిస్తున్నాము. వెలుగులు ప్రవహించాల్సిన విద్యుత్తు రంగంలో చీకటి అధ్యయానికి శ్రీకారం చుట్టేదే ఈ కొత్త చట్టం తప్ప ఇంకేమీ కాదు. ఇవ్వాళ మంచిగా అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న రాష్ట్రాలతోబాటు మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న కార్యక్రమాల వల్ల కరెంటు బాధలు పోయి మిగులు స్థాయికి చేరుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు ఎవరి బ్రతుకు వారు బ్రతుకుతూ, ఎవరి బాధలు వారు పడుతూ తమ రాష్ట్రంలోని ప్రజలకు వీలైనంత మేలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ ఎందుకో కేంద్ర ప్రభుత్వానికి ఈ పద్ధతిని చూసి ఓర్వబుద్ధి కావడం లేదు. దేశం మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకొని ఆడించాలని కొత్త చట్టాన్ని తెరపైకి తీసుకొచ్చింది తప్ప ఇది ప్రజలకు మేలు చేసేది కాదు. రాష్ట్రప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడానికే తప్ప ఇంకొక ఉద్దేశం కాదు.

కేంద్రం కొత్తగా తెస్తున్న చట్టాల వల్ల కలిగే నష్టాలేంటో మన మంత్రిగారు చాలా చక్కగా వివరించారు. పేదల విషయంలో ఎంతో మానవత్వంతో వ్యవహరించే మన ముఖ్యమంత్రి గారు విద్యుత్తు రంగాన్ని కూడా పేదలకు ఉపయోగపడే శాఖగా మార్చిన సంగతి మనందరం ఈ ఆరు సంవత్సరాలుగా చూస్తున్నాము. రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా అందుతున్నది. ఎస్.సి, ఎస్.టిలకు, పేదలకు, వృత్తిపని వారికి మరియు కోళ్లఫారాలు మెయింటెయిన్ చేసుకునే వారికి సబ్సిడీపై విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం. 24 గంటల కరెంటు రైతులకు ఉచితంగా అందించి రైతుల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారు.

అదే విధంగా విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు ప్రభుత్వరంగ సంస్థల ఆధ్వర్యంలోనే ఉండటం వలన భవిష్యత్తులో అవి లాభాలు గడించినా ఆ లాభంతోనే పేదలకు మరిన్ని సబ్సిడీలు ఇచ్చుకోవచ్చని మన ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తుండగా ఆ వచ్చిన సబ్సిడీని ఇప్పుడిస్తున్న సబ్సిడీకి అదనంగా ఇంకా పేదలకిచ్చి ఈ పేదలను,

రైతాంగాన్ని ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. కానీ మన ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు జల్లుతున్నది. కొత్త చట్టం ఒక గద్దలా మారి పేదల కడుపు కొట్టడానికి సిద్ధంగా కేంద్ర ప్రభుత్వమున్నదని అర్థమవుతున్నది. ఇలాంటి కేంద్ర చట్టం ఏం చెబుతున్నదంటే ఎవరు ఎంత కరెంటు వినియోగించుకుంటే అంతకు బిల్లు కట్టాలని కేంద్రం చెబుతున్నది. ఈ మధ్య పత్రికలలో వస్తున్న దానిని చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయానికి రైతులు వినియోగించుకునే కరెంటుకు మీటర్లు పెట్టి దాని ద్వారా డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నది. ఇది ఎంత దుర్మార్గమైన చర్య అనేది మనం ఒకసారి ఆలోచన చేయాలి. ఉచితంగా రైతులను అయిదున్నర సంవత్సరాలుగా ఆదుకొని దేశంలోనే ఆదర్శంగా ఉన్న ఈ రాష్ట్రంలో ఇప్పుడు ఎలాంటి చిచ్చు పెడుతున్నదనేది కేంద్రం తెచ్చిన చట్టాన్ని చూస్తే అర్థమవుతున్నది.

కొత్త చట్టాన్ని అమలు చేసినట్లైతే మన రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం కుదరదు. పేదలకు సబ్సిడీలివ్వడం కుదరదు. ప్రైవేటు డోర్లు బార్లా తీయడం తప్ప రాష్ట్రాలపై పెత్తనం చేయడం తప్ప కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం, రాష్ట్రాల విద్యుత్తు సంస్థలను దెబ్బ తీయడమే లక్ష్యంగా ఈ కొత్త చట్టం ఉన్నది. మన డిస్కంలను నాశనం చేయడానికి తప్ప రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకోవడం తప్ప ఇంకొకటి కాదు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే కొత్త చట్టం లక్ష్యం, గమ్యం విద్యుత్తు రంగాన్ని రాబోయే రోజులలో ప్రైవేటుపరం చేయడానికి ఉద్దేశించింది తప్ప ఈ దేశ ప్రజలకు ఏదో న్యాయం చేస్తారనుకోవడం ఎంత మాత్రం కరెక్టు కాదు.

ఇప్పటికే కేంద్రపాలిత ప్రాంతాలలోని డిస్కంలను ప్రైవేటుపరం చేశారు. మనం అనుభవంలో చూస్తున్నాము. అదే విధంగా రాష్ట్రాల డిస్కంలను కూడా ప్రైవేటుపరం చేయడానికి ఇప్పుడు ఈ కొత్త చట్టానికి కేంద్రం అడుగులేస్తున్నది. ఒక దుర్బుద్ధితో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నది. క్రాస్ సబ్సిడీలు ఉండొద్దనడం, డిస్కంలలో సబ్ లైసెన్సు విధానాన్ని ప్రవేశపెట్టడం, ఓపెన్ యాక్సెస్ పెంచడం వంటివన్నీ ప్రైవేటుకు దారితీసే నిర్ణయాలు తప్ప పేదలకు, రైతులకు మేలు చేసే నిర్ణయాలు కాదు.

అదే విధంగా ఇఆర్‌సి సభ్యుల నియామకం కేంద్రం చేతుల్లో పెట్టుకోవడం, స్టేట్ లోడ్ డిస్‌ప్యాచ్ సెంటర్‌ను దేశవ్యాప్త లోడ్ డిస్‌ప్యాచ్ సెంటర్ చేయడం అంటే మన రాష్ట్రం చేతుల్లో ఉన్నటువంటి లోడ్ డిస్‌ప్యాచ్ సెంటర్‌ను కేంద్రం నియంత్రణలోకి తీసుకోవడం వల్ల రాష్ట్రాల హక్కులను, ప్రయోజనాలను హరించడమే ఈ కొత్త చట్టం లక్ష్యం. ఈ కొత్త చట్టం ద్వారా ఏయే పాపాలు చేయబోతున్నారనేది కేంద్రం చూచాయగా చెప్పడం జరిగింది. కాటేయడానికి వస్తున్న కాలనాగులా ఈ కేంద్ర చట్టం ఉంది తప్ప ఇది దేశంలోని పేద ప్రజలకు న్యాయం చేసే చట్టం మాత్రం కాదు. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో పొందుపర్చిన ఉమ్మడి జాబితాలో విద్యుత్తును చేర్చారు. ఆరోజు పెద్దలు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి లాంటి కొంతమంది ఉమ్మడి జాబితాలో చేర్చమని చెప్పింది ఒక ఉద్దేశంతో అయితే ప్రస్తుతం దానిని ఆసరాగా చేసుకొని ఆగం చేస్తున్నది కేంద్ర బిజెపి ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రంగాలను నిర్వహిస్తున్నప్పటికీ ఏదైనా అవసరం పడితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చేదోడువాదోడుగా ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆరోజు నిర్ణయిస్తే ఈ రోజు దానికి తూట్లు పొడుస్తూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వారి చేతుల్లోకి తీసుకొని రాష్ట్రాలను, పేద ప్రజలను, రైతులను నిర్వీర్యం చేసే పరిస్థితి తీసుకొస్తున్నారు.

12.40 మ. ఏదైనా అవసరమైతే రాష్ట్రాలకు కేంద్రం చేదోడు-వాదోడుగా ఉండాలని, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్ణయం తీసుకునే విధంగా ఈ ఉమ్మడి జాబితాలో ఉన్న సమస్యల మీద కేంద్రం రాష్ట్రప్రభుత్వాను ఖచ్చితంగా సంప్రదించిన తరువాతనే నిర్ణయం జరగాలని కోరుతున్నాను. కేంద్రం ఇలాంటి దుర్మార్గమైన చట్టాలు తెస్తాయనే ఆరోజు రాజ్యాంగ నిర్మాతలు స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఉమ్మడి జాబితాల్లోని ఏ అంశంపైనా అయినా నిర్ణయం తీసుకుంటే రాష్ట్రాల సమ్మతి తప్పకుండా ఉండాలని ఆరోజు పెద్దలు రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు. గత కొన్ని సంవత్సరాలుగా మనం మన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చూస్తున్నాం. జిల్లాలకు వెళ్లి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తీసుకుంటుంది. పేద ప్రజానీకానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈవేళ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ విద్యుత్తు చట్టంలో ఒంటెద్దు పోకడలో పోతుంది.

నష్టాల్లో కూరుకుపోయినటువంటి రాష్ట్రాల విద్యుత్తు సంస్థలను కాపాడటానికి సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక దొంగ సాకు చెబుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టం ద్వారా తేనె పూసిన కత్తి లాగా చేస్తుంది తప్ప, మరోటి లేదని తెలియజేస్తున్నాను. గతంలో కూడా ఇలాంటి దొంగదెబ్బలు తీసే చట్టాలు, పాలసీలు తీసుకువచ్చింది. ఉదాహరణకు letter

of credits ఇస్తేనే విద్యుత్తును ఇస్తామనే ఒక నిబంధన పెట్టింది, అది డిస్కంలను చావుదెబ్బ కొట్టే ప్రయత్నం. డిస్కంలు వాటి స్వశక్తి మీద నిలబడకుండా చేయడం కోసం ఇలాంటి షరతులను పెట్టి ఇబ్బంది పెట్టింది.

నిజంగా చెప్పాలంటే, డిస్కంలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి డిస్కంలకు దాదాపు 20 నుండి 30వేల కోట్ల అప్పులుంటాయి. కానీ, విద్యుత్తు పేరుమీద అంతకు మించి మూడు రేట్లు ఎక్కువ సంపాదిస్తుంది బిజెపి ప్రభుత్వం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి National Thermal Power Corporation గానీ, National Hydrology Project గానీ, National Power Corporation గానీ, Neyveli Thermal Power Station సంస్థలన్నీ డిస్కంలకు విద్యుత్తును అమ్ముకోవడం ద్వారా ప్రతి ఏడాది 40, 50వేల కోట్ల రూపాయలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్జిస్తుంది.

అదేవిధంగా విద్యుత్తు ఉత్పత్తికి ఉపయోగించే బొగ్గుమీద కూడా వదిలిపెట్టలేదు. విద్యుత్తు తయారు చేసేటువంటి బొగ్గుమీద కేంద్రం సంవత్సరానికి 24వేల కోట్లు సమకూర్చుకుంటుంది. ఈవిధంగా ఒకపక్క దోచుకుంటూనే రవాణా ద్వారా రైళ్లల్లో బొగ్గు పోతూ ఉంటే, రైల్వే సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండేది కాబట్టి దానిద్వారా కూడా ఈయొక్క సంపాదన చేస్తున్నారు.

High Tension Lines ద్వారా విద్యుత్తు సరఫరా చేయడం వల్ల PGCIL(Power Grid Corporation of India Limited) ద్వారా కూడా కేంద్ర ప్రభుత్వం ఆదాయాన్ని పొందుతోంది. ఇన్ని వర్గాల ద్వారా ఏడాదికి కనీసం ఒక లక్ష కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బిజెపి ఆర్జిస్తుంది. అయినా గానీ, ఈ కొత్త చట్టం తెచ్చి దుర్మార్గమైన ఆలోచనలతో రాష్ట్రాలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుంది. విద్యుత్తు సంస్థలకు కలిగే నష్టం ఇరవై, ముప్పై కోట్లకు మించవు. అలాంటిది కేంద్రం బొగ్గుపై వేసే సెస్ తగ్గించినా, కనీసం విద్యుత్తు ఛార్జీలు తగ్గించినా లేదంటే డిస్కంలకు నేరుగా సహాయం చేసినా డిస్కంలు బ్రతికిపోతాయి. దానిద్వారా పేదలు బాగు పడతారు. రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు సబ్సిడీలు ఇస్తాయి.

కేంద్రం తనకు వచ్చే ఆదాయం వదులుకోదు. కానీ, ప్రతి ఏటా ఇంకా ఎలా పిండాలని కొత్త పద్ధతులు తెస్తూ నష్టాల్లో ఉన్నటువంటి డిస్కంలపై కేంద్రం దొంగ ఏడుపులు ఏడుస్తుంది. కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు ఒదిలిపెట్టి, చేయకూడని పనులను ముందట వేసుకొని లేని, లేని సమస్యలు రాష్ట్రప్రభుత్వాలకు తెస్తుంది. వీటిన్నింటిని దేశ ప్రజలు, మేధావులందరూ గమనిస్తున్నారు. విద్యుత్తు రంగంలో రాష్ట్రాల మధ్య ఏమైనా వివాదాలు ఉంటే కేంద్రం పెద్దన్నగా వాటిని పరిష్కరించాలి గానీ, ఇప్పుడు కేంద్రమే దుర్బుద్ధితో ఈ కార్యక్రమాలన్ని చేస్తుంది. అదేవిధంగా ఏ రాష్ట్రమైనా మరో రాష్ట్రానికి అన్యాయం చేస్తే కేంద్రం జోక్యం చేసుకొని బాధిత రాష్ట్రాలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈవేళ పిట్టల పోరు తీర్చే పిల్లిలా వ్యవహరిస్తుంది తప్ప, మరేమీ చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో దుర్మార్గమైన ఆలోచనలతోని కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం ఉంది.

విద్యుత్తు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన అన్యాయం మామూలు విషయం కాదు, చాలా ఉంది. కొత్తగా వచ్చిన రాష్ట్ర సంబరాలు ఇంకా మరవకముందే పోలవరం మండలాలను తీసుకొనిపోయి ఆంధ్రప్రదేశ్‌లో కలిపింది. 365 రోజులు 460 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే లోయర్ సీలేరు హైడల్ పవర్ ప్లాంటును అప్పనంగా ఆంధ్రప్రదేశ్‌కు అప్పజెప్పింది. ఇది లోయలో ఉంటుంది. దానినుండి వచ్చే విద్యుత్తు ద్వారా రూ.500కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు అప్పజెప్పడం వల్ల అంతే మొత్తాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతోంది. ఈ రకంగా నరేంద్ర మోడీ గారు తెలంగాణకు చేసిన ఈ శాశ్వత అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని క్షమించరు.

విభజన బిల్లు ప్రకారం రాష్ట్రంలోని విద్యుత్తు ప్లాంట్ల ద్వారా తెలంగాణకు 53.89 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 46.11 శాతం విద్యుత్తు వాటా రావాలి. కానీ, ఆంధ్రప్రదేశ్ నుండి రావాల్సిన 2465 మెగావాట్ల విద్యుత్తు వాటా రాలేదు. దీంతో ప్రారంభంలో మనందరం ఐదారు మాసాలు ఎన్నో ఇబ్బందులను అనుభవించాం. ఏపి జెన్కో కృష్ణపట్నం హిందూజా హైడల్ ప్లాంట్ల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్తును ఎగ్గొట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏకపక్షంగా విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను పూర్తిగా రద్దు చేసింది.

మనల్ని ఇబ్బంది పెట్టాలని, కొత్త రాష్ట్రంలో రైతులు ప్రభుత్వంపైకి తిరగబడాలని ఏకపక్షంగా వీటన్నింటినీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. మాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మోడి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం. ఉలకదు, పలకదు ఈ నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం. కేంద్రం జోక్యం చేసుకోదు కదా, తెలంగాణకు న్యాయం చేయలేదు. రాష్ట్రం విడిపోయినా సరే, ఇంకా ఆంధ్ర ఉద్యోగులు తెలంగాణ విద్యుత్తు సంస్థలో ఈరోజుకు కూడా పని చేస్తున్నారు. ఇప్పటికీ

ఆరేండ్లయింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడి. కానీ, ఆ సమస్య పరిష్కారం కాదు. ఒక పెద్దన్నగా ఉండాల్సిన బిజెపి నరేంద్రమోడి ప్రభుత్వం ఈరోజుకు కూడా ఆ సమస్యను నానుస్తూ, నానుస్తూ రాష్ట్రాలను ఇబ్బందులు పెట్టే కార్యక్రమం చేస్తుంది.

ఈ రకంగా కేంద్ర విద్యుత్తు సంస్థల ఆస్తుల విభజనలోనూ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసింది. ఇట్లా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన అన్యాయాలను చెప్పుకొంటూ పోతే పెద్ద చరిత్ర అవుతుంది. చేసిన అన్యాయాలు చాలవన్నట్లు ఈ కొత్త విద్యుత్తు చట్టం తేవడం వల్ల మళ్లీ కొత్త అన్యాయాలకు నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం పూనుకుంది. ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కొత్త విద్యుత్తు చట్టం వల్ల రైతులకు ఉచిత విద్యుత్తును అందించడంతోపాటు పేద వర్గాలను ఆదుకునే విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుంది.

ఇందాక నేను చెప్పినట్లు, పెద్దఎత్తున రైతుల్లో అనుమానాలు ఉన్నాయి. మీటర్లు పెట్టి పాత రోజుల్లో డబ్బులు వసూలు చేసి ఇబ్బందులు పెట్టినట్లు, మళ్లీ మీటర్లు పెట్టి ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తుంది. కాబట్టి, ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని వేడుకుంటున్నాను. మీరు పోరాడండి, ఈ చట్టంలో ఇంకా లోతుకు పోయి రైతులను ఇబ్బందులు పెట్టే అంశాలు ఏమున్నాయో తెలుసుకొని తెలంగాణ రైతాంగానికి తెలియజేయాల్సిన అవసరముందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఈ విషయాలన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు సభ ద్వారా ప్రజలకు సవివరంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

12.50 మ. కొత్త విద్యుత్తు చట్టం వలన రైతులనే కాదు, పేద వర్గాల ప్రజలను కూడా ఆదుకునే విధానాలను అవలంబిస్తున్న తెలంగాణ రాష్ట్రం ఎంతో నష్టపోతుంది. రాబోయే రోజుల్లో మిగులు విద్యుత్తు రాష్ట్రంగా మారడానికి పరుగులు పెట్టనున్న మన రాష్ట్రం ఈరోజు దిగులు పడవలసిన పరిస్థితి వచ్చింది. వాస్తవాలు కచ్చితంగా ప్రజలకు తెలియజేయాలి. ఈరోజు దేశం అంతా దీనిగురించి చర్చ జరుగుతున్నది. మేధావులంతా చర్చ చేస్తున్నారు. చాలా రాష్ట్రాలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా లోలోపల కుమిలిపోతున్నాయి. బిజెపి మిత్రపక్షమైన తమిళనాడు రాష్ట్రంలోని అన్నాడిఎంకె ప్రభుత్వం కూడా దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. అయినా సరే, కేంద్రం ఇంతటి ప్రజా వ్యతిరేక చట్టాన్ని తీసుకునిరావడానికే మొగ్గు చూపడం దురదృష్టకరం. మన ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు ఇప్పటికే ఈ కొత్త విద్యుత్తు చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ రాశారు. ఈ చట్టం రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం చేస్తుందని, రాష్ట్ర విద్యుత్తు రంగానికి మరణ శాసనం లిఖించే చట్టం తప్ప, దీనిని కచ్చితంగా ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. దీనిని అందరూ కచ్చితంగా వ్యతిరేకించవలసి ఉంది. అమలు కాకుండా చూడవలసిందే. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో యావత్ దేశాన్ని ఒకటి చేసి, కొట్లాడాలి. ముఖ్యమంత్రిగారి పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు, అదే విధంగా ప్రజా ప్రతినిధులు అండగా ఉంటారు.

سی ایم صاحب! آپ آگے بڑھو، ہم آپ کے ساتھ ہیں۔

جے تلنگانہ، جے کے سی آر۔ شکریہ صاحب۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర) :- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఈరోజు స్వల్పకాలిక చర్చ కొరకు ప్రవేశపెట్టిన సబ్జెక్టు "Achievements of Power Sector in Telangana State, proposed New Electricity Amendment Bill by the Central Government and the Fire Mishap in Srisailam Power Plant". ఇందులో ప్రధానంగా మూడు అంశాలు ఉన్నాయి.

ఒకటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి విద్యుత్తు, దాని సరఫరా, అందువల్ల కలిగిన లాభాలు, గతంలో ఎదురైన కష్టాలు వాటికి సంబంధించినవి.

రెండవది కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి బిల్లుకి సంబంధించిన చర్చ.

మూడవది శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో ఆగస్టు 20వ తేదీన జరిగినటువంటి ప్రమాదం.

ఈ మూడు అంశాల గురించి మాట్లాడేముందు, మొదటి అంశం– రాష్ట్ర ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తరువాత క్వాలిటీ పవర్ ఇస్తున్నాము, గత ప్రభుత్వాల హయాంలో ఏమీ జరగలేదు, అంతా మేమే చేశాం. రాష్ట్రం వచ్చేముందు అంతా చీకటిగా ఉంటుంది అని రకరకాల అభిప్రాయాలు ఉండేవని చెబుతున్నారు. సరే, ఈ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్తు మనకు అందుబాటులోకి వచ్చిన అంశం వాస్తవమే. స్థాపిత సామర్థ్యం 15,888 మెగావాట్లకు వచ్చిన మాట కూడా వాస్తవమే. అయితే పవర్ డిస్ట్రిబ్యూషన్‌గాని, విద్యుత్తు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చిన విషయంగాని, ఇప్పుడున్న కెపాసిటీగాని ఇవి అన్నీ కూడా కేవలం ఈ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే

జరిగింది, అది మీరే చేశారనడం కరెక్టు కాదు. గత ప్రభుత్వాలు మొదలుపెట్టినటువంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం, లేదా ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు వీటన్నిటి వలన ఈరోజు మనం ఈ ఫలితాలను పొందగలుగుతున్నాము. ఉదాహరణకి ఈ రాష్ట్రంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న ప్రాజెక్టులు కేటిపిఎస్‌గాని, ఎన్‌టిపిసిగాని, సింగరేణి జైపూర్ ప్రాజెక్టుగాని, భూపాలపల్లిగాని, శ్రీశైలం, నాగార్జునసాగర్ హైడల్ పవర్ ప్రాజెక్టులుగాని, జూరాల, పులిచింతల ఇటువంటివన్నీ కూడా గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు మనకు అందించిన ప్రాజెక్టులు. అందుకని మనం వారికి కనీసం కృతజ్ఞతాపూర్వకంగానైనా ఒక మాట చెబితే బాగుంటుంది. వాళ్లు ఏమీ చేయలేదు, అన్నీ మేమే చేశాము అంటే కరెక్టు కాదని నేను భావిస్తున్నాను. అలాగే ఈ రాష్ట్రం విభజన జరిగేటప్పుడు కూడా తెలంగాణ మీద ఉన్న ప్రత్యేక ప్రేమతో ఆనాడు యుపిఎ చైర్‌పర్సన్‌గా ఉన్న శ్రీమతి సోనియా గాంధీగారు ఈ రాష్ట్రానికి మేలు జరగాలి, విద్యుత్తుకి ఇబ్బందిగా ఉంటుందనే ఆలోచనతో 53.9 శాతం power generationలో తెలంగాణ రాష్ట్రానికి వాటా ఉండాలని చెప్పి, ప్రత్యేకంగా ఆ విభజన చట్టంలో పొందుపరచినందుకు సోనియా గాంధీగారికి ధన్యవాదాలు చెప్పాలని నేను భావిస్తున్నాను.

మేమే అన్నీ చేశాం అని చెప్పుకునే మీరు, మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదలుపెట్టినవి రెండే రెండు ప్రాజెక్టులు. ఒకటి భద్రాద్రి, రెండు యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులు. వాటితోపాటు ఛత్తీస్‌ఘడ్ నుండి వెయ్యి మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు కొరకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు చేసుకున్నారు. ఈ మూడు తప్ప, మీరు వచ్చిన తరువాత అదనంగా, కొత్తగా పెట్టినటువంటి ప్రాజెక్టులు రాష్ట్రంలో మరేమైనా ఉన్నాయా? ఏం లేవు కదా?

(అంతరాయం)

సోలార్ విద్యుత్తు గురించి కూడా చెబుతాను. అయితే అంతకంటే ముందు గతంలో ఉన్న విద్యుత్తు గురించి కూడా చెప్పుకోవలసి ఉంటుంది. మీరు మొదలుపెట్టిన దాంట్లో కూడా భద్రాద్రి పవర్ ప్లాంటులో సబ్‌క్రిటికల్ టెక్నాలజీ అనే ఔట్‌డేటెడ్ టెక్నాలజీతో హడావుడిగా మొదలుపెట్టి, రాష్ట్రం మీద చాలా భారం పెడుతున్నారని చెబుతున్నాను. యాదాద్రి అయితే ఇంతవరకు ప్రొడక్షన్‌కే రాలేదు. అటువంటప్పుడు మొత్తం మీ వల్లనే నిమిషం కూడా ఖాళీ లేకుండా పవర్ వచ్చిందంటే ఎలా సాధ్యం? దేశ వ్యాప్తంగా విద్యుత్తు సమస్య ఏర్పడుతున్నదని ఆనాడున్న ప్రభుత్వం భావించి, అనేక పవర్ ప్రాజెక్టులను మొదలు పెట్టడం, ప్రైవేట్‌పరంగా కూడా ప్రాజెక్టులు మొదలు కావడం కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు. అసలు ఈరోజు దేశం మొత్తం మీద సర్‌ప్లస్ పవర్ ప్రొడక్షన్ ఉంది. చాలా చోట్ల పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు లేకుండా పెట్టిన పవర్ ప్రాజెక్టులు మూసేసుకుంటున్నారు. ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఆ రకంగా మనం కొత్త ఫేజ్‌లోకి అడుగుపెట్టాము. అందులో భాగంగానే ఇక్కడ కూడా విద్యుత్తు అందుబాటులోకి వచ్చింది.

ఇక రెండవ అంశం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బిల్లు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి చాలా ప్రమాదం అనే అంశంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అసలు జిఎస్టీ దగ్గర నుండే మనం మాట్లాడవలసి ఉండేది. రాష్ట్రాలకు ఉన్నటువంటి అధికారాలు సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వం చేతిలో పెట్టడం అనేది కరెక్టు కాదు. మనం స్వతంత్రంగా ఏ నిర్ణయాలు తీసుకోలేని ప్రమాదం ఏర్పడుతుంది. ఈ దేశంలో ఉన్నటువంటి అనేక రాజకీయ పార్టీలు ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క రాష్ట్రంలో అధికారంలో ఉండొచ్చు. మొత్తం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి పోతే, రేప్పొద్దున మిగతా రాష్ట్రాల్లో ఉన్నటువంటి వేరే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కంట్రోల్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది ఫెడరల్ స్పిరిట్‌కి చాలా ప్రమాదకరం.

అధ్యక్షా, తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే అసలు ఈ బిల్లు కేంద్రంలో ప్రవేశపెట్టారా, ఒక వేళ ప్రవేశపెట్టక పోతే, ఆ బిల్లులో చేర్చడం కొరకు దీనిమీద రాష్ట్రప్రభుత్వ సలహాలు, సూచనలు అడిగారా? వాళ్లు ఒక వేళ ఆ రకంగా కూడా అడగకపోతే మన నిర్ణయం ఏ రకంగా ఉండాలి? అడిగితే మన స్టాండ్ ఏ రకంగా ఉండాలి? కాబట్టి అన్ని రాజకీయ పార్టీలతో విస్తృతంగా చర్చ జరగాలి. అప్పుడు మనం చెప్పవలసిన సలహాలు, సూచనలు చెప్పాలి. వాళ్లు మీడియా ద్వారా వొదిలిపెట్టిన అనేక రకాల అభిప్రాయాలు చాలా గందరగోళంగా కూడా ఉన్నాయి. ఆ కన్ఫ్యూజన్ ఏమిటి? ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సబ్సిడీ, రేపు ఆ బిల్లు వస్తే సబ్సిడీలను ఆపేస్తారు. మరొకటి రైతులకు ఇచ్చేటటువంటి సబ్సిడీని కూడా ఆ బిల్లు పాస్ అయితే కనుక, రైతులకు కూడా ఇబ్బంది ఉంటుందనేది మరొక గందరగోళ పరిస్థితి.

1.00 మ. మూడవది, కన్స్యూమర్ పవర్ పర్చేజ్ చేసుకోడానికి ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఎవరి దగ్గర పడితే వారి దగ్గర పవర్ కొనుక్కోడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆ విధంగా ఏర్పడడం వలన డిస్కంల మీద భారం పడడంతోబాటు ప్రమాదం కూడా ఏర్పడుతుంది. ఇవన్నీ వాస్తవమేనా? రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించి ఆయా రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే ప్రజల అవసరాల దృష్ట్యా ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క రంగానికి సంబంధించి సబ్సిడి ఇచ్చుకుంటూ పోతుంది. రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడి ఇవ్వద్దని చెప్పడానికి కేంద్ర

ప్రభుత్వానికి ఏ రకమైన అధికారం ఉంటుంది? ఒక ఎస్సీ లబ్ధిదారులకు, రైతులకు రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ ఇస్తానంటే, కేంద్ర ప్రభుత్వం ఏ రకంగాబ్లాక్‌చేయడానికి చూస్తుంది అనే విషయాలపై కూడా సీరియస్‌గా చర్చ జరగాలి. దీనికి సంబంధించిన సమాచారం రాష్ట్ర ప్రజలకు పూర్తి స్థాయిలో ఇవ్వాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అవసరమనుకుంటే, దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఈ రంగానికి సంబంధించిన పెద్దలను, రాజకీయ పార్టీల అధ్యక్షులను, నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటు చేయండి. పవర్ అనేది ప్రతి మనిషిజీవితాలతో ముడి పడి ఉంది. ముడిపడిన అత్యంత అవసరమైన శాఖకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకుని వస్తే, మనందరి పరిస్థితి ఏమిటి? క్రాప్ సబ్సిడీకి కూడా ఇబ్బంది వస్తుందని చెప్తున్నాను. క్రాప్ సబ్సిడీకి ఏ రకమైన, ఎటువంటి ఇబ్బంది వస్తుందనేది సభకు తెలియాల్సిన అవసరం ఉంది. క్రాప్ సబ్సిడీకి సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఒక రేటు ఫిక్స్ చేసి ఈ రేటుకే ఇస్తామని అంటే కేంద్ర ప్రభుత్వం వద్దని చెప్తుందా? ఈ విషయాలను ఆలోచన చేయాలి. ఇటువంటి ప్రశ్నే ఎవరో అడిగితే మంత్రిగారు సమాధానం చెప్తూ ఇఆర్‌సిలను నియమించుకునే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికే ఇస్తున్నారని చెప్తున్నారు. అటువంటిది ఏమీ లేదని వాళ్లు చెప్పినట్లు నేను పేపర్లో చదివాను. వాళ్లు సభలో కూడా సమాధానం ఇవ్వడం జరిగింది. ఇఆర్‌సి సభ్యులను నియమించుకునే విషయమై స్టేట్ ఇఆర్‌సిలను ప్రస్తుత క్రమంలోనే ఉన్నది ఉన్నట్టుగా కంటిన్యూ చేసుకుంటాము. మేము ఏమీ రిస్ట్రిక్ట్ చేయడంలేదు. ఒక్క నేషనల్ కమిటి మాత్రం మేము వేయబోతున్నాము. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తరపు నుండి ఇద్దరిని మరియు ఆయా రాష్ట్రాల నుండి ఒకరిని పెట్టుకోడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

అదే విధంగా స్టేట్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ అనే దానిని అదే విధంగా కంటిన్యూ చేస్తాము. అది రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందని చెప్తున్నారు. మరి ఏది కరెక్ట్ అనేది క్లారిటీ లేదు. కాబట్టి, దాని మీద కాంగ్రెస్ శాసనసభ పక్షం నుండి స్పష్టంగా చెప్పడానికి మాకు అవకాశం లేకుండా పోతుంది. కాకపోతే, ఫెడరల్ స్పిరిట్‌కి సంబంధించి, ఈ సబ్జెక్ట్ స్టేట్ గవర్నమెంటుకు సంబంధించింది కాబట్టి, దీని మీద కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయాలు చేయాలన్నా, ఏ చర్చ జరగాలన్నా, ఏ రకమైన బిల్లు తీసుకురావాలన్నా ఆయా రాష్ట్రాలతో తప్పనిసరిగా మాట్లాడాలి. రాష్ట్రాల అధికారాలను ఎట్టి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకోడానికి ఒప్పుకునే సమస్య ఉత్పన్నం కాదని చాలా స్పష్టంగా చెప్తున్నాను. భారత రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీగా మా స్టాండ్ చాలా స్పష్టంగా చెప్తున్నాను. ఆ స్టాండ్ తీసుకునే క్రమంలో రాష్ట్రప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఏదైనా ఉంటే, దానిని ఏ రకంగా చేద్దామనే విషయంలో మీరు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలతో మాట్లాడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టులో జరిగిన ప్రమాదం అనేది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరం. మన వద్ద ఉన్న సింగరేణి కాలరీస్‌లో చాలా లోతుల్లోకి వెళ్లి పని చేస్తుంటారు. అదేవిధంగా హైడల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కూడా చాలా లోతుల్లోకి వెళ్లి పని చేస్తారు. కాబట్టి, సేఫ్టీ టన్నల్స్, సేఫ్టీ మెజర్స్ సీరియస్‌గా ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు మెజర్స్ తీసుకుంటూ, వాటిపైన తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలి. ఇక్కడ కూడా సేఫ్టీ టన్నల్ ఉంది. ఈ ప్రమాదం జరిగే నెల రోజుల ముందే అక్కడకు వెళ్లి ఇన్స్‌పెక్షన్ కూడా చేసి వచ్చారని పేపర్లో చదివాము. కానీ, ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అంత పెద్ద బ్యాటరీల్లో పొగ కమ్ముకున్నప్పుడు దానిని కంట్రోల్ చేయడానికి కావాల్సినంత పెద్ద ఎత్తున ఉపయోగించే మిషనరీ మాత్రం అందులో లేదని పత్రికల్లో చదివాము.

నేను రాష్ట్రప్రభుత్వాన్ని ఏమి కోరుతున్నానంటే, జరిగింది యాక్సిడెంటు. కాబట్టి, అది మీ తప్పా, మా తప్పా అనే దాని కంటే, ఇటువంటి తప్పులు జరిగినప్పుడైనా మనం దానిలో నుండి కొన్ని పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇటువంటివి ఉత్పన్నం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు ఏ రకంగా తీసుకోవాలి అనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా హైలెవెల్ కమిటి వేయాలి. ఆ కమిటీలో ఆ ప్రమాదానికి సంబంధించిన సంఘటన ఎందుకు జరిగింది, అక్కడ ల్యాప్సెస్ ఏమి ఉన్నాయి, తీసుకోవాల్సిన చర్యలేమిటి, భవిష్యత్తులో ఆ విధంగా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి అనే అంశాలపై ఒక కమిటి వేయాలని నేను సీరియస్‌గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఆ ప్రమాదం సంభవించినప్పుడు మా పార్టీకి (సంబంధించిన కొద్ది మంది నాయకులు అక్కడికి వెళ్లి వాళ్లను పరామర్శిద్దామని అంటే నేనేమీ పేర్లు తీసుకోవడంలేదు.) అక్కడికి పోనివ్వకుండా వారిని అరెస్ట్ చేసిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి, రకరకాల అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆ కమిటీతోబాటు, ముఖ్యంగా సింగరేణి కాలరీస్ చాలా జిల్లాల్లో వ్యాప్తి చెంది ఉంది. హైడల్ ప్రాజెక్టుకు సంబంధించినవి కూడా కొన్ని ఉన్నాయి. కాబట్టి, అవసరమనుకుంటే ఒక హౌస్ కమిటీని వేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఆ హౌస్ కమిటీకి మిగతా అధికారులను, టెక్నికల్

ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడి కావాల్సిన మెజర్స్, సూచనలు ఈ రాష్ట్రానికి, శాసనసభకు చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

నా ప్రసంగం ముగించే ముందు నేను ఇంకో విషయం చెప్పదలచుకున్నాను. కరోన సందర్భంగా విద్యుత్తు బిల్లులు విపరీతంగా పెరిగాయి. పెరగడం అంటే మార్చి, ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన బిల్లును ఒకటే బిల్లుగా తీసుకోవడం వలన స్లాబ్ సిస్టమ్ మారి ఒక స్లాబ్ నుండి రెండో స్లాబ్‌లోకి, రెండో స్లాబ్‌లో నుండి మూడవ స్లాబ్‌లోకి జంప్ అయిపోయి ఆ బిల్లు చాలా ఎక్కువగా రాష్ట్రం మొత్తం మీద బిల్లులు వచ్చాయి. చివరికి నాకు కూడా మూడు నెలలకు యాభై ఐదు వేల రూపాయల బిల్లు వచ్చింది. ఎందుకు వచ్చింది అంటే వచ్చిందని చెప్తున్నారు. ఇదే విధంగా గ్రామాల్లో కూడా ఉంది. శాసనసభలో ఈ చర్చ జరుగుతుందని మీరు ముందే సమాచారం ఇచ్చి ఉంటే, నేను ఆ బిల్లులు తీసుకుని వచ్చేవాడిని. హఠాత్తుగా చర్చను చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన బిల్లులన్నింటినీ ఏ నెలకు ఆ నెల స్లాబ్‌గానే తీసుకోవాలి. బిల్లులు తీసే వాళ్లు ఆ సమయంలో వెళ్లలేదు. కాబట్టి, బిల్లులు ఆ విధంగా వచ్చి ఉంటాయి. కాబట్టి, ఏ నెలకు సంబంధించిన రీడింగ్‌ని ఆ నెలకు తగ్గట్టుగా తీసుకుని రెక్టిఫై చేయాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ, బిల్లులు, హౌస్ కమిటీ మరియు విద్యుత్తుకు సంబంధించిన మూడు అంశాలకు సంబంధించి మా ఆలోచనలు స్పష్టంగా చెప్పాము. వీటిపై ముఖ్యమంత్రిగారు సమాధానం సంతృప్తికరంగా ఉంటే ఫరవాలేదు. లేదంటే నాకు మళ్లీ అవకాశం ఇవ్వండి. నా వద్ద ఇంకా కొంత సమాచారం ఉంది. ఆ సమాచారాన్ని కూడా నేను తమరితో షేర్ చేసుకుంటాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, శాసనసభలో జరిగిన చర్చలో పెద్దలు పాషా ఖాద్రిగారు, గంప గోవర్ధన్‌గారు, మల్లు భట్టి విక్రమార్క గారు వారి అభిప్రాయాలను తెలియజేశారు. ప్రధానంగా పాషా ఖాద్రిగారు ప్రభుత్వ చర్యలను అభినందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు రెండు మూడు విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు.

1.10 మ. మాదన్నపేటలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ కావాలన్నారు. ఓల్డ్ సిటి లో ఇప్పటికే ఇచ్చావము. అండర్ గ్రౌండ్ కేబుల్‌కు సంబంధించి వారు ప్రస్తావించారు. ఇప్పటికే 206 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్ కేబుల్‌ను పూర్తి చేశాము. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడ కొత్తగా 15 సబ్‌స్టేషన్లు మంజూరు చేశాము. 9 సబ్‌స్టేషన్లు పూర్తి అయ్యాయి. మిగతా వాటి పనులు పురోగతిలో ఉన్నాయి. పేట్లబూరుజుకు సంబంధించి కోర్టులో స్టే ఉన్నది. ఆ స్టే వెకేట్ చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. త్వరలోనే వెకేట్ చేయించి పూర్తిచేయిస్తాము. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓల్డ్‌సిటీలో విద్యుత్తు వ్యవస్థను మెరుగుపరచడానికి దాదాపు రూ.1,332కోట్లు ఖర్చు పెట్టి అన్ని రకాల సమస్యలను తీరుస్తున్నాము. గౌరవసభ్యులు మా వద్దకు, ముఖ్యమంత్రిగారి వద్దకు తీసుకొస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాము. అదేవిధంగా అక్కడ స్టాఫ్ కొరత ఉందని చెప్పారు. 2500 మంది కొత్తగా జెఎల్ఎమ్‌లను నియమించుకుంటున్నాము. త్వరలోనే ఆ సమస్య కూడా పరిష్కారమవుతుంది. అక్కడ సరిపడా స్టాఫ్‌ను వేస్తామని తెలియజేస్తున్నాము.

భట్టి విక్రమార్కగారు కొన్ని విషయాలను లేవనెత్తారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యుత్తు లేదని మేము అన్నట్లుగా వారు మాట్లాడారు. మేము ఆ విధంగా చెప్పలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి 7778 MWs., స్థాపిత సామర్థ్యం ఉన్నది. ప్రస్తుతం 15000 MWs., స్థాపిత సామర్థ్యాన్ని దాటిన మాటను మాత్రమే మేము చెప్పాము. గతంలో విద్యుత్తు లేదనే మాటను మేము చెప్పలేదు, గతంలో విద్యుత్తు ఉన్నది. గతంలో హైదరాబాదు సిటీలో సుమారు రెండు నుంచి నాలుగు గంటలు విద్యుత్తు కోతలు ఉండేవి, ఉన్నాయనే చెప్పాను. గ్రామాలల్లో ఆరు నుంచి ఎనిమిది గంటలు విద్యుత్తు కోత ఉండెది. రైతాంగానికి 12గంటలుపైన విద్యుత్తు కోత, ఒక్కోసారి మూడు, నాలుగు గంటలు మించి ఇవ్వలేదు. అన్ని విషయాలు ఉన్నది ఉన్నట్లు చెప్పాము. గతంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏమేమి ఇచ్చిందో చెప్పాము. ఏ విషయం కూడా చెప్పకుండా లేము.

ఇక మీరు మా ప్రభుత్వమే ఆరోజు ప్రాజెక్టులన్నీ తయారు చేసి వెళ్లిందని చెప్పారు. ఆ ప్రాజెక్టులు కూడా మీ కాలంలో ప్రారంభించినవి, మీరు ఎంత పనిని పూర్తి చేశారనే వివరాలు మా వద్ద స్పష్టంగా ఉన్నాయి. ఈ విషయం గౌరవ సభ్యులకు తెలియజేయాలి. జూరాల ప్రాజెక్టు 2014వ సంవత్సరం నాటికి 10 శాతం పని ప్రారంభమైనది ఆ 10శాతం కూడా ఇతర పనులకు సంబంధించినది. మిగతా 90 శాతం పనులు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే పూర్తి చేశాము. పులిచింతల ప్రాజెక్టును ప్రారంభం మాత్రమే చేశారు, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని కూడా పూర్తి చేశాము. కెటిపిపి స్టేజ్-2, 600

మెగావాట్లతో ఉన్నది అది కూడా గతంలో 30శాతం మాత్రమే పని పూర్తయింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిరోజూ ఒకసారి మాట్లాడుతూ ఎంత వరకు పనులు పూర్తవుతున్నాయని ప్రతి నిత్యం వెంటపడి రెండు సంవత్సరాలల్లో పూర్తి చేయగలిగాము. కెటిపిఎస్ స్టేజ్-5కి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రారంభం చేసి భారతదేశంలోనే రికార్డు స్థాయిలో పూర్తి చేయగలిగాము. ఇది 200 మెగావాట్లు, మేమే ప్రారంభించి పూర్తిచేశాము. ఎస్‌టిపిపి సింగరేణి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేనాటికి 20 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ముఖ్యమంత్రిగారు స్వయంగా అక్కడ సందర్శించి దాని పురోగతి తెలుసుకుని అనుకున్న సమయంలో పూర్తి చేయగలిగాము. అది 1200మెగావాట్లు. భద్రాది ప్రాజెక్టు రాష్ట్రం వచ్చి మేము అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రారంభించాము. దురదృష్టవశాత్తు దాని వెనకాల ఎవరున్నారో మనకు తెలుసు ఎన్‌జిటి కేసులు వేసి ఆపడం వల్ల ఆలస్యం అయింది. దాని వల్ల రెండు ప్రాజెక్టులు పూర్తయ్యాయి, మిగతా ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి అవుతాయి.

వారు అధికారంలో ఉండగానే మొత్తం పనులన్నీ పూర్తి చేసి వెళ్లినట్లుగా మాట్లాడుతున్నారు. మీరు ఉన్నప్పుడు మొత్తం చేసిపోతే ఎందుకు రాష్ట్రం చీకట్లతో ఉన్నది? రైతాంగం ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు? దేశమంతటా విద్యుత్తు వచ్చింది, ఆ విద్యుత్తే మీకు వచ్చిందనే మాటను మాట్లాడుతున్నారు. దేశమంతటా విద్యుత్తు వస్తే, అన్ని రాష్ట్రాలల్లో 24 గంటల విద్యుత్తు ఎందుకు ఇవ్వడం లేదు? పంజాబ్, రాజస్థాన్‌లో మీ పార్టీనే అధికారంలో ఉన్నది కదా, ఎందుకు అక్కడ రైతాంగానికి 24గంటల విద్యుత్తును ఇవ్వలేకపోతున్నారు? అన్ని మేమే చేసిపోయాము, మేము చెట్లు పెట్టిపోతే మీరు వచ్చిన తర్వాతే కాసిందట్లుగా మాట్లాడుతున్నారు. ఈ విషయం దేశప్రజలకు, రాష్ట్రప్రజలందరికి తెలుసు. భారతదేశంలో 2018నుంచి ఇప్పటివరకు రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే తప్ప మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడానికి ఎందుకు ముందుకు రాలేదో తెలియజేయాలి. అక్కడ మీరు చాలా సీనియర్ పరిపాలకులు, సీనియర్ పార్టీలు, పెద్ద అనుభవం ఉన్నవాళ్లు మీరు పెట్టిన చెట్లే మాకు వచ్చాయంటే ఇంతకుమించిన అసత్యం మరొకటి ఉండదు. మీరు ఎన్ని మాట్లాడినా, ఎన్ని చెప్పినా ఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ రంగంలో ఎటువంటి అభివృద్ధి వచ్చింది, విద్యుత్తు విషయంలో ఏలాంటి అభివృద్ధి వచ్చిందనే విషయం ప్రజలకు తెలుసు.

గతంలో మీ ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే మీరు ఒక్కరు కూడా మాట్లాడలేదు, మీరు కూడా అప్పుడు సభలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మీ బ్రతుకులు చీకటైపోతాయనే మీ ముఖ్యమంత్రిగారే మాట్లాడారు. తెలంగాణలో పరిశ్రమలు లేకుండా మొత్తం వెళ్లిపోతాయని మీ సాక్షిగానే చెప్పారు. మీ సాక్షిగానే తెలంగాణ రైతాంగం మొత్తం గ్రామాలను వదిలిపెట్టి పట్టణాలకు వలస వస్తారని చెప్పారు. ఆ రోజు మీరు ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఆనాడు మీరు కానీ, మీ ప్రభుత్వంలో ఉన్న తెలంగాణ మంత్రులు కానీ ఒక్క అక్షరం కూడా మాట్లాడలేదు. ఆయన చెప్పింది నిజమని మీరు ఆరోజు ఒప్పుకున్నారు. మా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆరోజు ఉద్యమనాయకుడుగా 24 గంటలు సమయం తీసుకోకుండా స్పష్టమైన విషయాన్ని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్తు ఎక్కడ నుంచి వస్తుంది, ఏ విధంగా వస్తుంది సంవత్సరం లోపే విద్యుత్తు విషయాన్ని సరిచేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మీ ద్వారా రాష్ట్ర ప్రజానికానికి మరో విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏదేశంలో ఏ రాజకీయనాయకుడు ఎక్కడ చెప్పనటువంటి ప్రతికూల విషయాలను ఎన్నికలల్లో ప్రస్తావించారు. 2014వ సంవత్సరం ఎన్నికలకు ముందు విద్యుత్తు విషయంలో మనకున్న ఇబ్బందులు నాకు తెలుసు, నేను తెల్లారేసరికి మాయ చేస్తానని చెప్పడం లేదు, ఒక్క సంవత్సరం సమయం ఇవ్వండి, తప్పకుండా సరి సరిచేస్తాను, మూడేళ్లల్లో మీకు పూర్తి స్థాయిలో విద్యుత్తును అందిస్తానని ప్రతి బహిరంగ సభలల్లో చెప్పారు.

ప్రజలు సంవత్సరం సమయం ఇచ్చారు, కానీ ముఖ్యమంత్రిగారు సంవత్సరం సమయం తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రం జూన్ నెలలో వస్తే, ఆరు నెలల్లోనే అంటే నవంబర్ నాటికే ఒక్క వ్యవసాయ రంగానికి తప్ప మిగతా అన్ని రంగాలకు 24 గంటలు విద్యుత్తును అందించిన రాష్ట్రంగా, ఆరు నెలల్లోనే విద్యుత్తును చక్కపెట్టిన పరిపాలనాదక్షుడిగా కేసీఆర్‌గారు ఆరోజే నిరూపించుకోగలిగారు. ప్రజలకు మా ప్రభుత్వం మీద విశ్వాసం దాని వల్లే పెరిగింది. ఆ తర్వాత ఒక్క సంవత్సరంలో రైతాంగానికి 9గంటల విద్యుత్తును ఇచ్చాము. మూడేళ్ల పూర్తయ్యేనాటికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తును ఇవ్వగలుగుతున్నాము. ఈ రాష్ట్రంలో విద్యుత్తుతో ఇబ్బందిపడుతున్న వాళ్లు కేవలం పవర్ జనరేటర్లు అమ్ముకునే వాళ్లు, మోటార్ రిపేర్ షాపుల వాళ్లు. ముఖ్యమంత్రిగారు ఇంత బాగా ఎందుకు చేశారని బాధపడుతున్న మూడో వర్గంవారు ఎవరో ప్రజలకు తెలుసు. అవే మాటలు మనకు ఈరోజు

కనపడుతున్నాయి. మీరు చేసింది మేము చెప్పలేదని మమ్మల్ని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు చేసిన దానిని అంగీకరించే తత్వం మీకు ఎందుకు లేదు? మా ముఖ్యమంత్రిగారిని పొగడమని మేము అనడం లేదు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతాంగం కానీ, ఇతర వర్గాలు కానీ, ప్రజలు కానీ ఇబ్బందులు లేకుండా ఉన్నారనే విషయాన్ని మీరెందుకు అంగీకరించలేపోతున్నారో చెప్పాలి.

మేము ఉన్నది ఉన్నట్లుగా రాష్ట్రం వచ్చే నాటికి 7778 MWs., స్థాపిత సామర్థ్యం ఉన్నదనే విషయాన్ని చెప్పాము. మీరు ప్రజలకు ఎన్ని గంటలు విద్యుత్తు ఇచ్చారు, ఎన్ని గంటలు ఇవ్వలేదని కూడా చెప్పాము తప్ప ఒక్క అక్షరం కూడా అసత్యం చెప్పలేదు. మేము అధికారికంగా రాసి ఇచ్చాము. రాష్ట్రం వచ్చేనాటికి నిజంగా రైతాంగం ఆత్మహత్యలు లేకుండా ఉండేదా? పవర్ హాలీడేలు లేవా? విద్యుత్తుకోసం పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్కునద్ద ధర్నా చేసిన సందర్భం ఆనాడు ఒక్క తెలంగాణలో మాత్రమే ఉండెను కదా? మరెక్కడైనా ఉన్నదా? అది కూడా మీరు ఇచ్చిన గొప్పతనమే. మేము ఏమి దాచిపెట్టలేదు. ఉన్న విషయాన్ని చెప్పాము. ఆనాడు ఏ పని చేయాలన్నా అక్కడ విద్యుత్తు ఉందా అని అడిగేవారు. గ్రామస్థాయిలో ఒక మోటరు వేసుకునే విషయం మొదలుపెడితే, చిన్న పరిశ్రమను మొదలుపెట్టాలన్నా అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల వరకు హైదరాబాదుకు రావాలంటే అక్కడ విద్యుత్తు ఉన్నదా అనే మాటను మాట్లాడని వాళ్లు ఎవరూ లేరు. ఈరోజు ఎవరన్నా ఆ విధంగా చర్చ చేస్తున్నారా? తెలంగాణలో ఎక్కడో పల్లెటూర్లల్లో కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల నుంచి వచ్చే పెద్దపారిశ్రామిక వేత్తలు తెలంగాణలో కరెంటు విషయమే మాట్లాడడం లేదు. అంటే, కరెంటు ఉన్నది దాని గురించి చర్చించే అవసరం లేదనే భావనకు వచ్చి ఉన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం విజయం కాదా? గౌరవ ముఖ్యమంత్రిగారి విజయం కాదా? ఎందుకు దాన్ని మీరు ఒప్పుకోరు? దాని గురించి ఎందుకు మాట్లాడరు? మేము మీరు చేసిన విషయాలను ఏమి దాచిపెట్టలేదు. అన్ని విషయాలను స్పష్టంగా చెప్పాము. ఎక్కడా దాచిపెట్టలేదు, మూసిపెట్టలేదు. మీరు దాచిపెడుతున్నారు. నిజాన్ని అంగీకరించడానికి మీరు ఇష్టపడడం లేదు.

కేంద్రం తెచ్చే చట్టం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెబితే మాకు అర్థమవుతుందని అడిగారు. తప్పకుండా ముఖ్యమంత్రిగారే చెబుతారు. శ్రీశైలం జల విద్యుత్తు కేంద్రంలో సంభవించిన ప్రమాదం గురించి వారు కొన్ని అనుమానాలు లేవనెత్తారు. ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. మరోవైపు జెన్‌కో ఉన్నతస్థాయి అధికారులతో కమిటీ వేశాము. జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమిటి? భవిష్యత్తులో అటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలేమిటనే విషయాలను తెలియజేయడం కొరకే కమిటీని వేశాము. సీనియర్ నిపుణులతో 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలనుకున్నప్పటికీ, దురదృష్టవశాత్తు ఆ కమిటీలో ఉన్న ముగ్గురు సభ్యులు కోవిడ్ భారిన పడినందున ఆలస్యం అయింది. త్వరలోనే కమిటీ నివేదికలు వస్తాయి. ఇప్పుడు మనం ఏమి మాట్లాడినా విచారణ మీద ఎఫెక్ట్ పడుతుంది కాబట్టి ఆ విషయాలు ఇప్పుడు చెప్పలేకపోతున్నానని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు చట్టం గురించి లేవనెత్తిన సందేహాలను గౌరవ ముఖ్యమంత్రిగారు నివృత్తి చేస్తారు.

1.20 మ. **శ్రీ కె. చంద్రశేఖరరావు(గజ్వేల్)** :- అధ్యక్షా, మొదటగా ఒక ముఖ్య విషయం చెప్పవలసి ఉంది. శ్రీశైలం విద్యుత్తు కేంద్రంలో పాపం వారు చనిపోతారని తెలిసి కూడా, ఆ ఉద్యోగులు ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులు కాపాడాలని చివరి నిమిషం వరకు ఎంతో ప్రయత్నించారు. నేను సమయానికి అక్కడ లేను. కాని సి.ఎం.డి. ప్రభాకర్‌రావు గారు ఆ విషయం గురించి చెబుతుంటే, నాకు కూడా చాలా బాధ కలిగింది. మిగతా 27 మంది లాగా తొందరగా పరుగెడితే వాళ్లు కూడా ప్రాణాలతో తప్పించుకునేవారు. చివరి వరకు ప్రయత్నం చేసి, పాపం దాంట్లో వారు ఇరుక్కుపోయారు. చనిపోయిన వారిలో ఇద్దరు ప్రైవేటు, ఏడుగురు మన ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నారు. వారికి నేను మనందరి తరపున, సభ తరపున మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారు చేసిన త్యాగం గొప్పది. ప్రభుత్వం కొంత వరకు సహాయం చేసింది. వారి కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం.

విద్యుత్తుకు సంబంధించి అన్ని విషయాలు సంబంధిత మంత్రిగారు చెప్పారు. ఆ వివాదంలోకి నేను పోదలచుకోలేదు. మంచిది కూడా కాదు. అవసరం కూడా లేదు. యావత్తు ప్రపంచానికే తెలుసు. గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు పరిస్థితులు ఎలా ఉండేవి, ఆయా సమయాల్లో ముఖ్యమంత్రులు ఏ విధంగా మాట్లాడారు? బదనాం ఎందుకోగాని కాంగ్రెస్ వాళ్లు ఒక్కరే నెత్తిమీద వేసుకుంటారు. ఆనాడు చంద్రబాబునాయుడు గారు లేరా అధ్యక్షా? అదంతా వాళ్లు, వీళ్లు కలిసి చేసినటువంటి కథ. అందుకే నేను బయటికి వెళ్లి జై తెలంగాణ అని అన్నాను. పరిస్థితులన్నీ అర్థమైన తర్వాత, జై తెలంగాణ అని పిడికిలి ఎత్తింది కూడా నేనే.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, వీళ్లందరి పరిపాలన సమాహారంగా, పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్కు దగ్గర పరిశ్రమలకు విద్యుత్తు సరఫరా కోసం ధర్నాలు చేయడం ఒక్కటే మెచ్చుతునక. అది చాలు. అంతకన్నా ఎక్కువ అవసరం లేదు. మంచి అయినా, చెడు అయినా ఒప్పుకోవాలి. అక్కడే వీళ్లు దెబ్బ తింటారు. పోయినసారి కూడా అసెంబ్లీలో చెప్పాను. నిన్న మేము రెవెన్యూ చట్టాన్ని తీసుకు వచ్చాం. అందులో కూడా వీళ్లు విఆర్ఓలను ఉంచాలా, తీసివేయాలనే విషయంలో సతమతమవుతున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. దాని గురించి సభ్యులు పాషాఖాద్రీగారు, గోవర్ధన్‌గారు, భట్టి విక్రమార్క గార్లు మాట్లాడారు. వాళ్లు ఇద్దరు ఏమి మాట్లాడారో, వీళ్లు ఏమి మాట్లాడారో స్పష్టంగా బయటికి వినపడింది. ప్రజలు అనుకోరా? కాబట్టి అనవసరమైన భేషజాలు వద్దు. వాస్తవాలను ఒప్పుకుని, దాని ప్రకారం వెళితే మంచిది.

భట్టి విక్రమార్క గారు ఒక మంచి సలహా చెప్పారు. నాకు కూడా పూర్తి స్థాయిలో అంగీకారం ఉంది. కోవిడ్ సందర్భంలో బిల్లులు రికార్డు చేయలేదు. కాబట్టి మూడు నెలలు కలిపి కరెంటు బిల్లు వేయడం ద్వారా ఎక్కువ బిల్లు వచ్చింది, అందువల్ల ప్రజలకు భారమవుతున్నదని వారు చెప్పారు. అది వాస్తవం కావచ్చు, కాకపోవచ్చు. నాకు తెలియదు. వారు సభ దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి వంద శాతం ఈరోజే, ఇప్పుడే ఆర్డర్లు ఇస్తాం. ఆ మూడు నెలలు డివైడ్ చేసి ఏదైనా వినియోగదారులపై భారం పడినట్లయితే, దానిని తప్పకుండా తొలగిస్తామని హామీ ఇస్తున్నాను. అటువంటి భారం ప్రజల మీద పడనివ్వం. మీరు మంచి సలహా ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్తు చట్టం చాలా ప్రమాదకరంగా ఉంది. భట్టి విక్రమార్కగారు ముసాయిదా ఇచ్చారా అని అడిగారు. ముసాయిదా ఇచ్చారు. మాకు, జెన్‌కోకు, ట్రాన్స్‌కోకు పంపించారు. వివిధ సందర్భాలలో మీటింగులకు అధికారులను పిలిచారు. దానికి స్పందించే నేను లేఖ రాయడం జరిగింది. వాళ్లు నమూన బిల్లును కూడా పంపించారు. If I am not wrong, today's Business Advisory Committeeలో సభ్యులకు అందచేసిన లిస్టులో 30వ బిల్లుగా పార్లమెంటులో చర్చకు తీసుకొచ్చారు. Bill is now for discussion in the House. దీనిలో ఏమి లేదు. నేను ఏమైనా అంటే, భట్టి విక్రమార్క గారు బాధ పడతారు. కాని వాస్తవం. కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలు దేశాన్ని పరిపాలించే విధానంలో, ఆనాడు అంబేద్కర్ గారు, ఇతర పెద్దలు ప్రవేశపెట్టిన గొప్ప ఆదేశిక సూత్రాలను కంటిన్యూగా ఉల్లంఘిస్తూ వచ్చారు. వీళ్లేమి తక్కువ కాదు. వీళ్లు కూడా అనేక చట్టాలను సెంట్రలైజ్ చేశారు. కేంద్రప్రభుత్వంలో ఎవరు అధికారంలో ఉన్నా, క్రమంగా తమ అధికారాన్ని కిందికి బదిలి చేయవలసింది పోయి, అధికారాలన్నీ వాళ్ల దగ్గరే పెట్టుకుని రాష్ట్రాలను చాలా దారుణమైన పరిస్థితికి దిగజార్చడం, రాష్ట్రాల హక్కులను హరించడం పరంపరగా జరుగుతోంది. వారి హయాంలో కూడా జరిగింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టు, నరేంద్రమోడీ గారు అయితే ఏకంగా మొత్తం అధికారాలన్ని కేంద్రీకృతం చేస్తున్నారు. ఇది మనకు అనేక రూపాలలో కనపడుతోంది. వాళ్లు చెప్పే నినాదం వేరే ఉంటుంది, లోపల మతలబు వేరే ఉంటుంది. చాలా ప్రమాదం.

ఇవ్వాళ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే మంత్రిగా జగదీష్‌రెడ్డి గారు గాని, తమరు స్పీకర్‌గా గాని, నేను ముఖ్యమంత్రిగా గాని విద్యుత్తు అధికారులకు ఫోన్ చేస్తాం, కాదంటే లోడ్ డిస్పాచ్ సెంటర్‌కి ఫోన్ చేస్తాం. హైదరాబాద్‌లో ఉండే లోడ్ డిస్పాచ్ సెంటర్ కూడా మాయమైపోతుంది. అన్ని రాష్ట్రాల్లో లోడ్ డిస్పాచ్ సెంటర్లు పోతాయి. ఎక్కడికి పోతాయంటే, ఢిల్లీకి పోతాయి. మనకు కరెంటు ఇబ్బంది వస్తే, ఇక్కడ మాట్లాడే ముఖ్యమంత్రిగాని, ఇక్కడ మాట్లాడే విద్యుత్తు శాఖ మంత్రిగాని ఢిల్లీకి వెళ్లి మాట్లాడాలి. వారి గడ్డాలు పట్టుకుని అడుక్కోవాలి. అంత పెద్ద ప్రమాదం ఉంటుంది. 135 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఇటువంటి విషయాలు చెబితే వినడానికి చాలా ఆశ్చర్యం కలుగుతుంది. భట్టి విక్రమార్క గారు, ఆయనకు అనుకూలంగా తిప్పి చెప్పారు. But fact of the matter is something different.

ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గాని, ఇవ్వాళ బిజెపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గాని ఏ ఒక్క రోజు కూడా దేశం మొత్తానికి సంబంధించి నిర్ణయాలు తీసుకోలేదు. తీసుకున్నా, కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. రెండే విషయాలు చెబుతాను. సభ ద్వారా గౌరవ సభ్యులకు, ప్రజలకు తప్పకుండా అర్థం కావాలి. ఈ దేశంలో 70 వేల టిఎంసిల నీళ్లు ఉన్నాయి. అయినా చెన్నై లాంటి నగరం బకెట్ నీళ్లకోసం ఎందుకు తపిస్తోంది? దేశంలో 75 శాతానికి పైగా మంచినీళ్ల కొరకు ఎందుకు అల్లాడుతోంది? ప్రజలకు ప్రాథమిక అవసరాలు తీర్చాలనే ఒక పటిష్టమైన దృక్పథం లేకపోవడం వల్ల ఇది మనకు కనపడుతోంది. రైతాంగం నీటికోసం గోస. మంచినీళ్ల కోసం గోస. ఇది నేను చెప్పిన స్టోరీ కాదు సిడబ్ల్యుసి చెప్పిన రికార్డు. ప్రకృతి కావచ్చు, భగవంతుడు కావచ్చు మన దేశానికి 70 వేల టిఎంసిల నీళ్లు ప్రసాదించారు. ఇప్పటి

వరకు వాడకంలో 28వేల టిఎంసిలు దాటలేదు. దేశంలో ఉన్నదే 40కోట్ల ఎకరాల సాగుభూమి. అంటే 40 వేల టిఎంసిల నీళ్లు వాడినా ఇంకా 30 వేల టిఎంసిల నీళ్లు ఉంటాయి. ఒక 10వేల టిఎంసిలు మంచినీళ్లకు, పారిశ్రామిక అవసరాలకు పోయినా, ఇంకా 20వేల టిఎంసిల నీళ్లు మిగులు ఉంటాయి. వంద, రెండు వందల సంవత్సరాలకు కూడా ప్రకృతి ప్రసాదించిన దానితోనే పుష్కలంగా సరిపోయే ప్రకృతి సంపద ఉంటే, రెండు ప్రభుత్వాలు దానిని సద్వినియోగం చేసుకోలేదు. ప్రజలకు ఇవ్వలేదు. ఇది కఠోరమైన సత్యం. It is a fact. దీని నుంచి ఎవరూ తప్పించుకోలేరు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75 సంవత్సరాలకు వస్తున్నాం. ఒక సంవత్సరం అయితే మనం డైమండ్ జూబ్లీకి పోతాం. It is also a harsh fact. One has to accept. Nobody can escape.

ఈరోజు దేశంలో స్థాపిత విద్యుచ్ఛక్తి 4 లక్షల మెగావాట్లకు పైన ఉంటుంది. దేశం అతి ఎక్కువగా విద్యుత్తు వినియోగించింది 2 లక్షల 19 వేల మెగావాట్లు. అంతకు పైన ఎక్కడా దాటలేదు. It is below that always. మరి మిగిలిన విద్యుత్తు ఏమౌతుంది? పవర్ ప్లాంట్స్‌ను మూసి వేస్తున్నారు. పక్క రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్‌లో మూత పడి ఉన్నాయి. ఒడిశాలో మూతపడి ఉన్నాయి. మొత్తం రెడీ అయి పెట్టుబడులు పెట్టి స్విచ్ ఆన్ చేస్తే, స్టార్ట్ అయ్యే పరిస్థితులు ఉన్నా, సంస్థలు నడవడం లేదు. దాన్ని మొత్తం దేశ ప్రగతికోసం ఎట్లా వినియోగించాలి, ఎట్లా అమలులోకి తీసుకురావాలి, అవసరమైతే ఒక లక్ష కోట్లు కేంద్రం నుండి ఇద్దామనే పాజిటివ్ దృక్పథాన్ని వదిలిపెట్టి, కేంద్రం ఉల్టా తోవ పడుతోంది. అదీ సమస్య. సర్‌ప్లస్ పవర్ ఇంచుమించు 2 లక్షల మెగావాట్లు దేశంలో ఉంటే, దాన్ని వాడే పరిస్థితి లేదు. ఉత్తర భారతదేశంలో అనేక రాష్ట్రాలు అల్లాడుతున్నాయి. బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో యువకులు నాలుగు డీజిల్ జనరేటర్లు పెట్టుకుని పవర్ అమ్ముకుంటున్నారని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాలలో కూడా అదే పరిస్థితి. అనేక ఉత్తర భారత రాష్ట్రాలు ఈ అవస్థలో ఉన్నాయి. ఇది అందరికి తెలుసు.

కేంద్రప్రభుత్వం తెచ్చిన విద్యుత్తు బిల్లు చట్టం రాష్ట్రానికి, ప్రజలకు చాలా ప్రమాదకరం. ఈ రాష్ట్రంలో బిజెపి ఎంఎల్ఏగా ఒకరూ, ఎంపిగా నలుగురు ఉన్నారు. వారి బాధ్యతగా రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాలి. దీని గురించి మేము పార్లమెంటులో వ్యతిరేకిస్తున్నాం. దీంట్లో ఏమి జరుగుతుందంటే, ఇప్పుడు డిస్కంలు ఉన్నాయి. ఒక పద్ధతిలో నడుస్తున్నాయి. యాదాద్రిలో కావచ్చు, భద్రాచలంలో కావచ్చు, ఇంకోటి కావచ్చు, విద్యుదుత్పత్తి సంస్థలను మేము ప్రారంభించాలని నిర్ణయించినప్పుడు, విపరీతమైన ఒత్తిడి తీసుకొచ్చారు. ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని అంటే, మేము ఇవ్వలేదు. నేను చచ్చినా ఇవ్వనని చెప్పాను. ఎందుకంటే, కొంత సబ్సిడీ అయిపోతే, మిగతా ఏ డబ్బులు వచ్చినా డిస్కంలకు వస్తుంది, ట్రాన్స్‌కోకు, జెన్‌కోలకు వస్తుంది. మన సంస్థలకు డబ్బులు వస్తే, ఇంకొన్ని మెగావాట్లకు విస్తరిస్తాం. మరో పది మంది పిల్లలకు ఉద్యోగం ఇస్తాం. అవసరమనుకుంటే పది పైసలు విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తాం. పోటీ ప్రపంచంలో ఇండస్ట్రీకి ఒక ఐదు పైసలు యూనిట్‌కి తక్కువగా ఇచ్చి, పెట్టుబడులను ఆకర్షిస్తాం. కంట్రోల్ మన చేతుల్లో ఉంటుంది. అదే ప్రైవేటు అతనికి ఇస్తే, వచ్చిన డబ్బులు జేబులో వేసుకుని, వెళ్లిపోతాడు. ఆయన ఇంకా ఏ రాష్ట్రంలో పెట్టుబడి పెడతాడో మనకు తెలియదు. కాబట్టి నేను చెప్పాను, ఎవరు ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా, మేము లొంగదలచుకోలేదు, దయచేసి మీరు రావద్దు అని చెప్పాం. ఒక్క మెగా వాట్‌ను కూడా ప్రైవేటుకు ఇవ్వమని చెప్పాం. మనమే చేస్తున్నాం.

1.30 మ. ఇది మనం అవలంబించిన విధానం దీనిని కూడా ఇప్పుడు దెబ్బకొడతారు. ఈ చట్టం వల్ల ఘోరాతిఘోరంగా దెబ్బ కొడతారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఎన్ని ప్రమాదాలు ఉన్నాయంటే, ఒకటి ఇప్పుడు మనం నియంత్రణ చేస్తున్నాం. పరిశ్రమలకు open access ఇస్తాం. ఒక లిమిట్‌లో ఇస్తాం. కేంద్రం ప్రతిపాదించిన చట్టం అమలులోకి వస్తే ఈ దేశంలో ఎవరు ఎక్కడ నుంచైనా విద్యుత్తును కొనుగోలు చేయవచ్చు. మన డిస్కం, మన ట్రాన్స్‌కో, మన జెన్కో ఏమైపోవాలి? అందులో పనిచేసే యాభైవేల మంది ఉద్యోగస్తులు ఎటు పోవాలి? ఈ సంస్థలన్నీ మునిగిపోతాయి. బిఎస్ఎన్ఎల్ పోయింది, ఎల్ఐసీని కూడా దెబ్బ కొట్టారు. ప్రభుత్వ రంగంలో నడుస్తున్న విమానయాన సంస్థలు పోతున్నాయి. ప్రభుత్వ రంగంలో నడుస్తున్న రైళ్లు పోతున్నాయి. వరుసగా అన్నీ పోతున్నాయి. పబ్లిక్ రంగ సంస్థలు ఉండవు. వాటిని ఉండనీయరు. యస్, ఇంకా ఎంత ప్రమాదం అంటే డిస్ట్రిబ్యూటరీ సబ్‌లైసెన్స్ విధానం, డిస్ట్రిబ్యూటరీ కంపెనీ ఉంది. దానికి వారు పంపిణీ చేస్తున్నారు. ఏదో పద్ధతిలో బిల్లు తీసుకుంటున్నారు. దానిని ప్రైవేట్ వ్యక్తులకు సబ్ లైసెన్సులు ఇస్తారంటా. వారు ఎక్కడి నుంచైనా విద్యుత్తు కొనుక్కోవచ్చు, ఎవరికైనా అమ్ముకోవచ్చు. ఇప్పుడున్న మన డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఎటు పోవాలి. దానిలో ఉన్న ఉద్యోగస్థులు ఎటుపోవాలి. So, it is a dangerous and draconian Bill. ప్రజల చేతుల్లో ఉన్న అధికారాన్ని ప్రైవేటు వ్యక్తుల

చేతుల్లో ధారదత్తం చేసే బిల్లు ఇది. ఇంకా డేంజరస్ ఏమంటే, మనకు ఒక దగ్గర లాభం వస్తది, ఒక దగ్గర నష్టం వస్తుంది. ఆ నష్టాన్ని ఆ లాభం నుంచి భర్తీ చేసుకుంటాము. ప్రజలకు కొద్దిగా చౌక ధరలకు విద్యుత్తు సరఫరా చేస్తాము. దానిని cross-subsidization అంటారు. అది మంగళం అయిపోతుంది. ఈ బిల్లు వస్తే there will not be any cross-subsidy. అసలు సబ్సిడీ కాదు, డిస్కంలు ఉంటాయా, మునుగుతాయా, It is a big question. ERC నియామకం మన చేతుల్లో ఉండదు. సభ్యులు విక్రమార్కగారు పేపర్లో చూశానని అంటున్నారు, కాదండీ, బిల్లులో స్పష్టంగా ఉంది. ఈఆర్‌సీ నియామకం మన చేతుల్లో ఉంది. దానిని రేపు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందంటా. Load Dispatch Centre నియంత్రణ హైదరాబాదులో ఉండదు, ఢిల్లీలో ఉంటుంది. మరి ఇదేం బిల్లు అధ్యక్షా? అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు. బిల్లు వస్తే రాష్ట్రాలకు ఇంకా అధికారం ఎక్కువ రావాలి, ప్రజలకు లాభం ఎక్కువ జరగాలి. అన్నింటికి మించిన డేంజర్ ఏమంటే రెన్యువబుల్ పవర్ అంటే ఉన్న సాధనాన్ని, ఉన్న వనరులను వాడి దాని ద్వారా వచ్చే శక్తితో వాడితే దాని పవర్ రెన్యూ అయినట్లు. ఉదాహరణకు నీళ్లను, నీరుగానే కాకుండా పవర్‌కోసం టర్బైన్‌లోకి మళ్లిస్తే పవర్ ఉత్పత్తి అవుతుంది, రెన్యూ చేసినట్లు దాని శక్తి రెండింతలు అయినట్లు. దాని పేరు రెన్యూవబుల్ పవర్ అని పెట్టారు. అలాగే సోలార్ ప్లేట్లు వాడితే అది కరెంటు ఇస్తుంది. గాలికి విండ్ మిల్స్ పెట్టినట్లైతే పవర్ వస్తుంది. శక్తిని డబుల్ చేసుకుని వాడుకునేదానికి రెన్యూవబుల్ పవర్ అంటాము. అందులో హైడ్రో ఎలక్ట్రిసిటి కూడా ఒకటి. మనకు జీవ నదులు పుష్కలంగా ఉన్నాయి. మాకు డబ్బా కొట్టుకోవడం, గప్పాలు కొట్టుకోవడం మాకు అలవాటు లేదు. శ్రీశైలం, నాగర్జునసాగర్ పాత కాలంలో నిర్మించారు. గౌరవ మంత్రిగారు చెప్పినట్లు పులిచింతల, జూరాల మేము తెచ్చాము. వారు మొదలు పెట్టారు కానీ, అక్కడ ఐదు, పదిశాతమే పనులు చేశారు. వాటిని మేము పూర్తి చేసాము. శ్రీశైలం, నాగర్జునసాగర్ నుంచి వచ్చే పవర్‌ను ఇప్పుడు లెక్కలోకి తీసుకోరంటా, రెన్యూవబుల్ పవర్ 20శాతం నిబంధనలు పెడతారు. మంచిమాట. కానీ మీ శ్రీశైలం, నాగర్జునసాగర్ లెక్కలోకి తీసుకోమని చెబుతున్నారు. ఎందుకు తీసుకోరంటే ఉత్తర భారతదేశంలో ఎవరో ప్రైవేటు కంపెనీలో పెట్టుబడులు పెట్టినారంట, అవి అమ్ముడు పోక మూత పడుతున్నాయంటా, వారికి ఆ asset use కావాలి దేశానికని మేము లెక్కపెట్టమని అంటున్నారు. ఇదెక్కడి న్యాయం? ఇంతకన్నా ఘోరమైన చట్టం ఉంటుందా? మీరు ఉత్పత్తి చేసే హైడల్ పవర్ లెక్కలోకి రాదు, కొత్తగా ఉత్తర భారతదేశంలో 25 మెగావాట్లకు లెక్కలోకి వస్తాయి. వాటిని మాత్రం మీరు గ్యారంటీగా కొనాలి. ఇది imposing. మీరు కొనకపోతే ఒక యూనిట్‌కు 50 పైసల నుంచి 2 రూపాయల వరకు జరిమాన వేస్తాం. ఇదే చట్టం అధ్యక్షా? మొత్తం మేము తీసుకుంటామని చెబితే సరిపోతుంది కదా! అలా కాకుండా మీరు నచ్చినట్టు కొనాలంటే ఎట్లా. ఈ చట్టం అమల్లోకి వస్తే వారు విధించే చట్టం ప్రకారంగా కొనకపోతే యూనిట్‌కు 50 పైసల నుంచి 2 రూపాయల వరకు జరిమాన కట్టాలి, ఒకవేళ చట్టానికి భయపడి అమలు చేయాలంటే మన దగ్గర ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాలి. యూనిట్లు బంద్ చేసుకోవాలి. ఇది చట్టం. స్పష్టంగా చెబుతున్నారు భట్టి విక్రమార్కగారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు చర్చకు వస్తుంది. ఇది Draconian Law. రాష్ట్రాల యొక్క స్వయం ప్రతిపత్తిని, భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని గొడ్డలితో అడ్డంగా నరికేసేటటువంటి డ్రెకోనియన్ చట్టం ఇది.

వీటన్నింటికి మించి మన కథ ఇంతకు ముందే సభ్యులు గోవర్ధన్‌గారు అన్నారు. తెలంగాణ కరెంటు కథ రాసుకుంటే రామాయణం అంతా, వింటే భారతమంతా. గతంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాక, ఎందుకో అప్పుడు దేవుడు కూడా కరుణించక వర్షాలు కూడా సరిగా పడక చాలా ఘోరంగా భూగర్భ జలాలు పడిపోతే బ్రతకడం కోసం struggle for existenceలో తెలంగాణ రైతాంగం 45వేల కోట్లు పెట్టుబడి పెట్టి నిర్మాణం చేసినటువంటి 26,27 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయి. తమరి నియోజకవర్గంలో మొత్తం బోర్‌వెల్స్ ఉన్నాయి. తమరికి తెలుసు. తమరు కూడా రైతే. విద్యుత్తు అధికారులతో మాట్లాడి బోర్‌వెల్స్ ఉన్న వారికి ఇబ్బంది పెట్టవద్దని చెప్పి, పదివేల కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పినాము. పదివేల కోట్లు బడ్జెట్‌లో పెట్టి వారికి ఇస్తున్నాము. రైతులు సంతోషంగా పని చేసుకుంటున్నారు. రెండు ఎకరాలు పండించే రైతు ఆరు ఎకరాలు పండిస్తున్నాడు. ఈ విషయం లోకమంతా తెలుసు. వరద కాలువ, కాకతీయ కాలువ మీద పది, పదిహేను వేల మోటార్లు ఉంటాయి తమరికి తెలుసు. ఆర్ అండ్ బి మంత్రిగారి నియోజకవర్గం బాల్కొండలో కూడా ఉంటాయి. అంతకు ముందు ఆ రైతులను చాలా ఇబ్బంది పెట్టారు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత నాకు చెబితే, వారికి ఇబ్బంది పెట్టవద్దు వారు ఉన్న భూమిని సాగు చేసుకుంటున్నారు, వారేమి దోపిడి చేయడం లేదు కదా, వారిని బతకనీయండి అని చెప్పాను. అలా సుమారు 40 వేల మోటార్లు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్నాయి. ఇప్పుడు వాటికి కూడా

మీటర్ బిగించాలి, మీటర్ పెట్టాలంటే కనెక్షన్ ఇవ్వాలి. కనెక్షన్ ఇవ్వాలంటే పోల్ వేయాలి, వైర్ వేయాలి లక్షల రూపాయాలు వసులు చేయాలి. ఈ చట్టం ప్రకారం ప్రతి బావికి మీటర్ బిగించాలి. మీటర్లు పెట్టాలంటే వాటిని కొనడానికే 7వందల కోట్లు కావాలి. ప్రతి బోర్‌కు కరెంటు మీటర్ పెట్టాలంటే దాదాపు 7.50 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. దాని తదనంతరం ఎంత వినియోగిస్తే అంత బిల్లు వసూలు చేయాలి. వానలు మంచిగా కురిసి నీళ్లు ఎక్కువ వస్తే రెండు కాకపోతే నాలుగు, లేకపోతే ఆరు ఎకరాలు సాగు చేస్తారు. ఏమవుతుంది 5హెచ్‌పి మోటార్ ఉన్న రైతు 7.5 హెచ్.పి మోటార్ పెట్టుకుంటాడు. రైతు పంటనే కదా సాగు చేసేది.

1.40 మ. ప్రతి బోరుకి మీటరు పెట్టాలి, పెట్టిన మీటరు ద్వారా కాలినంత కరెంటు బిల్లు వసూలు చేయాలి. ఎలా వసూలు చేయాలి? మీటరు రీడింగు తీయడానికి బిల్లు కలెక్టర్లు కావాలి. నేను చిన్నగున్నపుడు అప్పుడప్పుడే ఊర్లకు కొత్తగా కరెంటు వస్తున్న సందర్భంలో ఈ బిల్లు కలెక్టర్లు ఉండేది, అప్పుడు చూశాను వీళ్లను. రైతులు ఈ బిల్లు కలెక్టర్లను చూస్తే జిల్లా కలెక్టర్‌ను చూసిన దానికంటె ఎక్కువ భయపడేది. మా గ్రామంలో ఆయనను బతిమాలడం, బామాలడం చూశాను. వాళ్లకు దావత్తులు కూడా ఇచ్చేదట. మళ్లీ ఇప్పుడు బిల్లు కలెక్టర్లు వస్తారు. మీటర్లు వస్తాయి, ఆ తర్వాత వాటి వెనకాల బిల్లు కలెక్టర్లు వస్తారు, ఆయన దయాదాక్షిణ్యాలు .. ఇది కథ. ఇది ప్రజలకు, రైతులకు అంగీకారమా? ఇది మంచిదా? దేనికి మంచిది ఇది? రెండు, మూడు నెలల క్రిందనే .. ఇది పనికి రాదని, మంచిది కాదని ప్రధానమంత్రి గారికి నేను ఉత్తరం రాశాను. దయచేసి వద్దండీ, ముఖ్యంగా మాలాంటి రాష్ట్రాలకైతే ఇది గొడ్డలిపెట్టు, మా రైతులు చచ్చిపోతారు, పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లవుతుంది, ఇప్పుడిప్పుడే తెలంగాణ రైతాంగం జర దమ్ము తీసుకుంటున్నారు, వానలు బాగా పడ్డాయి, మిషన్ కాకతీయ వల్ల చెరువులు నిండాయి, భూగర్భ జలాలు పెరుగుతున్నాయి, కొంచెం మంచిగా పంటలు పండిస్తున్నారని చెప్పి బతిమాలితే వాళ్లు వినడం లేదు. భట్టి విక్రమార్కగారూ, ఇది పరిస్థితి. కేంద్ర ప్రభుత్వ బిల్లులో ఉన్న విషయాలు చాలా స్పష్టంగా చెప్పాను, అందులో ఏమీ దాచిపెట్టలేదు. రాష్ట్రానికి ఏమీ అధికారం ఉండదు. రాష్ట్ర నియంత్రణ సున్నాకు వస్తుంది. ఇఆర్‌సి నియామకం వాళ్ల చేతిలోకి పోతుంది. లోడ్ డిస్పాచ్ సెంటర్ హైదరాబాదు నుంచి ఢిల్లీకి వెళుతుంది. ఇదొక జరిగే భయంకరమైన బాధ. అధ్యక్షా, తమరి అనుమతితో రిజల్యూషన్ కాపీలను గౌరవ సభ్యులందరికీ పంపిణీ చేయమని కోరుతున్నాను. ఆల్‌రెడీ శాసనసభ కార్యదర్శి గారికి ఇచ్చి ఉన్నాము. ఈ కేంద్ర బిల్లు చాలా చాలా ప్రమాదకరమైనది. ఇక్కడి నుండి ఏదో చేస్తామని బాగానే మాట్లాడుతున్నారు. అయ్యా, మీరు ఏమీ చేయకపోయినా మంచిది కానీ, శఠగోపం పెట్టడం బంద్ చేయండి. ఈ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రి ఒకాయన ఉన్నాడు. ఆయన, బిజెపి ఎంపీలు ఈ బిల్లును సమర్థిస్తారా? తెలంగాణ రాష్ట్రంలో 26 లక్షల మోటర్లకు మీటర్లు పెట్టాలనే దానికి మీరు ఒప్పుకుంటారా? ఇక్కడ ఉన్న బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలి. యస్, అందరమూ జవాబుదారే. వాళ్లు ప్రజల ముందుకు రావాలి, సమాధానం చెప్పాలి. అందుకే కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను. వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఢిల్లీలో మా లోక్‌సభ నేత నామా నాగేశ్వరరావు గారితో మాట్లాడారు. కేశవరావు గారితో మాట్లాడారు. నాతో చాలా మంది ముఖ్యమంత్రులు మాట్లాడారు. మనం ఒక్కరమే కాదు, వాళ్లు కూడా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కేరళ, ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నాతో మాట్లాడారు. వాళ్లంతా కూడా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇండియాలో ఉన్న మొత్తం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, జెన్కో, ట్రాన్స్‌కోలలో లక్షలాది మంది ఉద్యోగులు ఉన్నారు. మన దగ్గరే 50 వేల మంది ఉద్యోగులు ఉన్నారు, తతిమా రాష్ట్రాలలో ఎంత మంది వుండాలి? మన దగ్గర కరెంటు డిపార్టుమెంటులో పని చేసే పిల్లలు ఉంటారు, 22 వేల మంది ఉంటారు, తక్కువ మంది కాదు. వాళ్లను ఆర్టిజన్స్ అంటారు. వాళ్లందరూ నాదగ్గరకు వచ్చి, సార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, ఇప్పుడైనా మాకు విముక్తి కలిగించండంటే .. నేను డిస్ట్రిబ్యూషన్ కంపెనీలతో మాట్లాడి, పోతే పోనీ మీరు కష్టపడి పది రూపాయలు సంపాదించుకోండి, ఆ పిల్లల కడుపు నింపండని చెప్పి, 22 వేల మంది ఆర్టిజన్స్‌ను రెగ్యులరైజ్ చేశాం. ఇప్పుడు మంచిగా బతుకుతున్నారు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు ఉంటాయా, ఊడుతాయా, పోతాయా, చాలా పెద్ద కల్లోలమైన పరిస్థితి. మన దగ్గర నియంత్రణ లేకపోతే, మన చేతిలో ఏమీ లేకపోతే ఏమి చేయాలి? ప్రైవేటు డిస్ట్రిబ్యూషన్ల క్రింద ప్రైవేటు లైసెన్సీలు వస్తే వాళ్ల ఇష్టమొచ్చినట్లు కొనుగోలు చేయవచ్చు. దేశ వ్యాప్తంగా నాగాలాండ్ నుంచి కొనుగోలు చేయవచ్చు, కర్ణాటక నుంచి కొనవచ్చు, ఎక్కడి నుంచైనా కొనవచ్చు. సబ్ లైసెన్సింగ్ ఇది. కాబట్టి ఎట్టిపరిస్థితుల్లో ప్రజలకు ఏ రకంగానూ పనికి వచ్చేది కాదు. రైతులకు గొడ్డలిపెట్టు. అదే విధంగా రాష్ట్రాల అధికారాలను హరించే నియంతృత్వ చట్టం ఇది. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే

చట్టం ఇది. మీకు బలం ఉంటే ఉండవచ్చుగాక, వద్దని చెప్పి చేతులెత్తి దండం పెట్టి ఈ నిండు శాసనసభ నుంచి నరేంద్ర మోదీ గారిని వేడుకుంటున్నాను. ఫాల్స్ ప్రిస్టేజీకి పోకండి, బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి. ప్రజల నెత్తిమీద దీన్ని రుద్దవద్దు. అందుకోసం తమరి పర్మిషన్‌తో ఒక తీర్మానం పెడుతున్నాను. దయచేసి ఆ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది మన రాష్ట్రానికి సంబంధించింది, దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించింది. Speaker Sir, kindly permit me to move the Government Resolution.

GOVERNMENT RESOLUTION

MR.SPEAKER :- I request the Chief Minister to move the Government Resolution.

SRI K. CHANDRASHEKAR RAO :- Speaker Sir, with your permission I beg to move:

"కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ చట్టం - 2003 సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా రైతులు, పేదల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. దేశ ప్రజలపై ఈ చట్టాన్ని రుద్దవద్దని, కొత్త బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది."

MR.SPEAKER :- Resolution moved. The question is that :

"కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ చట్టం - 2003 సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా రైతులు, పేదల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. దేశ ప్రజలపై ఈ చట్టాన్ని రుద్దవద్దని, కొత్త బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది."

(PAUSE)

The motion was carried and the Government Resolution was adopted Nem con.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, తమరికి తెలంగాణ ప్రజల పక్షాన, ప్రభుత్వ పక్షాన, వ్యక్తిగతంగా నా పక్షాన ధన్యవాదాలు. ఎందుకంటే మంచి తీర్మానం మనం చేయగలిగాము. సరే, కేంద్రం మన మాట వింటుందా, వినదా, ఏమి జరుగుతుందో భవిష్యత్తులో తెలుస్తుంది. ప్రజలకు వ్యతిరేకంగా పోతే వాళ్లే అనుభవిస్తారు. కానీ మన ప్రయత్నం మనం చేస్తున్నాం. మొత్తం మీద ఈ బిల్లు ప్రజలకు చాలా తీవ్రమైన ఇబ్బందులు కలిస్తుంది కాబట్టి నేను ఈ తీర్మానం తెచ్చాను. తమరు దయతో అంగీకరించారు. తమరికి ధన్యవాదాలు. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేసినందుకు సభలో ప్రతి పార్టీకి, ప్రతి సభ్యునికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్తు చట్టం-2003 సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా, రైతులు, పేదల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. దేశ ప్రజలపై ఈ చట్టాన్ని రుద్దవద్దని, కొత్త బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ శాసనసభ తీర్మానిస్తున్నదని అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, సబ్సిడీస్‌కి వ్యతిరేకంగా, లేకపోతే రైతులకు ఇచ్చే సబ్సిడీలకు వ్యతిరేకంగా.. రకరకాల ఇబ్బందులుండి, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హరిస్తూ, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, concurrent listలో ఉన్న మన అధికారాలను కేంద్రం తీసుకొంటున్న దానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం. ఫెడరల్ స్ఫూర్తి కోసం ఈ తీర్మానానికి పూర్తిగా మద్దతు ఇవ్వడానికి సిఎల్‌పి పక్షాన మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేంద్ర బిల్లు ప్రజల అవసరాలకు అడ్డంకిగా ఉంది కాబట్టి, ముఖ్యంగా పేద వారికి ఎస్సీలకు, ఎస్టీలకు ఇచ్చే సబ్సిడీలకు ఇబ్బంది వస్తుంది, ఈ బిల్లు రావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన థర్మల్ పవర్ స్టేషన్స్, లేదా ఇతర ప్రాజెక్టులు ప్రొడక్షన్ ఆపేయాల్సి వస్తుందని వారు సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వంపై భారాన్ని ఆపడం కోసం ఈ తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతోంది.

MR. SPEAKER :- Now, the House is adjourned to meet at 10.00 a.m. tomorrow.

(The House then adjourned at 1.49 p.m. to meet at 10.00 a.m., on Wednesday,
16th September, 2020.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."